
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

19-5-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 108 పేజీలు : 10+4 వెల : 6.50



జల్లికట్టుపై నిషేధం లేదు
స్పష్టం చేసిన సుప్రీంకోర్టు 2లో

వరకట్నం తీసుకుంటే
డిగ్రీపట్టా రద్దు! 6లో




# సిద్ధరామయ్యే సిఎం

## డిప్యూటీగా డికె

### పిసిసి అదనం

**పరిష్కారమైన కర్ణాటక నాయకత్వ వివాదం**

**విస్తృత చర్చల అనంతరం ప్రకటించిన కాంగ్రెస్ అధిష్ఠానం**

**న్యూఢిల్లీ, మే 18:** కర్ణాటక నూతన ముఖ్యమంత్రి ఎంపికలో ఐదు రోజుల ఉత్కంఠకు ఎట్టకేలకు తెర పడింది. రాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రిగా సీనియర్ నేత సిద్ధ రామయ్యను కాంగ్రెస్ ఎంచుకుంది. ఇక డిప్యూటీ ≫2

## హైకమాండ్ తీర్పును పాటించాల్సిందే: డికె

**బెంగళూరు, మే 18:** న్యాయస్థానాల్లో జడ్జిలు ఇచ్చిన తీర్పును శిరసావహించినట్లే పార్టీపరంగా హైకమాండ్ ఆదేశాలను పాటించాల్సిందేనని కర్ణాటక డిప్యూటీ సిఎం అభ్యర్థి డికెశివకుమార్ ≫2

- బిసిబంధు అమలు, కులవృత్తుల వారికి రూ. లక్ష సాయం
- విధివిధానాలకు గంగుల ఆధ్వర్యంలో కేబినెట్ సబ్ కమిటీ
- హిమాయత్‌సాగర్, ఉస్మాన్ సాగర్‌లకు గోదావరి జలాలు
- 40 కొత్త మండలాల్లో ప్రైమరీ హెల్త్ సెంటర్ల ఏర్పాటు
- పంటకాలం ముందుకు జరిపేందుకు నిరంజన్‌రెడ్డి కమిటీ
- విఆర్ఏ ఉద్యోగుల రెగ్యులరైజ్‌కు కేబినెట్ ఆమోదం
- 15 రోజుల్లో రెండో విడత గొర్రెల పంపిణీకి గ్రీన్‌సిగ్నల్
- ఖమ్మంలో జర్నలిస్టు స్థలాల కోసం 23 ఎకరాలు
- టిఎస్‌పిఎస్‌సిలో కొత్తగా 10 పోస్టుల భర్తీకి ఆమోదం
- కొత్త సచివాలయంలో తొలి కేబినెట్ భేటీ, కీలక నిర్ణయాలు

# 111 జిఒ పూర్తిగా ఎత్తివేత

## 84 గ్రామాలకు ఊరట

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే18:** తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 111 జీవోను పూర్తిగా ఎత్తివేస్తూ రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలోని ఏడు మండాలల పరిధిలోని 84 గ్రామాల ప్రజలు అభివృద్ధికి దూరంగా ఉన్నామని ఎన్నో ఏళ్లుగా ఆందోళన చేస్తున్నారు. దీనిపై స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం 111 జీవోను ఏకంగా రద్దు చేసింది. హెచ్‌ఎండీఏ పరిధిలో ఉన్న గ్రామాలకు ఎలాంటి విధి విధానాలు అమల్లో ఉంటాయో, ఈ 84 గ్రామాలకు కూడా ఎలాంటి ఆంక్షలు లేకుండా హెచ్‌ఎండిఏ నిబంధనలు వర్తిస్తాయి. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో 21 రోజుల పాటు ఘనంగా జరపాలని తెలంగాణ మంత్రివర్గం నిర్ణయించింది. ఈ ఉత్సవాల్లో ప్రతి రోజూ అంశాల వారీగా వివిధ పథకాల లబ్దిదారులను భాగస్వామ్యం చేయాలని తీర్మానించింది. ఒక్కో రోజు ఒక్కోరంగంపై ఉత్సవాలు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనుంది. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అధ్యక్షతన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నూతన సచివాలయంలో తొలిసారి మంత్రివర్గ సమావేశం జరిగింది. గురువారం మధ్యాహ్నం 3గంటల తర్వాత ప్రారంభమైన కేబినెట్ భేటీ మూడు గంటల పాటు సాగింది. ఈ సందర్భంగా కేబినెట్ తీసుకున్న పలు కీలక నిర్ణయాలను మంత్రులు మల్లారెడ్డి, ప్రశాంత్‌రెడ్డి,తలసాని శ్రీనివాస్ యాదవ్, గంగుల ≫2


గురువారం కొత్త సచివాలయంలో కేబినెట్ మీటింగ్‌కు వెళ్తున్న సిఎం కెసిఆర్. చిత్రంలో మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, మల్లారెడ్డి, సిఎస్ తదితరులు

# 3 వేల కోట్లతో మెడ్‌ట్రానిక్ విస్తరణ

## న్యూయార్క్‌లో మంత్రి కెటిఆర్‌తో కంపెనీ ప్రతినిధుల భేటీ

**హైదరాబాద్ మే 18 ప్రభాతవార్త:** తెలంగాణలో మరో అంతర్జాతీయ సంస్థ భారీ పెట్టుబడి పెట్టనుంది. వైద్య పరికరాల ఉత్పత్తి, హెల్త్‌కేర్ రంగంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచి మెడ్‌ట్రానిక్స్ సంస్థ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. మూడు వేల కోట్ల రూపాయలతో హైదరాబాద్‌లో మెడికల్ డివైజెస్ ఆర్ అండ్ డి సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. అమెరికా పర్యటనలో ఉన్న మంత్రి కెటిఆర్‌తో ఆ కంపెనీ ప్రతినిధులు సమావేశం అయ్యారు. తమ విస్తరణ ప్రణాళికల గురించి వివరించారు. లైఫ్ సైన్సెస్, హెల్త్ ≫2


న్యూయార్క్‌లో గురువారం మంత్రి కెటిఆర్‌తో భేటీ అయిన మెడ్‌ట్రానిక్ సంస్థ ప్రతినిధులు



## 'న్యాయం' నుంచి రిజిజు ఔట్

కేంద్ర కేబినెట్‌లో మార్పులు

అర్జున్ మేఘ్వాల్‌కు అప్పగింత

2లో

# మరో 1,300 గురుకుల పోస్టులు

## నెలాఖరున నోటిఫికేషన్ జారీ

**హైదరాబాద్, మే 18, ప్రభాతవార్త:** ఎస్సీ, ఎస్టీ, బిసి సంక్షేమ గురుకులాల్లో ఇప్పటికే పలు పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చిన గురుకుల విద్యాలయాల నియామక బోర్డు త్వరలో మరిన్ని పోస్టుల భర్తీ చేయబోతోంది. ఇప్పటి వరకూ ఇచ్చిన గురుకుల డిగ్రీ, జూనియర్ కాలేజీలకు సంబంధించిన పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది. అయితే ఈ నెలాఖరు నాటికి మరో 1,300 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయాలని నిర్ణయించినట్లు సమాచారం అందింది.చాలా రోజులుగా నిరుద్యోగులు ఎదురుచూస్తున్న సంక్షేమ శాఖల గురుకులాల ఉద్యోగ నోటిఫికేషన్ విడుదలైంది. ఈ మేరకు గురుకుల విద్యా లయాల నియామక బోర్డు ఇంత వరకూ 9 నోటిఫికేషన్లు ఇచ్చింది. ఇందులో మొత్తం 9,231 పోస్టులను భర్తీ చేయనుంది. వీటికి సంబంధించిన దరఖాస్తుల ప్రక్రియ బుధవారంతో ముగిసింది. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ గురుకులాల్లో ఉద్యోగాల భర్తీకి సంక్షేమ గురుకుల నియామక బోర్డు ఏప్రిల్ 17వ తేదీన నోటిఫికేషన్లు విడుదల చేసింది. ఈ నియామకాల్లో భాగంగా జూనియర్ కాలేజీల పరిధిలో 1,924 జూనియర్ లెక్చరర్లు, 34 ఫిజికల్ డైరక్టర్లు, 50 లైబ్రేరియన్ ఉద్యోగులు, గురుకుల డిగ్రీ కళాశాల పరిధిలో 793 డిగ్రీ లెక్చరర్ పోస్టులు, 39 ఫిజికల్ డైరక్టర్లు, 36 లైబ్రేరియన్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ ≫2






# జల్లికట్టుపై నిషేధం లేదు

## స్పష్టం చేసిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, మే 18:** తమిళనాడులో నిర్వహించే జల్లికట్టుపై సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. రాష్ట్రంలో జల్లికట్టును అనుమతించే తమిళనాడు ప్రభుత్వ చట్టాన్ని రాజ్యాంగ ధర్మాసనం సమర్థించింది. జల్లికట్టు తమిళనాడు సాంస్కృతిక వారసత్వంలో భాగమని శాసనసభ ప్రకటించినప్పుడు, న్యాయవ్యవస్థ అందుకు భిన్నమైన అభిప్రాయాన్ని తెలపదని వ్యాఖ్యానించింది. ఇది క్రీడ సాంస్కృతిక వారసత్వంలో భాగమని, సాంప్రదాయక క్రీడా కాదని చెప్పడానికి ఎలాంటి రుజువు లేదని ధర్మాసనం పేర్కొంది. ఈ క్రమంలో జల్లికట్టు పోటీలపై ఎలాంటి నిషేధం లేదని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. జంతువులతో కూడిన క్రీడలను అనుమతించేందుకు మహారాష్ట్ర, కర్ణాటక ప్రభుత్వాలు రూపొందించిన ఇలాంటి చట్టాలను అత్యున్నత న్యాయస్థానం కూడా సమర్థించింది. ఈ సవరణల రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌లను సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం కొట్టివేసింది. తమిళనాడులో పొంగల్ పండుగ సమయంలో ఈ జల్లికట్టు ఆటను నిర్వహించడం సంప్రదాయంగా వస్తోంది. అయితే ఈ క్రీడపై గతంలో తీవ్ర వ్యతిరేకత రావడంతో 2014లో సుప్రీంకోర్టు జల్లికట్టుపై నిషేధం విధించింది. ఈ క్రీడ జంవుతులపై హింస నివారణ చట్టాన్ని ఉల్లంఘించడమేనని అప్పట్లో కోర్టు పేర్కొంది. అయితే ఈ నిషేధాన్ని వ్యతిరేకిస్తూ తమిళనాట పెద్దఎత్తున ఆందోళనలు జరిగాయి. ఈ క్రమంలోనే జల్లికట్టును ప్రివెన్షన్ ఆఫ్ క్రూయాల్టీ టు యానిమల్స్ చట్టం నుంచి తొలగిస్తూ 2016లో కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీచేసింది. కాగా 2017లో జల్లికట్టును అనుమతిస్తూ చట్టం తమిళనాడు ప్రభుత్వం చట్టం చేసిన విషయం విదితమే. అయితే ఈ చట్టాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి.దీనిపై గతేడాది విచారణ జరిపిన సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం, జల్లికట్టులో హింస ఉంటుందని, అంత మాత్రానా దాన్ని నెత్తుటి క్రీడ అనలేమని పేర్కొంది. అనంతరం తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా సర్వోన్నత న్యాయస్థానం దీనిపై తీర్పు వెలువరించింది. జల్లికట్టుపై తమిళనాడు చేసిన చట్టాన్ని రాజ్యాంగ ధర్మాసనం సమర్థించింది.

# మరో 1,300 గురుకుల పోస్టులు

>> చేసింది. ఉద్యోగులు గురుకులాల డిగ్రీ లెక్చరర్లు, జూనియర్ కాలేజీ లెక్చరర్లు, ఫిజికల్ డైరక్టర్, లైబ్రేరియన్ ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకునే గడువు ఈ నెల 17వ తేదీతో ముగిసింది. వీటికి సంబంధించిన భర్తీ ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతోంది. ఇది ఇలా ఉండగా తాజాగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ గురుకుల విద్యాలయాల సొసైటీ పరిధిలోని మరో 1,300 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసేందుకు కసరత్తు కూడా జరుగుతున్నట్లు తెలిసింది. మొత్తంగా 10,675 పోస్టులను భర్తీ చేయాల్సి ఉండగా, ఇందులో ఇప్పటికే 9,231 పోస్టుల భర్తీ ప్రక్రియ నడుస్తోంది. అయితే మిగిలిన పోస్టుల భర్తీకి ఈ నెలాఖరులో నోటిఫికేషన్లు జారీ చేయాలని అధికారులు భావిస్తున్నారు. కాగా నియామకాల విషయంలో ఇటీవల మారిన పరిణామాల నేపథ్యంలో ఈ సారి గురుకులాలల పోస్టుల భర్తీ విషయంలోనూ గురుకుల విద్యాలయాల నియామక బోర్డు పలు మార్పులు చేసింది. ఓటీఆర్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ వ్యవస్థ విజయవంతం కావడంతో దీన్ని కొనసాగించాలని నిర్ణయించారు. ఒక్కసారి వివరాలు నమోదు చేసి రిజిస్ట్రేషన్ చేసుకుంటే ప్రతీ సారీ చేయాల్సి న అవసరం ఉండదు. ఉద్యోగ నియామక నోటిఫికేషన్లు విడుదలైనప్పుడు ఓటీఆర్ ఎంట్రీ చేస్తే సులభంగా దరఖాస్తు ప్రక్రియ పూర్త చేయడానికి అవకాశం ఉంటుంది. ఫొటో, సంతకం, విద్యార్హతలు వంటి వివరాలను ప్రతీసారీ నమోదు చేయాల్సి న అవసరం ఉండదు. ఫలితంగా దరఖాస్తు ప్రక్రియ సులభంగా పూర్తి చేసే వీలుంటుందని సంక్షేమ శాఖ అధికారులు చెబుతున్నారు.

## నేను కాంగ్రెస్‌లో చేరుతానన్నది దుష్ప్రచారం: రాజగోపాల్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే18:** తెలంగాణలో మరో ఆరు నెలల్లో ఎన్నికలు ఉన్నందున దుష్ప్రచారంతో బిజెపిని బలహీనం చేసే కుట్రలు చేస్తున్నారని ఆ పార్టీ నేత,మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. తాను కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని ఖండించారు. ఆ వార్తలను ఎవరూ నమ్మొద్దని బిజెపిలోనే తాను కొనసాగుతున్నట్లు స్పష్టం చేశారు. ఢిల్లీలో రాజగోపాల్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. కర్ణాటక ఫలితాలు చూసి కాంగ్రెస్‌లోకి రావాలని నా మిత్రులు అడుతున్నారని, తాను బిజెపిని వీడుతున్నట్లు కొన్ని తప్పుడు వార్తలు వస్తున్నాయని పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి బ్లాక్‌మెయిల్ చేసి రూ.కోట్లు సంపాదించారని, ఆయన 20 ఏళ్లు టిడిపిలో ఉండి కాంగ్రెస్‌లోకి వచ్చారని, తాము ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్‌లోనే ఉన్నవాళ్లమని, ఈ మధ్యే వచ్చిన రేవంత్ నాయకత్వంలో ఎలా పనిచేయాలని అని ప్రశ్నించారు.తాను డబ్బుకు అమ్ముడుపోయే వ్యక్తిని కాదని, పోరాడే వ్యక్తిని దుష్ప్రచారంతోనే మునుగోడు ఉప ఎన్నికలో తనను ఓడించారన్నారు. కెసిఆర్‌ను గద్దె దింపేందుకే బిజెపిలోకి వచ్చానని, కర్ణాటక,తెలంగాణలో ఒకే తరహా పరిస్థితులు లేవని, అసలు ఎన్నికల్లో గెలువక ముందే రాష్ట్ర కాంగ్రెస్‌లో విభేదాలు వస్తున్నాయన్నారు.



గురువారం కొత్త సచివాలయంలో సిఎం కెసిఆర్ అధ్యక్షతన సమావేశమైన కేబినెట్ దృశ్యం

# పూర్తిగా ఎత్తివేత

>> కమలాకర్‌లతో కలిసి ఆర్థిక,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు సచివాలయం లోనే మీడియాకు వెల్లడించారు. కులవృత్తుల వారి అభివృద్ధి కోసం వారికి ఆర్థికంగా చేయూత అందించేందుకు కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. బీసీ బందును కేబినెట్ ప్రకటించింది. ఈ మేరకు విధివిధానాలను రూపొందించేందుకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ నేతృత్వంలో కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేయాలని సిఎం కెసిఆర్ ఆదేశించారు. ఒక్కో లబ్దిదారుడికి రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించే విధంగా పథకం రూపకల్పన చేయాలని సిఎం సూచించారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈ పథకాన్ని ప్రారంభించాలని కేబినెట్ నిర్ణయించింది.
హిమాయత్ సాగర్,ఉస్మాన్‌సాగర్ కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని, ఆ జలాశయాలు కాపాడేందుకు కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. కాళేశ్వరం జలాలను మూసి,గండిపేటకు లింక్ చేయాలని కేబినెట్ నిర్ణయించింది. కొండపోచమ్మ నుంచి హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ అనుసంధానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. హుస్సేన్‌సాగర్‌కు రానున్న రోజుల్లో గోదావరి జలాలను అందించాలని నిర్ణయించింది. ఆరోగ్య శాఖలో రీ ఆర్గనైజింగ్‌కు చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈమేకు రాష్ట్ర వ్యాప్తంగా 38 డిఎంహెచ్‌ఓ పోస్టులు మంజూరు చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. 32 జిల్లాల్లో డిఎంహెచ్‌లతో పాటు హైదరాబాద్ పట్టణ జనాభాకు మరింత వైద్య సేవలు అందేలా జిహెచ్ఎంసీ పరిధిలో జోనల్‌వారీగా మరో ఆరు డిఎంహెచ్‌లను ఏర్పాటు చేయనుంది. కొత్తగా మరో 40 మండలాల్లో కొత్తగా ప్రైమరీ హెల్త్ సెంటర్లను కేబినెట్ మంజూరు చేసింది. కాగా, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లలో ఇప్పటి వరకు కాంట్రాక్టు ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఇక వారిని పర్మినెంట్ చేయాలని, శాశ్వత ఉద్యోగుల నియామకానికి కూడా కేబినెట్ ఆమోదముద్ర వేసింది. వ్యవసాయ రంగంలో పలు మార్పులు తెచ్చేందుకు వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేస్తూ మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. ఈసారి అకాల వర్షాల వల్ల, వడగాళ్ల వల్ల రైతలు ఎంతో పంట నష్టపోయారు. భవిష్యత్తులో అలా రైతులకు నష్టం జరగకుండా పంటకాలం నెల ముందుకి జరిపేందుకు వీలుగా ప్రణాళిక రూపొందించాల్సి ఉంది. ఈ విషయంలో రైతులను చైతన్యవంతులను చేసేందుకు తీసుకోవాల్సి న చర్యలపై కేబినెట్ సబ్ కమిటీ నివేదిక ఇవ్వాల్సి ఉంటుంది. నాడు 10 జిల్లాల్లో 9 జిల్లాలు వెనుకబడ్డ జిల్లాలే. నేడు దేశంలో అత్యధికంగా వరి పండించే రాష్ట్రంగా తెలంగాణ ఎదిగిందని, దానికి సిఎం కెసిఆర్ తీసుకున్న నిర్ణయాలే కారణమని మంత్రి హరీశ్‌రావు తెలిపారు. నకిలీ విత్తనాల విషయంలో సీరియస్,కఠినంగా వ్యవహరించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. నకిలీ విత్తనాలను సరఫరా చేస్తున్నవారిపై పీడీ యాక్ట్ పెట్టాలని, అరెస్ట్ చేయాలని పోలీసు అధికారులను కేబినెట్ ఆదేశించింది. ఈ విషయంపై డిజిపి జిల్లాల కలెక్టర్లను, వ్యవసాయ అధికారులను అనుసంధానం చేసుకుని నకిలీ విత్తనాల కట్టడికి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించింది. ఈ విషయంలో దిశానిర్దేశం చేసేందుకు కేబినెట్ సమావేశానికి డిజిపిని పిలిచారు. నకిలీ విత్తనాల విషయంలో ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని, ఒక్క రైతు కూడా మోసపోవద్దని, దీనిపై కూడా నిరంజన్‌రెడ్డి కమిటీ పనిచేయనుందని హరీశ్‌రావు పేర్కొన్నారు. మక్కలు, జొన్నలు కొనుగోలు చేసేలా సివిల్ సప్లయ్,మార్క్‌ఫెడ్‌లకు నిధులు కొరత లేకుండా ప్రభుత్వం తరపున గ్యారంటీ ఇచ్చేందుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కాగా, అచ్చంపేట ఉమామహేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ ఫేస్1, ఫేస్2 మంజూరు చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. విఆర్‌ఏ ఉద్యోగులదరినీ రెగ్యులరైజ్ చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది.వారి క్రమబద్దీకరణకు విధి విధానాలను ఖరారు చేయాలని సిసిఎల్‌ఏ నవీన్ మిట్టల్‌కు కేబినెట్ ఆదేశాలు జారీ చేసింది. ఇదే సమయంలో విఆర్‌ఏలను వివిధ విభాగాల్లో వారిని సర్దుబాటు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. రాష్ట్రంలో రెండో విడత గొర్రెల పంపిణీ 15 రోజుల్లో ప్రారంభించాలని కేబినెట్ తీర్మానించింది. వనపర్తి జర్నలిస్టు భవన్ కోసం 10 గుంటల స్థలం కేటాయింపునుకు, ఖమ్మంలో జర్నలిస్టుల ఇళ్ల కోసం 23 ఎకరాలు స్థలం కేటాయింపునకు కేబినెట్ ఆమోదించింది. మైనారిటీ కమిషన్‌లో జైన్ కమ్యూనిటీకి చెందిన సభ్యుడిని కూడా చేర్చాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. దీంతో మైనారిటీ కమిషన్ సభ్యుల సంఖ్య 8 నుంచి 9 సంఖ్యకు పెరగనుంది. టిఎస్‌పిఎస్‌సీని మరింత బలోపేతం చేసేందుకు కొత్తగా 10 పోస్టులను భర్తీ చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో ఎగ్జామ్స్ కంట్రోలర్ తదితర పోస్టులను భర్తీ చేస్తారు.



న్యూఢిల్లీలో గురువారం కేంద్ర న్యాయమంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తున్న అర్జున్ మేఘ్వాల్

# 'న్యాయం' నుంచి రిజిజు ఔట్

## కేంద్ర కేబినెట్‌లో మార్పులు.. అర్జున్ మేఘ్వాల్‌కు అప్పగింత

**న్యూఢిల్లీ, మే 18:** కేంద్ర మంత్రివర్గంలో అనూహ్య మార్పులు చోటు చేసుకున్నాయి. కేంద్ర మంత్రుల్లో ఇద్దరి శాఖలను మార్చుతూ మోడీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. న్యాయశాఖ మంత్రిగా ఉన్న కిరణ్ రిజిజును ఆ బాధ్యతల నుంచి తొలగించారు. కేంద్ర సహాయ మంత్రి అర్జున్ రామ్‌మేఘ్వాల్ న్యాయమంత్రిత్వ శాఖ అదనపు బాధ్యతలను అప్పగించారు. ఇక రిజిజుకు భూ విజ్ఞానశాస్త్ర శాఖ బాధ్యతలను అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు రాష్ట్రపతి భవన్ నుంచి గురువారం ఓ ప్రకటన వెలువడింది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ సలహా మేరకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కేంద్ర మంత్రుల శాఖల్లో మార్పులు చేసినట్లు రాష్ట్రపతి భవన్ ఆ ప్రకటనలో వెల్లడించింది. ప్రస్తుతం అర్జున్ మేఘ్వాల్ పార్లమెంటరీ వ్యవహారాల శాఖ, సాంస్కృతిక శాఖ సహాయ మంత్రిగా ఉండగా, ఇకపై వీటితో పాటు న్యాయశాఖకు స్వతంత్ర మంత్రిగా వ్యవహరించనున్నారు. కాగా కేబినెట్ హోదా లేకుండా న్యాయశాఖకు స్వతంత్ర మంత్రికి అప్పగించడం ఇటీవలికాలంలో ఇదే తొలిసారి కావడం విశేషం. మరోవైపు ప్రస్తుతం భూవిజ్ఞానశాస్త్ర శాఖ బాధ్యతలను కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ చూస్తుండగా, ఇప్పుడు ఆ శాఖను కిరణ్ రిజిజుకు అప్పగించారు. జితేంద్ర సింగ్ వద్ద ఇప్పటికే శాస్త్ర, సాంకేతికాభివృద్ధితోపాటు పలు శాఖలున్నాయి. వచ్చే యేడాది లోక్‌సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ మార్పులు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇక అర్జున్ రామ్ మేఘ్వాల్ రాజస్థాన్ నుంచి ఎంపీగా ఉన్నారు. ఈ యేడాది చివర్లో రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

# సిద్దరామయ్యే సిఎం

>> సిఎంగా డికె శివకుమార్‌ను ఖరారు చేసింది. ప్రభుత్వ ఏర్పాటుపై బుధవారం అర్థరాత్రి దాటిన తర్వాత పార్టీలో ఏకాభిప్రాయం కుదిరింది. అనంతరం గురువారం మధ్యాహ్నం పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, కర్ణాటక వ్యవహారాల ఇన్‌ఛార్జ్ రణ్‌దీప్ సుర్జేవాలా మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఎఐసిసి నిర్ణయాన్ని ప్రకటించింది. ఈ సందర్భంగా కేసీ వేణుగోపాల్ మాట్లాడుతూ, కర్ణాటక విజయం కాంగ్రెస్‌కు ఉత్సాహాన్నిచ్చింది. ఇందుకోసం పార్టీ హైకమాండ్‌తో పాటు నేతలందరూ ఎంతో కృషి చేశారు. మాది ప్రజాస్వామ్య పార్టీ. నియంతృత్వం కాదు, ఏకాభిప్రాయంపై మాకు నమ్మకం ఉంది. కర్ణాటక కాంగ్రెస్‌లో గొప్ప నేతలున్నారు. ఈ నెల 14 కార్ణాటక శాసనసభాపక్ష సమావేశం నిర్వహించాం. అందులో సిఎం ఎవరనేదానిపై ఎమ్మెల్యేల అభిప్రాయం సేకరించాం. అనంతరం సిఎంగా సిద్ధరామయ్య పేరును అధిష్టానం ఖరారు చేసింది. ఇక రాష్ట్ర ఏకైక ఉపముఖ్యమంత్రిగా డికె శివకుమార్ బాధ్యతలు చేపడుతారు. దీంతో పాటు రాష్ట్ర పిసిసి అధ్యక్ష బాధ్యతలను కూడా ఆయనే నిర్వహిస్తారు. వచ్చే యేడాది పార్లమెంట్ ఎన్నికల వరకు డికె ఈ బాధ్యతల్లో కొనసాగుతారు అని అన్నారు. అయితే మే 20న నూతన ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రిగా డికె శివకుమార్ ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు వెల్లడించింది.
సిఎం పదవి కోసం సీనియర్ నేతలు సిద్ధరామయ్య, డికె శివకుమార్ మధ్య తీవ్ర పోటీ నెలకొనడంతో ముఖ్యమంత్రి ఎంపిక కాంగ్రెస్‌కు క్లిష్టంగా మారింది. ఈ క్రమంలోనే సుదీర్ఘ మంతనాలు జరిపిన పార్టీ హైకమాండ్, సిఎంగా సిద్ధరామయ్య వైపే మొగ్గుచూపింగది. అయితే దీనికి అంగీకరించిన డికె శివకుమార్, తొలుత తన బెట్టు కొనసాగించారు. ఈ క్రమంలోనే ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే బుధవారం అర్థరాత్రి దాటే వరకు ఇరువర్గాలతో చర్చలు జరిపారు. అటు కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు కడూఆ డికెతో మాట్లాడారు. శివకుమార్ డిప్యూటీ సిఎం పదవి తీసుకునేలా సోనియా ఆయనను బుజ్జగించినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. వచ్చే యేడాది సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీ ప్రయోజనాల కోసం అధిష్టానం నిర్ణయాన్ని అంగీకరించానని డికె శివకుమార్ ఈ సందర్భంగా తెలిపారు. తనపై మరింత బాధ్యత పెరిగిందని కూడా ఆయన అన్నారు.

## SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:18/05/23

DAY - SINGAM SERIES Dr No:187
1st Prize Rs.100000/- 576371
2nd Prize Rs.7000/- 56083
3rd Prize Rs.3500/-
01278 23812 26234 27853 33385
54490 60290 71396 91146 97866
4th Prize Rs.200/-
0754 2006 2252 3941 4168 4760 5769
6062 7872 8994
5th Prize Rs.100/-
1414 3119 5044 6130 6436 6562 7013
8157 8207 8855
6th Prize Rs.50/-
0112 1450 2661 4487 6029 7343 8807
0231 1597 2744 4497 6118 7466 8951
0311 1847 2956 4549 6127 7523 9098
0324 2105 2995 4711 6227 7525 9198
0342 2245 3021 4747 6457 7731 9259
0408 2264 3111 4813 6516 7822 9313
0420 2299 3202 4953 6545 7887 9385
0463 2334 3234 5054 6549 8017 9438
0503 2352 3262 5137 6714 8194 9719
0714 2453 3292 5152 6815 8228 9890
0917 2477 3299 5246 6991 8231
1015 2492 3471 5324 7008 8442
1147 2522 3729 5560 7217 8470
1209 2591 4077 5757 7253 8783
1302 2613 4368 5856 7311 8804

DAY - KUIL SERIES Dr No:187
1st Prize Rs.100000/- 223764
2nd Prize Rs.7000/- 25599
3rd Prize Rs.3500/-
02762 19161 23097 34397 42807
45000 53298 55084 89910 92941
4th Prize Rs.200/-
1513 1559 1619 3515 5709 5817 7528
7813 8512 9977
5th Prize Rs.100/-
0117 2625 2732 4431 5193 6216 6653
7624 8193 9798
6th Prize Rs.50/-
0144 1310 3417 4537 5682 7115 8993
0153 1423 3486 4566 5708 7185 9140
0527 1991 3494 4613 5793 7721 9479
0531 2042 3509 4634 6027 7755 9507
0534 2053 3548 4743 6064 7853 9538
0628 2128 3590 4789 6112 8006 9593
0805 2484 3781 4793 6131 8059 9674
0979 2492 3792 5034 6275 8225 9773
1053 2533 3858 5080 6295 8326 9830
1102 2686 3885 5109 6326 8351 9994
1142 3017 3938 5115 6564 8388
1154 3028 3996 5149 6684 8551
1211 3099 4328 5369 6782 8836
1270 3201 4368 5387 6846 8909
1281 3211 4379 5552 7098 8910

## ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:18/05/23

DAY - ROSA SERIES Dr No:187
1st Prize Rs.100000/- 184230
2nd Prize Rs.7000/- 18822
3rd Prize Rs.3500/-
04363 06745 34159 35195 35966
39911 47198 62558 76757 98562
4th Prize Rs.200/-
0424 0552 1698 1917 3258 4057 5906
6309 8950 8980
5th Prize Rs.100/-
1907 2489 2899 3032 5927 6832 7039
7342 7626 9372
6th Prize Rs.50/-
0066 1254 2935 4013 6191 7590 9109
0148 1360 2956 4179 6207 7653 9184
0158 1410 3008 4254 6341 7687 9365
0206 1464 3026 4258 6437 7713 9558
0225 1720 3039 4301 6519 7766 9650
0340 1725 3050 4420 6563 8011 9702
0375 1816 3144 4422 6651 8020 9707
0385 1894 3198 5199 6795 8149 9733
0645 2106 3295 5445 6850 8327 9868
0682 2252 3468 5507 6970 8470 9891
0732 2341 3588 5675 7013 8489
0870 2533 3618 5713 7139 8515
1000 2581 3635 5898 7170 8760
1186 2679 3785 5910 7343 8871
1243 2863 3965 6092 7485 8897

DAY - DEAR SERIES Dr No:187
1st Prize Rs.100000/- 742726
2nd Prize Rs.7000/- 22070
3rd Prize Rs.3500/-
02121 07766 10364 17084 18000
28015 46067 67829 69919 92329
4th Prize Rs.200/-
4388 6027 6386 6567 6815 7798 9154
9197 9586 9636
5th Prize Rs.100/-
1388 3929 4583 4931 5028 5763 7124
7175 8124 8848
6th Prize Rs.50/-
0087 1292 2730 3840 5607 7435 8937
0207 1624 2752 3878 5776 7530 8990
0481 1631 2992 3957 5874 7904 9002
0487 1724 3016 4207 5988 7946 9125
0489 1942 3182 4302 6078 8033 9184
0503 1963 3187 4318 6104 8064 9327
0757 1992 3315 4458 6148 8070 9347
0978 2099 3355 4580 6278 8118 9441
0987 2128 3455 4607 6425 8196 9560
0998 2137 3494 4673 6522 8236 9938
1024 2179 3508 4773 6625 8284
1054 2335 3727 5044 6631 8473
1189 2393 3769 5218 6728 8647
1195 2533 3805 5319 6746 8759
1259 2595 3831 5372 7072 8773

## THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:18/05/23

DAY - THANGAM SERIES Dr No:187
1st Prize Rs.100000/- 525918
2nd Prize Rs.7000/- 73365
3rd Prize Rs.3500/-
03737 05440 43610 44105 62759
63249 74615 96564 97366 98960
4th Prize Rs.200/-
0876 1113 1646 2288 3461 5340 5705
5789 7937 8401
5th Prize Rs.100/-
1177 1412 1608 5128 5283 6341 6765
7097 9396 9471
6th Prize Rs.50/-
0135 1712 3270 4539 6539 7346 9007
0247 1716 3484 4691 6556 7475 9033
0319 1764 3569 4716 6653 7647 9092
0501 2097 3624 5021 6720 7843 9479
0504 2111 3634 5104 6831 8027 9649
0523 2309 3764 5569 6869 8152 9778
0693 2338 3853 5765 6977 8154 9784
0884 2443 3914 5768 6984 8454 9870
0959 2556 3952 5984 7026 8492 9877
0963 2636 3953 6067 7071 8618 9930
0992 2815 4062 6184 7088 8623
1241 2999 4147 6234 7122 8846
1477 3096 4165 6328 7133 8902
1589 3111 4183 6379 7190 8930
1699 3225 4232 6460 7210 8992

DAY - VAIRAM SERIES Dr No:46
1st Prize Rs.50000/- 819436
2nd Prize Rs.7000/- 57884
3rd Prize Rs.3500/-
15678 28333 33516 39195 56038
63809 67118 86592 91601 97887
4th Prize Rs.200/-
2996 3059 3116 6774 7412 8053 8375
8703 9238 9648
5th Prize Rs.100/-
1079 1936 3524 4219 5650 6037 8704
9309 9535 9918
6th Prize Rs.50/-
0018 1734 3484 5068 6034 7459 8596
0068 1854 3526 5083 6146 7478 8834
0222 1899 3611 5089 6215 7522 9070
0405 2012 3708 5306 6280 7627 9077
0605 2189 3730 5418 6431 7654 9203
0695 2373 3826 5420 6441 8012 9302
0810 2561 3831 5427 6516 8077 9519
1122 2762 3840 5465 6605 8090 9657
1150 2790 3945 5561 6625 8110 9694
1318 2902 4181 5658 6776 8190 9870
1434 3119 4190 5743 7185 8272
1502 3145 4334 5755 7200 8314
1519 3211 4696 5845 7282 8432
1691 3341 4866 5946 7320 8557
1714 3365 4934 5964 7360 8567

## NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:18/05/23

DAY - NALLANERAM SERIES Dr No:187
1st Prize Rs.50000/- 759810
2nd Prize Rs.7000/- 05466
3rd Prize Rs.3500/-
03728 09486 24483 32917 51868
64624 71244 71866 79976 88120
4th Prize Rs.200/-
1439 1514 1905 3040 5048 6244 8412
9178 9435 9527
5th Prize Rs.100/-
1496 2277 2315 2775 5353 5772 6525
8030 8208 9130
6th Prize Rs.50/-
0122 1342 2475 4865 5853 6935 8873
0192 1423 2533 4966 5935 7015 8921
0265 1456 2578 5133 5952 7101 8944
0304 1482 2796 5201 5974 7371 8977
0354 1649 2834 5209 6140 7529 9124
0418 1735 3024 5255 6161 7752 9184
0460 1758 3208 5343 6231 7816 9428
0589 1811 3586 5348 6280 7861 9467
0644 1836 3641 5355 6343 7885 9891
0713 2072 3853 5434 6354 8140 9946
0761 2268 4436 5523 6549 8270
1078 2313 4525 5530 6550 8449
1150 2360 4611 5556 6803 8456
1190 2363 4623 5748 6821 8645
1269 2386 4841 5797 6892 8766

DAY - MANI SERIES Dr No:46
1st Prize Rs.50000/- 839295
2nd Prize Rs.7000/- 96765
3rd Prize Rs.3500/-
08546 22265 25169 37456 38955
40851 48819 68650 70594 85064
4th Prize Rs.200/-
0230 0751 0836 2006 3344 3590 5286
5619 7319 9931
5th Prize Rs.100/-
1292 1919 2636 4684 5459 6077 6404
6507 6857 7052
6th Prize Rs.50/-
0116 1746 2696 3883 5615 6901 9044
0366 1763 2775 3965 5712 6906 9379
0370 1829 2845 4319 5733 7393 9443
0386 1839 2989 4330 6025 7424 9470
0434 1881 2998 4344 6108 7460 9492
0465 1973 3026 4400 6275 7509 9571
0557 2051 3162 4517 6303 7523 9607
0631 2111 3226 4527 6336 7552 9714
0711 2138 3304 4565 6474 7627 9861
0900 2214 3327 4635 6498 7700 9992
1071 2228 3393 4671 6525 7729
1151 2238 3426 4965 6656 7967
1427 2496 3574 4989 6674 8233
1508 2634 3704 5164 6764 8726
1730 2640 3713 5492 6781 8895

## KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:18/05/23

DAY - KUMARAN SERIES Dr No:187
1st Prize Rs.50000/- 153532
2nd Prize Rs.7000/- 42418
3rd Prize Rs.3500/-
21798 21869 38443 65022 69015
70809 71322 83403 84540 92208
4th Prize Rs.200/-
1677 2189 2460 2565 5415 6121 7164
7986 8254 8461
5th Prize Rs.100/-
0406 0572 1345 2370 2506 2842 4905
5103 6479 8860
6th Prize Rs.50/-
0220 1572 2683 4708 6348 8467 9310
0313 1831 2846 4809 6516 8495 9329
0534 1844 3309 4831 6549 8589 9376
0583 1877 3384 5159 6973 8646 9458
0611 1883 3659 5183 7175 8668 9610
0695 1996 3665 5242 7754 8779 9615
0747 2067 3866 5336 7877 8791 9771
1077 2077 3900 5355 7882 8793 9785
1133 2288 4210 5508 8056 8811 9900
1205 2352 4241 5536 8147 9036 9985
1221 2440 4280 5562 8165 9189
1241 2564 4373 5641 8209 9212
1370 2649 4374 5751 8213 9217
1390 2668 4538 5784 8339 9248
1519 2674 4585 6280 8452 9305

DAY - VISHNU SERIES Dr No:187
1st Prize Rs.50000/- 647451
2nd Prize Rs.7000/- 67194
3rd Prize Rs.3500/-
15463 20821 31698 38042 48888
50786 52609 73662 82378 96030
4th Prize Rs.200/-
0706 2767 4913 6032 6128 6848 7153
7482 8429 9403
5th Prize Rs.100/-
0543 1963 2163 4744 5764 7195 7410
7412 7965 8708
6th Prize Rs.50/-
0217 1728 3733 5236 6863 7705 9152
0310 2008 3837 5323 6956 7778 9406
0331 2219 3958 5342 6971 7780 9445
0413 2356 4024 5450 6980 7886 9518
0568 2586 4253 5496 7005 7993 9528
0658 2684 4294 5711 7025 8064 9648
0808 2809 4311 5792 7055 8404 9852
0913 2839 4412 6167 7132 8434 9909
0930 2865 4439 6200 7140 8469 9917
1115 3091 4455 6671 7252 8643 9972
1130 3163 4672 6733 7312 8674
1178 3305 4698 6748 7359 8681
1198 3327 5046 6750 7369 8899
1658 3537 5127 6751 7378 8962
1704 3706 5152 6765 7493 8974

## SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:18/05/23

SWARNALAXMI SERIES Dr No:187
1st Prize Rs.50000/- 417920
2nd Prize Rs.7000/- 63837
3rd Prize Rs.3500/-
17449 17719 28239 39332 41985
52968 63511 74637 85844 96363
4th Prize Rs.200/-
0160 1533 1864 4087 4446 4679 5149
7552 7641 8715
5th Prize Rs.100/-
4461 4786 6352 6455 8726 8774 8837
9016 9223 9659
6th Prize Rs.50/-
0418 2212 3950 5422 6843 7617 8751
0449 2558 4105 5466 6870 7726 9070
0730 2612 4116 5604 6984 7777 9199
0759 2856 4332 5622 6985 7854 9202
0818 2891 4395 5806 7073 7883 9261
0903 3097 4539 5893 7107 8022 9450
0918 3152 4562 6008 7235 8026 9481
1010 3165 4620 6087 7258 8076 9674
1095 3255 4866 6149 7306 8097 9773
1102 3445 4961 6305 7310 8166 9978
1156 3566 5253 6317 7337 8167
1187 3691 5308 6351 7356 8203
1412 3719 5320 6544 7386 8273
1661 3884 5354 6557 7409 8288
2052 3946 5362 6687 7411 8732

DAY - LION SERIES Dr No:46
1st Prize Rs.50000/- 984638
2nd Prize Rs.7000/- 62118
3rd Prize Rs.3500/-
16713 27485 38339 49392 51320
62494 73803 84429 84834 95479
4th Prize Rs.200/-
0081 1585 1666 2164 3215 3606 5126
7174 7245 8734
5th Prize Rs.100/-
1181 2298 2652 3202 3217 5490 7462
9128 9346 9376
6th Prize Rs.50/-
0320 1783 2722 3968 5762 6962 8367
0463 1793 2820 4050 5822 7206 8699
0628 1874 3021 4600 5848 7388 8747
0674 1878 3049 4966 5867 7395 8941
0731 1887 3122 5181 6116 7571 9218
0764 1924 3310 5215 6231 7650 9252
0765 1941 3328 5337 6312 7740 9350
0826 1944 3425 5364 6331 7792 9728
0940 2011 3450 5428 6405 7856 9774
0958 2047 3594 5478 6411 8035 9865
1169 2228 3759 5519 6474 8076
1235 2427 3772 5583 6582 8083
1249 2429 3777 5607 6710 8267
1257 2488 3783 5680 6756 8300
1492 2504 3932 5751 6793 8342

## వారం - వర్జ్యం

**19-5-2023 శుక్రవారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, వైశాఖ మాసం, కృష్ణ పక్షం, కార్తి కృత్తిక
అమావాస్య రా.08-31; భరణి ఉ.07-06
వర్జ్యం రా.07-17 ల 08-54
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తవుతాయి. శ్రమ అధికం.

**వృషభం:** ఉద్యోగాభివృద్ధి బాగుంటుంది. విశేష వార్తలు తెలుస్తాయి.

**మిథునం:** శుభకార్యాలకు అనుకూలం. బాల్య మిత్రులను కలుసుకుంటారు.

**కర్కాటకం:** అధికారుల వత్తిడి ఉంటుంది. ముఖ్యమైన పనులు పూర్తి.

**సింహం:** శుభ వార్తలు వింటారు. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**కన్య:** వృథా కాలక్షేపం చేస్తారు. ఆకస్మిక ధన లాభ సూచనలున్నాయి.

**తుల:** వాహన యోగం. దంపతుల మధ్య అన్యోన్యత ఏర్పడుతుంది.

**వృశ్చికం:** చోర భయం పొంచి వుంది. తొందరపాటు నిర్ణయాలు తీసుకోకండి.

**ధనుస్సు:** స్వల్ప ధన లాభ సూచన. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**మకరం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**కుంభం:** ఉన్నతాధికారులను సందర్శిస్తారు. వ్యాపారులకు లాభం.

**మీనం:** ఆరోగ్య సమస్యలుంటాయి. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# మెడ్‌ట్రానిక్ విస్తరణ

>> కేర్ రంగంలో హైదరాబాద్‌ను గ్లోబల్ లీడర్‌గా మార్చే తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నంలో భాగస్వాములవుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. మెడ్ ట్రానిక్‌న సర్జికల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రసిడెంట్, ప్రసిడెంట్ మైక్ మరీనా, మానవ జీవితాలను మార్చే టెక్నాలజీ ఆవిష్కరణకు భారతదేశం నయా గమ్యస్థానంగా మారిందన్నారు. లైఫ్ సైన్సెస్, హెల్త్ కేర్ రంగంలో హైదరాబాద్ ప్రాధాన్యతను గుర్తించినందనే తాము ఈ పెట్టుబడి ప్రకటన చేస్తున్నామన్నారు. తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నందుకు గర్వకంగా ఉందని మైక్ మరీనా చెప్పారన్నారు. లైఫ్ సైన్సెస్, హెల్త్ కేర్ రంగాల్లో తెలంగాణను అగ్రగామిగా నిలిపేందుకు కొన్ని సంవత్సరాలుగా తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు అభినందనీయం అన్నారు. మెడ్ ట్రానిక్స్ వైస్ ప్రసిడెంట్, సైట్ లీడర్ ద్వివప్రకాష్ జోషి, హెల్త్ కేర్ టెక్నాలజీలోన ఆవిష్కరణలు, పురోగతికి ఆర్ అండ్ డి లో తాము పెట్టుబడి పునాది అవుతుందన్న నమ్మకాన్ని దివ్య వ్యక్తం చేశారు. వైద్య పరికరాల ఉత్పత్తికి భారతదేశంలో అపారమైన మార్కెట్ ఉందని గుర్తించి తొలి రాష్ట్రం తెలంగాణలో ఉందని మంత్రి కెటిఆర్ అన్నారు. లైఫ్ సైన్సెస్ రంగంలో తమ పోటీ ప్రపంచంతోనే ఉందన్నారు. లైఫ్ సైన్సెస్, హెల్త్ కేర్ రంగంలో హైదరాబాద్‌కు ఉన్న పట్టుకు, పెరుగుతున్న ప్రాధానయతకు మెడ్ ట్రానిక్ తాజా పెట్టుబడే నిదర్శనం అన్నారు. హెల్త్‌కేర్, లైఫ్ సైన్సెస్ రంగాన్ని ప్రోత్సాహించడానికి తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, తీసుకుంటున్న చర్యలను ఈ సమావేశంలో మంత్రి కెటిఆర్ ప్రస్తావించారు. విస్తరణ ప్రణాళికలు సంపూర్ణం సహకారం అందిస్తామన్నారు. సమావేశంలో పరిశ్రమలు, వాణిజ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్, తెలంగాణ లైఫ్ సైన్సెస్ సిఈఓ శక్తి ఎం నాగప్పన్‌లు పాల్గొన్నారు.

# పాటించాల్సిందే

>> స్పష్టంచేసారు. సుదీర్ఘంగాజరిగిన సంప్రదింపుల తర్వాత సోనియా జోక్యంతో దిగివచ్చి ఆమెనిర్ణయానికి గౌరవం ఇస్తూ పార్టీపరంగా ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించి డికెఎస్ మాట్లాడుతూ ఒకసారి మనం అంగీకరిస్తే హైకమాండ్ నిర్ణయానికే వదిలివేయాలని ఆతీర్పును మనం ఆమోదించాల్సిందేనని అన్నారు. కోర్టుల్లో అనేక వాదనలు జరుగుతుంటాయి. చివరకు జడ్జి ఇచ్చే తీర్పు ఒక్కటే మనం పాటించాల్సి ఉంటుందని డికె శివకుమార్ అన్నారు. మొత్తం 135 మంది మ్మెల్యేలు ఒక్కటిగా ఉన్నారని, హైకమాండ్ నిర్ణయానికి వదిలివేసినట్లు శివకుమార్‌చెప్పారు. కర్ణాటక ప్రజలకు ముందే చెప్పానని, వ్యక్తిగత ప్రయోజనాలు తర్వాత ముందు పార్టీశ్రేయస్సు ప్రయోజనాలేముఖ్యమని ఆయన అన్నారు. కర్ణాటక ఎన్నికల్లో ఎంతో కష్టపడ్డామని, ఈ విజయం నా ఒక్కడిదీ కాదని, లక్షలాది పార్టీ కార్యకర్తలు శ్రమించడంవల్లనే విజయం సాధించారని, వారి కృషిని కూడ ఆమనం పట్టించుకోవాల్సి ఉందని అన్నారు.

# వరంగల్ టెక్స్‌టైల్ పార్కులో 20 వేల మందికి ఉద్యోగాలు



- కుట్టుశిక్షణ పూర్తిచేసుకున్న రెండువేల మందికి తక్షణమే జీవనోపాధి
- టెక్స్‌టైల్ పార్కు కంపెనీ ప్రతినిధులతో మంత్రి ఎర్రబెల్లి సమీక్ష

**హైదరాబాద్ మే 18, ప్రభాతవార్త:** సమీప భవిష్యత్తులో వరంగల్ టెక్స్‌టైల్ పార్కులో దాదాపు 20వేల మందికి ఉపాధి, ఉద్యోగావకాశాలు లభించే అవకాశాలున్నాయని, అందులో కుట్టుశిక్షణ పూర్తి చేసుకున్న రెండు వేల మంది మందికి తక్షణమే జీవోనపాధులు లభించనున్నాయని, వీటిని దశల వారీగా ఈ యేడాది అక్టోబరులోగా అందే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ తెలిపారు. సచివాలయంలోని తన చాంబర్‌లో సంబంధిత అధికారులు, టెక్స్‌టైల్ కంపెనీ ప్రతినిధులతో మంత్రి సమీక్షించారు. కొత్తగా వరంగల్‌లో ఏర్పాటు చేసిన మెగా టెక్స్‌టైల్ పార్కులో అనేక కంపెనీలు వచ్చాయని, ఆయా కంపెనీలు తమ ఉత్పత్తులను ప్రారంభించాయన్నారు. ఇప్పటికే ఆయా కంపెనీలు ప్రాథమిక స్థాయిలో తమకు అవసరమైన ఉద్యోగులను నియమించుకున్నాయి, మరికొంత మందికి ఉపాధి కల్పించాయన్నారు. అయితే కుట్టుశిక్షణ పూర్తిచేసుకున్న వారికి మంచి అవకాశాలు ఉన్నాయని తెలిసి, పాలకుర్తి నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టుగా ఇప్పటికే రెండు విడుతలుగా వెయ్యిమందికి శిక్షణ పూర్తిచేసి, మరో రెండు వేల మందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. సెప్టెంబరు నాటికల్లా ఈ శిక్షణ పూర్తిచేస్తామన్నారు. అక్టోబరు నెలకల్లా కుట్టుశిక్షణ పూర్తిచేసుకున్న వాళ్లలో అర్హులైన వాళ్లకు వరంగల్ టెక్స్‌టైల్ పార్కులో దశల వారీగా ఉద్యోగావకాశాలు లభించే విధంగా చేస్తామన్నారు.

కాగా కుట్టుశిక్షణ పూర్తిచేసుకున్న వారికి ప్రభుత్వ పరంగా ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. గురుకుల పాఠశాలలు, హాస్టల్స్ విద్యార్థిని విద్యార్థులకు యూనిఫామ్స్ వంటి ఆర్డర్లు కుట్టుశిక్షణ పూర్తిచేసుకున్న మహిళలకు అప్పగించేందుకు ఆయా ప్రభుత్వ శాఖలకు లేఖలు రాస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో టిఎస్ఐఐసి ఎండి ఈవి నర్సింహారెడ్డి, టెక్స్‌టైల్స్ ఇండస్ట్రీస్ డైరక్టర్ మిహిద్ టెక్స్‌టైల్ అదనపు డైరక్టర్ వెంకటేశం, వరంగల్‌లోని టెక్స్ కంపెనీ ప్రతినిధి మనోకుమార్ యంగ్‌వన్ కంపెనీ ప్రతినిధి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**త్వరలోనే కొడకండ్ల మినీ టెక్సటైల్ పార్కుకు శంకుస్థాపన**

సిఎం కెసిఆర్ ఇచ్చిన హామి మేరకు మంత్రి కెటిఆర్ సహకారంతో పాలకుర్తి నియోజకవర్గంలో కొడకండ్ల ఏర్పాటు చేయనున్న మినీ టెక్స్‌టైల్ పార్కుకు త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. సిరిసిల్లా మోడల్‌లో గ్రౌండింగ్‌కు ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఈమేరకు టిఎస్ఐఐసి ఎండి ఈవి నర్సింహారెడ్డి, టెక్స్‌టైల్ ఇండస్ట్రీస్ డైరక్టర్ మిహిద్, టెక్స్‌టైల్ అదనపు డైరక్టర్ వెంకటేష్, కొడకండ్ల సర్పంచ్ పసునూరి మధుసూధన్, సిందే రామోజీలతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొడకండ్ల చుట్టూ ప్రాంతాలలో అధికంగా ఉండి, ముంబై, భీవడి, సూరత్ వంటి ప్రాతాలకు వలస పోతున్నారన్నారు. తెలంగాణ వచ్చిన తరువాత అన్ని రంగాల్లో వచ్చిన అభివృద్ధి, మార్పుల మాదిరిగానే, చేనేత రంగంలోనూ మార్పులు రావాల్సిన అవసరం ఉందన్నారు.



## రాణాను భారత్‌కు అప్పగించనున్న యుఎస్

**వాషింగ్టన్, మే 18:** వచ్చే నెలలో భారత ప్రధాని నరేంద్రమోడీ అమెరికాలో పర్యటిం చనున్న నేపథ్యంలో ఉగ్రవాదం కట్టడికి ఇరుదేశాల మధ్య కీలక అడుగుపడింది. 26/11 ముంబై దాడుల్లో కీలక నిందితుల్లో ఒకడైన తహవూర్ రాణాను అప్పగించాలని భారత్ చేసిన అభ్యర్థనకు ఆమోదం లభించింది. ఈ మేరకు అమెరికాలోని కాలిఫోర్నియా జిల్లా కోర్టు తీర్పునిచ్చింది. భారత్-అమెరికా మధ్య ఉన్న నేరస్థుల అప్పగింత ఒప్పందానికి అనుగుణంగా కోర్టు ఈ ఆదేశాలిచ్చింది. పాకిస్థాన్ మూలాలున్న తహవూర్ రాణా 2008లో జరిగిన ముంబై దాడులకు ఆర్థిక సాయం చేశాడన్న ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. 26/11 ముంబై దాడుల్లో అతడి పాత్రపై ఎన్ఐఎ దర్యాప్తు చేస్తోంది. దీనిలో భాగంగా అతడిని అప్పగించాలని భారత్ కోరడంతో ప్రస్తుతం రాణా అమెరికా పోలీసుల అదుపులో ఉన్నాడు. ఉగ్రమూకలకు సాయం చేశాడన్న ఆరోపణల కింద గతంలో షికాగో కోర్టు 14 సంవత్సరాలు జైలు శిక్ష కూడా విధించింది. 2008 నవంబరు 26న దేశ ఆర్థిక రాజధాని ముంబైలో ఉగ్రమూకలు జరిపిన భీకర దాడిలో దాదాపు 166 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే. ఈ కేసులో ప్రస్తుతం ప్రధాన నిందితుడిగా ఉన్న డేవిడ్ హెడ్లీకి తహవూర్ అత్యంత సన్నిహితుడు. అలాగే దాడులకు ముందు ముంబైలో తుది రెక్కీ నిర్వహించింది కూడా తహవూరేనని విచారణలో భాగంగా హెడ్లీ గతంలోనే వెల్లడించాడు. ఇదిలా ఉండగా, జూన్ 22న ప్రధాని అమెరికాలో పర్యటించనున్నారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ప్రథమ మహిళ జిల్ బైడెన్‌లు ప్రధాని మోడీ కోసం స్టేట్ డిన్నర్‌ను ఏర్పాటు చేయనున్నారు.

## రేపు ఇసెట్ పరీక్ష

### 23,263 మంది దరఖాస్తు

**హైదరాబాద్, మే 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంజనీరింగ్ కోర్సుల్లో ద్వితీయ సంవత్స రంలో ప్రవేశాల కోసం నిర్వహించే ఈసెట్-2023 పరీక్షను రేపు(శనివారం) నిర్వహించ నున్నారు. పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా 23,263 మంది దరఖాస్తు చేసుకున్నారని ఈసెట్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసెట్-2023 పరీక్ష కోసం రెండు తెలుగు రాష్ట్రాల్లో 91 కేంద్రాలను ఏర్పాటు చేశారు. హైదరాబాద్ రీజియన్‌లో 40, తెలంగాణ జిల్లాల్లో 44, ఆంధ్రప్రదేశ్‌లో 7 కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. పరీక్ష కేంద్రంలోనికి గంటన్నర ముందు నుంచే అనుమతించనున్నట్టు చెప్పారు. పరీక్షకు నిమిషం ఆలస్యం అయినా ఈనుమతించబోమని స్పష్టం చేశారు.

## ఖమ్మంలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుపై హైకోర్టు స్టే

### శ్రీకృష్ణుడి గెటప్‌పై వివాదం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 18:** ఖమ్మంలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పా టుపై హైకోర్టు స్టే విధించింది. తదుపరి ఉత్తర్వులు వచ్చేంత వరకు విగ్రహాన్ని ఏర్పాటు చేయకూడదు అంటూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఖమ్మంలో శ్రీకృష్ణుడి రూపంలో ఎన్టీఆర్ విగ్రహం రూపొందడంపై శ్రీకృష్ణ జాక్, ఆదిబట్ల కళా పీఠం, భారతీయ యాదవ సంఘాలు అభ్యంతరం వ్యక్తంచేస్తూ హైకోర్టులో 14 పిటిషన్స్ దాఖలు చేశాయి. ఈ పిటిషన్లను విచారణకు స్వీకరించిన హైకోర్టు విగ్రహం ఏర్పాటుపై స్టే విధించింది. ఖమ్మం నగరంలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు వివాదాస్పదమైంది. ఎన్టీఆర్ శతజయంతి వేడుకల్లో భాగంగా లకారం ట్యాంక్ బండ్ వద్ద 54 అడుగుల ఎత్తయిన ఎన్టీఆర్ విగ్రహాన్ని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఏర్పాటు చేయాలనుకున్నారు. మొత్తం రూ.4కోట్లతో విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని భావించారు. మే 28న ఎన్టీఆర్ జయంతి సందర్భంగా విగ్రహాన్ని ఆవిష్కరించాలనుకున్నారు. అయితే ఈ విగ్రహం శ్రీకృష్ణుడి గెటప్‌లో ఉండటం వివా దానికి కారణమవుతోంది. ఎన్టీఆర్ విగ్రహాన్ని శ్రీకృష్ణుడి గెటప్‌లో ఏర్పాటు చేయడాన్ని యాదవ సంఘాలు తప్పు బడుతున్నాయి. ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు తాము వ్యతిరేకం కాదని, అయితే శ్రీకృష్ణుడి గెటప్‌లో మాత్రం వద్దని సూచిస్తున్నాయి.



ఎన్టీఆర్ జయంతి, ఎన్టీఆర్ వర్ధంతి టైంలో శ్రీకృష్ణుడికి నివాళు లర్పించడం ఆ దేవుడిని అపవిత్రం చేయడమే నంటు న్నాయి. ఎన్టీఆర్ వేసిన ఇతర ఏ గెటప్‌లో అయినా విగ్రహాన్ని పెట్టు కోవచ్చని చెబుతున్నాయి. కానీ, శ్రీకృష్ణుడి వేషధారణలో మాత్రం వద్దని అంటున్నాయి. శ్రీకృష్ణుడు రూపంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహా ఆవిష్కరణకు వ్యతిరేకంగా సినీనటి కరాటే కళ్యాణి పోరాటం చేస్తున్నారు. ఆమె యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షురాలిగా ఉండటంతో విగ్రహం ఏర్పాటును వ్యతిరేకిస్తున్నారు. కరాటే కళ్యాణి పోరాటంపై మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ సీరియస్ అయ్యింది. 'మా' అధ్యక్షుడు మంచు విష్ణు ఆమెకు నోటీసులు కూడా జారీ చేశారు.

## రాష్ట్ర హైకోర్టులో స్వల్పఅగ్నిప్రమాదం

**హైదరాబాద్ (చార్మినార్), మే 18, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర హైకోర్టులో అగ్ని ప్రమాదం జరిగిన సంఘటన గురువారం సాయంత్రం చార్మినార్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. చార్మినార్ ఎసిపి రుద్ర భాస్కర్ కథనం ప్రకారం.....గురువారం సాయంత్రం హైకోర్టు ఉద్యోగులు,సిబ్బంది విధులు ముగించుకుని కార్యాలయానికి తాళాలు వేసి ఇంటికి వెళ్లి పోయారు. రాత్రి సమయంలో షార్ట్ సర్క్యూట్ వల్ల హైకోర్టు భవనంలోని రెండవ అంతస్థులో స్వల్ప అగ్ని ప్రమాదం జరగటంతో హైకోర్టు సెక్యూరిటీ సిబ్బంది అగ్నిమాపక శాఖ అధికారులుకు ఈ విషయాన్ని తెలియజేశారు.

సంఘటనా స్థలానికి చేరుకున్న అగ్ని మాపక సిబ్బంది భవనంలోని రెండవ అంతస్తులో చెల రేగిన మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.ఈ అగ్ని ప్రమాదంలో ఒక సిస్టంతో పాటు కొన్ని ఫైళ్లు కాలి పోయాయి.కాగా స్వల్ప అగ్ని ప్రమాదం జరగటంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.చార్మినార్ ఎసిపి రుద్ర భాస్కర్,ఇన్‌స్పెక్టర్ గురునాయుడు సంఘటన స్థలానికి చేరుకుని అగ్ని ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు.ఈ కేసును చార్మినార్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## వైఎస్ షర్మిలపై బంజారాహిల్స్ పిఎస్‌లో కేసు నమోదు

**హైదరాబాద్, మే 18, ప్రభాతవార్త:** వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైస్ షర్మిలపై బంజారాహిల్స్ పిఎస్‌లో కేసు నమోదైంది. టిఎస్‌పిఎస్సీ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంలో నిర్వహించిన ప్రెస్‌మీట్, సోషల్ మీడియాలో సిఎం కెసిఆర్, బిఆర్ఎస్‌ను ఆమె దూషించారంటూ..ఆ పార్టీ నేత నరేందర్‌యాదవ్ ఈ నెల 16న పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన బంజారాహిల్స్ పోలీసులు.. షర్మిలపై 505(2), 504 సెక్షన్ల కింద కేసునమోదు చేశారు.

## 50 శాతం తగ్గిన ఎల్ఐసి న్యూబిజినెస్

**హైదరాబాద్, మే 18, ప్రభాతవార్త:** జీవిత బీమా సంస్థ ఎల్ఐసీ ఆఫ్ ఇండియా న్యూ బిజినెస్ 50 శాతానికి తగ్గింది. ఏప్రిల్ 2023లో అంతకు ముందు ఏడాది అదే నెలతో న్యూ బిజినెస్ ప్రీమియంను పోలిస్తే 50.41 శాతం తగ్గిపోయి 5,810.10 కోట్ల రూపాయలకు చేరింది. గ్రూప్ సింగిల్ ప్రీమియం భారీగా తగ్గిపోవడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. అంతకు ముందు ఏడాది ఏప్రిల్‌తో పోలిస్తే ఈ ఏడాది ఏప్రిల్ నెలలో మొత్తం జీవిత బీమా రంగం పొందిన న్యూ బిజినెస్ ప్రీమియం 30 శాతం తగ్గిపోయింది. అయితే ఇదే సమయంలో ప్రైవేటు రంగంలోని జీవిత బీమా కంపెనీలు మాత్రం 8.5 శాతం గ్రోత్ రేటును రికార్డు చేయడం విశేషం. 2023-24 కేంద్ర వార్షిక బడ్జెట్‌లో 5 లక్షల రూపాయలకు మించిన ఇన్స్యూరెన్స్ ప్రీమియంపై పన్ను విధించే నిర్ణయం తీసుకోవడం జీవిత బీమా రంగంపై పెద్ద ఎత్తున ప్రభావం చూపిస్తోందని బీమా రంగ పరిశీలకులు భావిస్తున్నారు.

## కేరళ స్టోరీ నిషేధంపై స్టే ఇచ్చిన సుప్రీం

### థియేటర్ల వద్ద భద్రత పెంచాలని తమిళనాడుకు ఆదేశం

**న్యూఢిల్లీ, మే 18:** ది కేరళ స్టోరీ ప్రదర్శనపై పశ్చిమబెంగాల్ ప్రభుత్వం విధించినిషేధంపై సుప్రీంకోర్టు గురువారం స్టే ఇచ్చింది. అలాగే చిత్రం ప్రదర్శిస్తున్న సినిమా థియేటర్లవద్ద పూర్తిభద్రత ఏర్పాటు చేయాలని రాష్ట్రంలోని థియేటర్లు ప్రేక్షకులకుసైతం భద్రత కల్పించాలని తమిళనాడు ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఆదేశించింది.జస్టిస్ చంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహ, జస్టిస్ జెబీ పార్ధీవాలాతో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలు ఇచ్చింది. తదుపరి విచారణను జులైకు వాయిదా వేసింది. ఈకేసులో పశ్చిమబెంగాల్ నిషేధం, తమిళనాడులో ఆరోపించిన షాడో నిషేధానికి వ్యతిరేకంగా చిత్రనిర్మాత దాఖలుచేసిన పిటిషన్ ఉంది. సినిమా ప్రదర్శనపై స్టే ఇవ్వడానికి కేరళ హైకోర్టు నిరాకరించడాన్ని సవాల్‌చేస్తూ దాఖలుచేసిన పిటిషన్లు కూడా ఉన్నాయి.




కేరళకు చెందిన 32వేల మంది మహిళలను మోసపూరితంగా ఇస్లాంలోకి మార్చారని,ఐఎస్ఐఎస్‌లో చేర్చుకున్నారని, సినిమాచేసిన వాదనను ధర్మాసనం ప్రశ్నించింది. చిత్రనిర్మాత తరపున వాదించిన న్యాయవాది వివరణ ఇస్తూ మార్పిడుల సంఖ్య 32వేలు అని స్పష్టంగా చెప్పేడేటా తమవద్దలేదని అంగీకరించారు. బెంగాల్‌ప్రభుత్వం అఫిడవిట్‌పైనా వాదోపవాదనలు జరిగాయి. థియేటర్లలో సినిమాచూసిన ప్రజలు ముస్లింలకు వ్యతిరేకంగా మతపరమైన ప్రకటనలుచేస్తున్నారని తేలిందని ప్రభుత్వం చెప్పింది. ఇంటెలిజెన్స్ నివేదికలతోనే నిషేధం నిర్ణయం తీసుకున్నట్లు వాదించింది.

## సిఎమ్మార్ కింద మిల్లర్లకు 50 లక్షల టన్నుల ధాన్యమే

**హైదరాబాద్, మే 18, ప్రభాతవార్త :** ప్రస్తుత యాసంగి సీజనులో కొనుగోలు చేసిన ధాన్యంలో మిల్లర్ల కోటాను తగ్గించాలని తెలంగాణ సర్కార్ నిర్ణయించింది. ఇందులో భాగంగా యాసంగి సీజనులో రైస్ మిల్లలర్లకు 50 లక్షల టన్నులే ఇవ్వనుంది. రాష్ట్రంలో యాసంగి సీజనులో 56.45 లక్షల ఎకరాల్లో వరి పంటను రైతులు సాగు చేశారు. తద్వారా 1.40 కోట్ల టన్నుల మేర ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా. ఇందులో ఆహార అవసరాలు, మిల్లర్లు, వ్యాపారులు చేస్తున్న కొనుగోళ్లు, రైతులు నిల్వల, ఇతర రాష్ట్రాల్లో అమ్ముకున్న ధాన్యం దాదాపు 51 లక్షల టన్నుల మేర ఉంటుందని అధికారులు లెక్కలు వేశారు. ఇది పోను ఇక మిగిలిన 90 లక్షల టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. కాగా తెలంగాణలో మొత్తం 3,100 రైస్ మిల్లులు ఉండగా, వీరిలో అక్రమాలకు పాల్పడిన, డిఫాల్డర్లు అయిన రైస్ మిల్లులు దాదాపు 300 వరకూ ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో ఈ యాసంగిలో లెవీ కింద కేంద్రానికి ఇచ్చే బియ్యాన్ని మిల్లింగ్ చేసేందుకు ఈ 300 రైస్ మిల్లులను పక్కన పెట్టాలని నిర్ణయించారు. వీటికి ధాన్యం కేటాయించకూడదని పట్టుదలతో ఉన్నారు. మిగిలిన 2,800 రైస్ మిల్లులకు కూడా గతంలో ఇచ్చినట్లుగా ఇబ్బడిముబ్బడిగా కాకుండా మిల్లింగ్ సామర్థ్యానికి అనుగుణంగానే ధాన్యం కేటాయించనున్నారు. ఈ లెక్కన పభుత్వం సేకరించే 90 లక్షల టన్నుల ధాన్యంలో 50 లక్షల టన్నులను మిల్లర్లకు కేటాయించనున్నారు.

## 25 క్వింటాళ్లే కొంటాం

### మొక్కజొన్న కొనుగోళ్లకు కండిషన్

### 50 లక్షల క్వింటాలపై అయోమయం

### ఆందోళనలో రైతాంగం

**హైదరాబాద్, మే 18, ప్రభాతవార్త :** అమ్మబోతే అడవి, కొనబోతే కొరివిలా తయారయింది మొక్కజొన్న రైతుల పరిస్థితి. అకాల వర్షాల ద్బెబకు తట్టుకుని అధిక దిగుబడులే సాధించమే రైతులకు శాపమవుతోంది. కొనుగోలు కేంద్రాల వద్ద మొక్కజొన్న పంటను అమ్ముకునేందుకు రోజుల తరబడి ఎదురు చూడాల్సి పరిస్థితితో కొట్టుమిట్టాడుతున్న రైతులకు అధికారుల నిబంధనలు పెద్ద సమస్యను తెచ్చిపెడుతున్నాయి. మొక్కజొన్నను కొనుగోలు చేసేందుకు అధికారులు పెడుతున్న నిబంధనలతో రైతులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఎంత పండించినా 25 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామని అధికారులు నిబంధనలు పెడుతుండటంతో మిగిలిన మొక్కజొన్నను ఏం చేయాలనేదానిపై రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రైవేటు వ్యాపారులకు అమ్మితే ఇష్టానుసారంగా ధరలు పెట్టి రైతులను దోపిడీ చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే నిబంధనల పేరుతో వేధింపులకు గురిచేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

మరోపక్క కొనుగోలు కేంద్రాలు ప్రారంభమై రోజులు గడుస్తున్నా వాటి నిర్వహణ లోపాలు మాత్రం కొట్టొచ్చినట్టు కనిప్పిస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఈ సీజనులో 6,48,446 ఎకరాల్లో రైతులు మొక్కజొన్నను సాగు చేశారు. ఇది గత ఏడాది కంటే దాదాపు లక్ష ఎకరాలు ఎక్కువ. గత ఏడాది యాసంగి సీజనులో 5,49,334 ఎకరాల్లో సాగైంది. ఎకరానికి దాదాపు 40 క్వింటాళ్లకు పైగా రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్ల క్వింటాళ్ల మేర మొక్కజొన్న దిగుబడి వచ్చింది. అయితే అధికారులు పెడుతున్న నిబంధనల ప్రకారం దాదాపు 50 లక్షల క్వింటాళ్ల మొక్కజొన్న రైతుల వద్ద మిగిలిపోనుంది. దీంతో మిగిలిన మొక్కజొన్న పరిస్థితి ఏమి చేయాలనే దానిపై వారిలో అయోమయం నెలకొంది. రాష్ట్రంలోనే అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 90,709 ఎకరాల్లో మొక్కజొన్నను సాగైంది. అలాగే నిర్మల్ జిల్లాలో 86,393 ఎకరాలు, వరంగల్ రూరల్ జిల్లాలో 80,933 ఎకరాలు, వరంగల్ అర్బన్ జల్లాలో 45,220 ఎకరాలు, మహబూబాబాద్ జిల్లాలో 44,751 ఎకరాలు,

గద్వాల్ జిల్లాలో 32,504 ఎకరాలు, కామారెడ్డి జిల్లాలో 34,581 ఎకరాలో మొక్కజొన్నను అధికంగా రైతులు సాగు చేశారు. ఇక హన్మకొండ జిల్లా పరకాల డివిజన్ వ్యాప్తంగా ఎక్కువ మొత్తంలో మొక్కజొన్న పంటను సాగు చేశారు. అకాల వర్షాల దెబ్బకు పోను మిగిలిన పంట దిగుబడి కొంత ఆశాజనకంగా ఉన్నప్పటికీ అమ్ముకోవాలంటే 26 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామని కొనుగోలు కేంద్రాల్లో నిర్వహకులు తేల్చిచెబుతున్నారని రైతులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

మిగిలిన పంటకు తమకు సంబంధం లేదని, ప్రభుత్వం నుండి మాకు 26 క్వింటాళ్లు కొనుగోలు చేయాలని ఆదేశాలు వచ్చాయని చెప్పడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఎన్నికల బదలీలు షురూ

### ప్రభుత్వ శాఖల్లో మొదలైన కసరత్తు

### జిల్లా యంత్రాంగంలో హడావిడీ

**హైదరాబాద్, మే 18, ప్రభాతవార్త :** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో జిల్లాల్లోని ప్రభుత్వ శాఖల్లో బదిలీల ప్రక్రియ ప్రారంభమైంది. ముఖ్యంగా రెవెన్యూ, పోలీస్, మండల పరిషత్ అధికారుల బదిలీలపై కసరత్తు జరుగుతోంది. ఆయా శాఖలకు సంబంధించి అదనపు కలెక్టర్లు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దార్‌లు, ఎంపిడీవోల తోపాటు, ఎన్నికల సంబంధిత విధులు నిర్వర్తించే ఇతర శాఖల అధికారులు బదిలీలపై ఎన్నికల కమిషన్ సైతం దృష్టిసారించింది.

ముఖ్యంగా జిల్లాల్లో మూడు సంవత్సరాలకు పైగా విధులు నిర్వహిస్తున్న వారితో పాటు, జిల్లాలకు చెందిన స్థానిక అధికారుల అధికారుల జాబితాలు సిద్ధమవుతున్నాయి. సాధారణ ఎన్నికల నేపథ్యంలో మూడు సంవత్సరాలు జిలాల్లో పనిచేసి ఉండకూడదనే నిబంధనలు ఉన్నాయి. పోలీస్ శాఖలో సబ్ ఇన్‌స్ఫెక్టర్లు, ఇన్‌స్పెక్టర్లు, డీఎస్పీలు, ఏఎస్‌పీలలో మూడు సంవత్సరాల పాటు పనిచేసిన వారికి స్థాన చలనం తప్పనిరి కానుంది. అయితే వీరిని అసెంబ్లీ నియోజకవర్గం వెలుపలకి కాని, ఇతర జిల్లాలకు కాని బదిలీ చేసే అవకాశాలు ఉన్నట్లు అధికారవర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇందుకు అనుగుణంగా జిల్లా కలెక్టరు కార్యాలయం నుండి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఆయా శాఖల అధికారుల ప్రాధమిక సమాచారాన్ని సేకరించింది. వీరందరికీ మూడు నాలుగు నెలల్లో బదిలీలు చేసే అవకాశం ఉన్నట్లు తెలియవచ్చింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గాల్లో రిటర్నింగ్ అధికారులకు సంబంధించిన జాబితాలను పరిశీలిస్తుండటంతో పాటు, ప్రస్తుతం వారు ఎక్కడ పనిచేస్తున్నారనే వివరాలను క్రోడీకరిస్తున్నారు. అదేవిధంగా జిల్లాల్లో ప్రస్తుతం పనిచేస్తున్న అధికారుల్లో రిటర్నింగ్ అధికారులగా వ్యవహారించే అర్హతలు ఉన్న ఉద్యోగుల వివరాలను సైతం సేకరించే పనిలో నిమగ్నమయ్యారు.

## ఎడ్‌సెట్-2023కు 86 శాతం హాజరు

### మూడు సెషన్స్‌లో కొనసాగిన పరీక్ష

### 3 వారాల్లో ఫలితాలు



**హైదరాబాద్, మే 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని బీఈడీ కోర్సులో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్‌సెట్-2023 పరీక్షను గురువారం రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రశాంతంగా ముగిసింది. పరీక్షకు 86.60 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. 3 వారాల్లో ఫలితాలను విడుదల చేయడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఎడ్‌సెట్-2023కి 31,725 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 27,495 మంది పరీక్షకు హాజరయ్యారు. నల్గొండలోని మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం ఎడ్‌సెట్ పరీక్షను నిర్వహించింది. పరీక్ష నిర్వహణ సందర్భంగా గురువారం ఉదయం సెషన్‌లో పరీక్ష జరుగుతున్న తీరును తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, ఎంజీయూ వీసీ ప్రొఫెసర్ సీహెచ్ గోపాల్‌రెడ్డి, ఎడ్‌సెట్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ రామకృష్ణ, కో కన్వీనర్ డాక్టర్ శంకర్ తదితరులు పరిశీలించారు. ఎడ్ సెట్ పరీక్ష కోసం తెలంగాణ, ఏపీలో 49 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కర్నూల్, విజయవాడలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు అధికారులు తెలిపారు. గురువారం జరిగిన పరీక్షలో ..మొదటి సెషన్‌ను ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించగా.. పరీక్షకు 10,562 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 8991 మంది పరీక్షకు హాజరయ్యారు. రెండో సెషన్‌ను మధ్యాహ్నం 12.30 గంటల నుంచి 2.30 గంటల వరకు నిర్వహించగా.. పరీక్షకు 10,58 మంది దరఖాస్తు చేసుకుంటే.. వారిలో 9169 మంది హాజరయ్యారు. ఇక మూడో సెషన్‌ను సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు నిర్వహించగా.. 10,580 మంది పరీక్షకు దరఖాస్తు చేసుకోగా.. వారిలో 9335 మంది హాజరయ్యారు. మొత్తంగా 31,725 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా.. వారిలో 27,495 మంది పరీక్షకు హాజరయ్యారు.

## 28న కొత్త పార్లమెంటుభవనం ప్రారంభం: లోక్‌సభ స్పీకర్

**న్యూఢిల్లీ, మే 18:** దేశ రాజధాని నగరంలో సెంట్రల్‌విస్టాప్రాజెక్టులోభాగంగా చేపట్టిన నూతన పార్లమెంటు భవనం ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారయింది. ఈనెల 28వ తేదీ ప్రనధాని నరేంద్రమోడీ చేతులమీదుగా ఈ అద్భుత కట్టం ప్రారంబించనున్నట్లు లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా గురువారం వెల్లడించారు. లోక్‌సభ, రాజ్యసభల్లోనూ మార్షల్స్‌కు ప్రత్యేకడ్రెస్‌కోడ్‌ను కూడా నిర్ణయించామని తెలిపారు. ఈ నెల చివరివారంలో పార్లమెంటుభవనం ప్రధాని మోడీ ప్రారంభించనున్నట్లు ఇప్పటికే ప్రచారం జరిగింది. తొమ్మిదేళ్లపాలన పూర్తిచేసుకుంటున్న దృష్ట్యా కొత్తపార్లమెంటుభవనం ప్రారంబిస్తారన్న ఊహాగానాలు పెరిగాయి.2014 మే 26వ తేదీ భారత ప్రధానిగా నరేంద్రమోడీ తొలిసారి బాధ్యతలుచేపట్టగా 2019 మే 30వ తేద ఈరెండోసారి ప్రమాణస్వీకారంచేసారు. యాదృచ్ఛికంగా ఈ రెండుతేదీలు కూడా మేనెలలోనే జరిగాయి. పార్లమెంటు పదవీకాలం ముగిసే గడువును పరిగణనలోనికి తీసుకుని ఆనాడు ఎన్నికలు నిర్వహించారు. ఇపుడు పార్లమెంటు భవనం కూడా అదేనెలలోప్రారంభోత్సవానికి రావడం విశేషంగా అధికార బిజెపి నేతలు పేర్కొంటున్నారు.

**శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానం**
యం.జి.రోడ్, కొత్తగూడెం పట్టణం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

**టెండరు-కం-బహిరంగ వేలం ప్రకటన**

Rc.No.SSVSD/10/2022 తేది: 18.05.2023

ఈ దిగువ తెలిపిన వాటికి టెండరు-కం-బహిరంగ వేలం పాటలు ఈ క్రింద షెడ్యూల్ నందు పేర్కొనిన విధముగా నిర్వహించబడును. బహిరంగ వేలం పాటలలో పాల్గొనదలచినవారు ధరావత్తు సొమ్ము చెల్లించి వేలం పాటలలో పాల్గొనవలెను. 4 షాపులు కిరాయికి ఇచ్చిటకు గాను మరియు 35 అంశాల పనులకు గాను తేది: 24.05.2023 బుధవారం రోజున ఉ.10.00 గంటల నుండి దేవస్థాన ఆవరణ యందు బహిరంగ వేలములు ఒక్కొక్కదానికి వేరువేరుగా నిర్వహించబడును. పూర్తి వివరములకు దేవస్థాన టికెట్ బుకింగ్ కౌంటర్ నందు గానీ, సెల్ నెం.9398898408, 9959240540 లను గానీ సంప్రదించగలరు. క్ర.సం.1: షెడ్యూలు వివరములు: షాప్ నెం.5,6,9,15 (4 షాపులు), డిపాజిట్: రూ.30,000/- షాపు ఒక్కంటికి, పాట కాలపరిమితి: తేది: 01.06.2023 నుండి 31.05.2023 వరకు (3 సం.లు). క్ర.సం.2): 1) కిరాణం కొనుగోలు, 2) పూలదండల కొనుగోలు, 3) కరెంటు సామాగ్రి కొనుగోలు, 4) ప్లంబింగ్ సామాగ్రి కొనుగోలు, 5) స్టేషనరీ కొనుగోలు, 6) వస్త్రాల కొనుగోలు, 7) రంగుల కొనుగోలు, 8) పాంప్లేట్ ప్రింటింగ్, 9) బుక్స్ ప్రింటింగ్, 10) ఫ్లెక్స్ ప్రింటింగ్, 11) లైటింగ్ డెకరేషన్ ఏర్పాట్లు, 12) సౌండ్ సిస్టమ్ ఏర్పాట్లు 13) జనరేటర్ ఏర్పాట్లు, 14) కళ్యాణమండపం డెకరేషన్ ఏర్పాట్లు, 15) కార్పెట్స్ ఏర్పాట్లు, 16) పెండాల్స్ ఏర్పాట్లు 17) కుర్చీల ఏర్పాట్లు, 18) టెంట్ సామాగ్రి ఏర్పాట్లు, 19) బాణాసంచా ఏర్పాట్లు, 20) సన్నాయిమేళం ఏర్పాట్లు, 21) బ్యాండ్ మేళం ఏర్పాట్లు, 22) కోలాట బృందం ఏర్పాట్లు, 23) రంగులు వేయుటకు లేబర్ ఛార్జీలు, 24) అదనపు అర్చకుల సంభావనలు, 25) వంటస్వాముల సంభావనలు, 26) సిసి కెమెరాల కొనుగోలు, 27) సిసి టీవీ కొనుగోలు, 28) ప్రింటర్ కొనుగోలు, 29) స్కానర్ కొనుగోలు, 30) ఇన్వర్టర్స్ కొనుగోలు, 31) ఏసిల కొనుగోలు, 32) మైక్ సెట్ కొనుగోలు, 33) సౌండ్ బాక్సుల కొనుగోలు, 34) మౌత్‌ల కొనుగోలు, 35) ఎలక్ట్రిక్ డ్రమ్ కొనుగోలు. ఈ 35 అంశాలను 1 సంవత్సర కాలపరిమితికి సీల్డు టెండర్లు కోరుచున్నాము. ఒక్కో టెండరు షెడ్యూలును దేవస్థాన టిక్కెట్ కౌంటర్ నందు తేది: 23.05.2023న రూ.200/-లు చెల్లించి పొందగలరు.

సం/- కార్యనిర్వహణాధికారి, అర్చకులు మరియు సిబ్బంది
శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామి దేవస్థానం, దేవాదాయ ధర్మాదాయ శాఖ, యం.జి.రోడ్, కొత్తగూడెం టౌన్ & మం
DIPR.No.1876-PP/CL/Advt/1/2023-24, తేది: 18.05.2023 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

వార్త

మంచి పనిని మించిన పూజలేదు.
మానవతను మించిన మతం లేదు.

-అంబేద్కర్

# ఆపన్నులను ఆదుకోవాలి!

వర్షంలో తలకడుక్కుందామని వెళ్లితే వడగండ్లు పడ్డట్లుగా ఉంది రైతుల పరిస్థితి. అకాల వర్షాలతో రైతులు పడుతున్న బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. ఈదురుగాలులతో కూడిన వడగండ్ల అకాల వర్షాలను చూస్తే ప్రకృతి రైతులపై పగబట్టిందా? లేక పిచ్చిబట్టిందా? అన్నట్లుగా ఉంది. దేశవ్యాప్తంగా వ్యవసాయరంగంలో ఇదే పరిస్థితి కొనసాగుతున్నా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో విపత్కర పరిస్థితులు మరింతగా అలముకుంటున్నాయి. గడచిన రెండు,మూడు నెలలుగా కురుస్తున్న అకాల వర్షాలతో లక్షలాది ఎకరాల్లోని అనేక పంటలు ధ్వంసమయ్యాయి. చేతికి అందివస్తుందనుకుంటున్న మొక్కజొన్న,వరి లాంటి పంటలు నీటిపాలయ్యాయి. ఈ వడగండ్ల వర్షాలు రైతుల నెత్తిన పిడుగుపాటుగా పరిణమించాయి. ఉద్యావన పంటల రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. యేడాది పాటు కష్టపడి పెట్టుబడంతా పెట్టి ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చుకొని సాగు చేసిన మామిడి పంట ఈ వడగండ్లవానతో తుడిచిపెట్టుకుపోయింది. ఇక పత్తి, మిర్చి, కూరగాయలు తదితర పంటలన్నీ నీటిపాలై రైతు లకు కష్టాలే మిగిల్చాయి. కోతలు కోసి కళ్లాల్లో ఆరబెట్టిన ధాన్యం వర్షాలకు తడిచిపోయింది. చివరకు మార్కెట్‌కు తెచ్చిన ధాన్యం కూడా నీటిపాలైందంటే ఎవరిని నిందించాలి.? రైతుల సంక్షేమమే తమ ధ్యేయమని పదేపదే వేదికలెక్కి చెప్పుకునే పాలకులు మార్కెట్‌కు తెచ్చిన ధాన్యానికి కూడా రక్షణ కల్పించలేకపోవడం అత్యంత దురదృష్టకరం. ఎంతోకష్టపడి పండించిన ధాన్యం మార్కెట్ యార్డులకు తెచ్చిన తర్వాత నీటిపాలైందంటే ఏమనుకోవాలి?ధాన్యాన్ని వర్షం నుండి కాపాడాల్సిన బాధ్యత పాలకులపై లేదా? రైతులు మార్కెట్లో తమ ధాన్యాన్ని అమ్ముకున్నందుకు వివిధ పన్నుల రూపేణ చెల్లించిన డబ్బు వారికి కనీస వసతులు కల్పించడానికి వెచ్చించి ఉంటే ఈ పరిస్థితులు దాపురించేవి కాదు. ఆ నిధులు వెచ్చిస్తున్న తీరు చూస్తే ఆవేదన కలుగుతుంది. మార్కెట్ యార్డ్ నిర్వహణ ఒక మాయాజాలంగా మారింది. వ్యవసాయరంగంలో లోటుపాట్లు కష్టనష్టాలు తెలిసిన రైతుల ప్రతినిధులను పాలకమండళ్లలో నియమిస్తే కొంతలో కొంత రైతులకు మేలు జరిగేది. కానీ ఏనాడో ఎన్నికలకు స్వస్తి పలికారు. తమ తోకలుగానో, బాకాలుగానో ఉంటూ ఎన్నికల్లో పోటీచేయలేనివారిని , ప్రజలతో తిరస్కరించబడిన వారిని ఆ పాలకమండళ్లలో నియమిస్తున్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే మార్కెట్ కమిటీలు రాజకీయ పునరావాస కేంద్రాలుగా మారిపోయాయి. కోట్లాది రూపాయల ఆదాయం వస్తున్నా వందలాది కోట్లరూపాయలు నిల్వఉన్నా రైతుల సమస్యలను పరిష్కరించేవైపు వెచ్చించలేకపోతున్నారు. పాలకమండళ్లకు ఎయిర్‌కండిషన్ రూమ్‌లు,వాహనాల కొనుగోలులో ఉన్న శ్రద్ధ రైతులకు కనీస వసతులు కల్పించడంలో చూపడం లేదు. మార్కెట్‌ను రైతులను వదిలేసి తమకు అన్నివిధాలుగా లాభసాటిగా ఉండే రోడ్లకో, మరే ఇతర పనులకో నిధులు వెచ్చిస్తున్నారు. ఇదేదో ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చిందికాదు. దశాబ్దాల తరబడి కొనసాగుతున్నది. చాలా ప్రాంతాల్లో మార్కెట్ కమిటీలు రైతుల సంక్షేమం కంటే దళారుల పక్షాన్నే పనిచేస్తున్నాయేమోననిపిస్తున్నది. పాలకులు క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిస్థితులను ఇప్పటికైనా అధ్యయనం చేయించాలి.ప్రకృతిపరంగా జరుగుతున్న నష్టాలను ఎలాగూ నియంత్రించలేరు.కనీసం తమ పరిధిలో చర్యలుతీసుకొని నష్టాలను తగ్గించేప్రయత్నంచేయాలి. మార్కెట్ యార్డుకు వచ్చిన రైతుల ఉత్పత్తులకు పూర్తి రక్షణ కల్పించాలి. ఒకసారి మార్కెట్ యార్డుకు రైతులు తమ పంటలను చేర్చితే వాటికి ఇబ్బందులు ఉండవనే నమ్మకం రైతుల్లో కల్పించాలి.ఇక కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల కోసం వెచ్చిస్తున్న కోట్లాది రూపాయలు ఏమేరకు వాస్తవంగా వారికి చేరుతున్నాయో ప్రత్యేకంగా చర్చించాల్సిన పనిలేదు.స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి వ్యవసాయరంగంపై వెచ్చించిన లక్షలాది కోట్ల రూపాయల్లో పదోవంతు నిజమైన రైతులకు చేరి వుంటే భారతదేశంలో వ్యవసాయరంగం పరిస్థితి ఇలావుండేది కాదు. దీనికితోడు పాలకులు తీసుకుంటున్న కొన్ని నిర్ణయాలు వ్యవసాయరంగానికి శాపంగా పరిణమిస్తున్నాయి. గ్రామీణ ఉపాధి పథకం వాస్తవంగా పనిలేని సమయాల్లో నిరుపేదలకు ఎంతో ఉపయోగపడుతున్న మాటవాస్తవమే కావొచ్చు. కానీ వ్యవసాయరంగంపై తీవ్రప్రభావం చూపింది, చూపుతున్నది. కూలీల సమస్యతో లక్షలాది ఎకరాలు బీడు భూములుగా మారిపోతున్నాయి. కేంద్ర పెద్దలు పెంచిన డీజిల్ ధరలు వ్యవసాయరంగంపై కోలుకోలేని దెబ్బతీస్తున్నది. సాగు విషయంలో కానీ, రవాణా విషయంలో కానీ రైతులపై మోయలేని భారంపడింది. ఇక తెలంగాణ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన ధరణిపోర్టల్ చట్టం రికార్డు పరంగా ఎంతో ఉపయోగకరంగా కన్పిస్తున్నా క్షేత్రస్థాయిలో రైతులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ఇప్పటికీ ఆ బాలారిష్టాల నుండి బయటపడడం లేదు.కొందరు సాంకేతిక సిబ్బంది, మరికొందరు అవినీతి అధికారుల చేతివాటానికి అదుపులేకుండాపోతున్నది. ఫలితంగా రైతులు కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు. ఇక ప్రకృతివైపరీత్యాలు చోటు చేసుకున్నప్పుడు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి పలువిమర్శలకు దారిస్తున్నది.పరిస్థితి కళ్లకుకట్టినట్లు కన్పిస్తున్నా కేంద్రం చేయూత నందించకపోవడం దురదృష్టకరం. రబీసీజన్ దాదాపు ముగిసిపోయింది. ఈనెల 25న రోహిణికార్తె ఆరంభంతో ఖరీఫ్‌సాగు ప్రారంభమవుతుంది.అందుకు రైతులకు పెట్టుబడి అవసరం. చేసినకష్టం నీటిపాలైంది. ఇప్పుడు మళ్లీ పెట్టుబడి పెట్టాలంటే వారి పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది.సర్వేలు,ఆయా కమిటీలు,సమీక్షలు, నివేదికలంటూ కాలయాపనకు ఇదితరుణం కాదు. ఆపదలో ఉన్న అన్నదాతలను ఆదుకోవాల్సిన సమయమిది. రైతుల్లో ఆత్మవిశ్వాసం దెబ్బతినడం సమాజానికి క్షేమం కాదు.

ప్రపంచాన్ని మార్చదలచినవాడు ముందుగా తనను తాను మార్చుకోవడం నేర్చుకోవాలి.



సోక్రటీస్

మార్పు అంటే ప్రపంచానికి గిట్టదు. కానీ మార్పువల్లనే అభివృద్ధికి అవకాశం కలుగుతుంది.



శామ్యూల్ బట్లర్

# అమెరికాతో దౌత్యసంబంధాలు మెరుగుపడేనా?

**ఇండియాను అమెరికా భాగస్వామిగా పరిగణిస్తుండడంతో అమెరికా ప్రైవేట్‌పెట్టుబడులు అధికమయ్యాయి. ఇండియాలో సాంకేతిక రంగంలో చొచ్చుకొచ్చి అమెరికా ఇండియాను శాసించే స్థాయికి చేరకూడదు. పరిస్థితులను బట్టి వాణిజ్యం చేయాలి. ఇండియా అమెరికా, రష్యా, చైనాల తరువాత నాలుగో దేశంగా సాంకేతిక, రక్షణ రంగంలోకి చేరుకుంది. ఏదిఏమైనా ఇండో అమెరికా ఆర్థిక సంబంధాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. తద్వారా భవిష్యత్‌లో ఇండియా తన నాలుగవ ఆర్థికదేశ హోదా నిలబెట్టుకొనుటకు ఇది మంచి అవకాశం.**

డాక్టర్ కె.ఆసయ్య, ఐఐఎస్

నేడు ప్రపంచ దేశాల మధ్య సంబంధాలు మానవ సంబంధాల తీరులో కొనసాగక కేవలం మెటీరియల్ లాభాల కోసమే జరుగుతున్నాయి. ద్వైపాక్షిక సంబంధాలకంటే బహుళ ప్రయోజనిత సంబంధాలుగా మారాయి. 2020 తరువాత విశ్వంలో అనేక పరిణామాలు చేసుకొని దేశాలను మానవాళిని ఇబ్బందుల్లోకి నెట్టివేస్తున్నాయి. 2020లో ప్రపంచ దేశాలను ప్రభావితం చేసిన వాటిలో ఎపిడమిక్-19 వలన మానవాళి బాగా నష్టపోయింది. పరిసరాలు,పర్యావరణంలో పలు మార్పులు చేసుకొన్నాయి. ఏకైక అగ్రరాజ్యమైన అమెరికా గతంలోవలె ప్రపంచ దేశాలకు ఇచ్చే డైరెక్షన్‌లో మార్పులు వచ్చాయి. ఆ మార్పులు ఇండియా-అమెరికా ఆర్థిక దౌత్యసంబంధాలలో విపరీతమైన మార్పులు చోటు చేసుకున్నాయి.కొవిడ్-19 ఎఫడిమిక్ అనంతరం రష్యా తన కమ్యూనిస్టు కాన్ఫడరేషన్ దేశాలను నియంత్రించుకొని ఒక గ్రూపుగా మెయింటెన్ చేయాలనే ప్రయత్నంలో రష్యా మాట ఉక్రెయిన్ వినకపోవడంతో రష్యా-ఉక్రెయిన్ పై యుద్ధం ప్రకటించింది. దానితో ఉక్రెయిన్ తరఫున పశ్చిమ దేశాలు, అమెరికాతోసహా మద్దతునిచ్చాయి. ఉక్రెయిన్ తరపున యుద్ధానికి మద్దతు నిచ్చాయి.నాటో దేశాలలో ఉక్రెయిన్ చేరాలని నిర్ణయించింది. ఈ అంశాలు ఇండియా-అమెరికా దౌత్యసంబంధాల మీద ప్రభావం చూపడమేకాక ఇండియా తటస్థ విధానాన్ని అవలంబించి అమెరికా హెచ్చరికలను ఖాతరు చేయకుండా వ్యవహరిస్తుంది. ఇందుకు కారణం ఇండియా గత 70 సంవత్సరాల నుండి రష్యాతో రక్షణ సామాగ్రి, రక్షణ ఉత్పత్తులు, పెట్రోలియం దిగుమతులు చేసుకొంటోంది. దానితో రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో అమెరికా ఉక్రెయిన్ తరపున మద్దతు నిస్తూ రష్యాపై అనేక ఆర్థిక, రక్షణ దిగుమతులపై ఆంక్షలు విధించి అన్ని దేశాలు రష్యాతో వాణిజ్యసంబంధాలను తెగతెంపులు చేసుకోవాలని సూచించింది. కాని ఇండియా అమెరికా ఆంక్షలు పాటించకుండా రష్యాతో రక్షణ ఉత్పత్తుల దిగుమతులు 92 శాతం ఆధారపడి ఉంది. అదేవిధంగా దిగుమతులను కొనసాగించుతూ అమెరికా హెచ్చరికలు పాటించడం లేదు. అదేవిధంగా ఇండియాపై చైనా సరిహద్దులలో దాడులు చేస్తే ఎవరు రక్షించుతారు? ఇండియా 1962లో ఉన్నట్లుగా లేదు. జవసత్వాలు కలిగి తనను తాను పరిరక్షించుకొనగలదు. ఇలాంటి ప్రతికూల వాతావరణంలో కూడాగత ఆర్థికసంవత్సరంలోభారత్‌కు అమెరికా అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా మారింది. ఇండియా,



అమెరికా దేశాల మధ్య ఆర్థిక బంధం పెరగడం ఇందుకు కారణం. అమెరికా ఇండియాకు ఎమ్‌ఎఫ్‌ఎన్ మోస్ట్ ఫవర్డ్ నేషన్ హోదాను ఇచ్చింది. అంతేగాక ఇండియాను చైనాను నియంత్రించే క్రమంలో వాడుకొంటుంది. వాణిజ్య మంత్రిత్వశాఖ విడుదల చేసిన లెక్కల ప్రకారం భారత్ అమెరికా ద్వైపాక్షిక వాణిజ్యం7.65శాతం వృద్ధితో 12,855 కోట్ల డాలర్లకు చేరింది.అమెరికా ఇండియాను పొటెన్షియల్ మార్కెట్‌గా ఎంచుకుంది. దానితో అమెరికాకు ఎగుమతులు 2.81శాతం పెరిగి 7,831 కోట్ల డాలర్లకు చేరుకోగా దిగుమతులు 16శాతం పెరిగి 5,024 కోట్ల డాలర్లకు చేరుకొంది.అదే సమయంలో చైనాతో ద్వైపాక్షిక వాణిజ్యం 1.5శాతం క్షీణించి 11,542 కోట్ల డాలర్లకు తగ్గడంతో చైనా రెండోస్థానానికి దిగజారింది. ఢిల్లీ, వాషింగ్టన్‌ల మధ్య ఆర్థికబంధం మరింత పటిష్టమయింది. రాబోయే సంవత్సరాలలో కూడా ఇదే వాణిజ్య స్థితి కొనసాగుతుందని భావిద్దాం. అదే రీతిలో ఇండియాతో వాణిజ్య సంబంధాలలో భారత భాగస్వామ్య దేశాలుగా మూడోస్థానంలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ సౌదీఅరేబియా నాలుగోస్థానంలో సింగపూర్ఐదవ స్థానాల్లో ఉన్నాయి. కానీ రాజకీయ దౌత్యపరంగా అమెరికా ఆధీనంలో మెలగక తటస్థ విధానాన్ని అవలంబించుటవలన తిరిగి పాకిస్థాన్ వైపు అమెరికా కన్నువేసి పాకిస్థాన్ రక్షణ సహాయానికి రెండు బిలియన్ డాలర్లను పునరుద్ధరించింది. మరోవైపు రష్యాతోనున్న రక్షణ ఉత్పత్తుల సంబంధాలను తగ్గించుకొంటుంది. అమెరికా ప్రైవేట్ కేపిటల్ ఇండియాకు అధికంగా చేరుతుంది. 1950 నుండి అమెరికా ఇండియా ప్రభుత్వరంగంలో పెట్టుబడులు పెట్టకుండా ప్రైవేట్ వాణిజ్యానికి ప్రాధాన్యత నిచ్చింది. దానితో ఇండియాలో పర్యావరణం, క్లైమేట్ మార్పుల రంగంలో పెట్టుబడులు పెట్టింది. ప్రభుత్వరంగంలో ఇండియా అమెరికా నుండి యురేనియాన్ని దిగుమతి చేసుకొని విద్యుత్ ఉత్పత్తిరంగంలో ఉపయోగించుకొంది. ఇండో అమెరికా వాణిజ్యం కమ్యూనికేషన్స్, కంప్యూటర్ రంగంలో పెరిగాయి. ఇండియన్స్ అమెరికాలోని సిలికాన్ వ్యాలిలో పెట్టుబడులు పెట్టి ఇండియాకు అమెరికా డాలర్లు చేర్చుటకు పలు విధాలుగా కృషి చేస్తున్నారు. స్పేస్ రంగంలో ఇండియా అమెరికాతో జతకలిసింది. దానితో ఇండియా స్పేస్‌రంగం కూడా ప్రైవేటీకరణతో ప్రైవేట్ వ్యక్తులు రాకెట్ లాంచింగ్ కేంద్రాలను మెయింటన్ చేస్తున్నారు. ఒకవైపు ఇండియాను అమెరికా భాగస్వామిగా పరిగణిస్తుండడంతో అమెరికా ప్రైవేట్‌పెట్టుబడులు అధికమయ్యాయి. ఇండియాలో సాంకేతిక రంగంలోచొచ్చుకొచ్చి అమెరికా ఇండియాను శాసించే స్థాయికి చేరకూడదు. పరిస్థితులను బట్టి వాణిజ్యం చేయాలి. ఇండియా అమెరికా, రష్యా, చైనాల తరువాత నాలుగో దేశంగా సాంకేతిక, రక్షణ రంగంలోకి చేరుకుంది. ఏదిఏమైనా ఇండో అమెరికా ఆర్థిక సంబంధాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. తద్వారా భవిష్యత్‌లో ఇండియా తన నాలుగవ ఆర్థికదేశ హోదా నిలబెట్టుకొనుటకు ఇది మంచి అవకాశం. ●

# కాంగ్రెస్ నేతలు గుణపాఠం నేర్చుకుంటారా?

డా.సంగని మల్లేశ్వర్

కాంగ్రెస్ వ్యూహం పన్నితే మోడీ దుర్నిరీక్షుడు కాదని నిరూపించింది. కర్ణాటక ప్రజల విశ్వాసం పొంది 2024 ఫైనల్ ఎన్నికలకు సిద్ధం అని చెప్పకనే చెప్పింది. ఎట్టకేలకు ఐక్యత రాగంతో దక్షిణాదిలో బిజెపి విస్తరణను అడ్డుకోగలిగింది. అయితే ఈ సంబురం ఎన్నాళ్లు? గెలవడం వేరు. ఆ గెలుపును నిరంతరం కాపాడుకోవడం వేరు. ఎందుకంటేమ్యాజిక్ ఫిగర్ దాటక అవకాశం కోసం మద్దతిచ్చి ప్రభుత్వాలను కూల్చడం అనే అపురూపమైన అలవాటున్న కాంగ్రెస్‌కు గొంతులో ఏలక్కాయపడ్డట్టు అయింది. అదే మెజార్టీ సీట్లు గెలిపించి తప్పు చేశామా? అనే భావనకు కన్నడీలు మల్లగుల్లాలు పడుతున్న తీరుకు నిదర్శనం. అసలే కాంగ్రెస్‌లో మితిమీరిన ప్రజాస్వామ్యం. మెజార్టీ ఉండి కూడా నిర్ణయం తీసుకోకుండా, నియంత్రణ చేయకుండా గ్రూపు రాజకీయాలు కొనసాగిస్తుందా? అంటే అవుననే అనిపిస్తున్నది. సిద్ధారామయ్య, డి.కె శివకుమార్‌లను సమన్వయం చేస్తుందా? ఐదేళ్లు బతకనిస్తుందా? అంటే అవుననే అనిపిస్తుంది. రాజస్థాన్ పిసిసి చీఫ్‌గా ఉన్న సచిన్ ఫైలట్ సారథ్యంలో మెజార్టీ సాధించిన తర్వాత అనుభవజ్ఞులని, యువకుడని, సమన్వయం చేయకుండా తత్సారం చేసే, పేలవమైన నిర్ణయాలతో తన్నుకొని చచ్చే పరిస్థితి అధిష్టానంతెచ్చింది. ఎనుకటికి ఒక సామెత ఉంది. పుర్రెకు పుట్టిన బుద్ధి పూడుకలతోనే పోతుందన్నట్లు నాన్చుడు ధోరణితో వాస్తవ పరిస్థితిని గ్రహించక, కర్ణాటకలో ప్రతిపక్షాలకు ఊతమిచ్చే విధంగా ఆస్ట్రోలాజి చెప్పుతున్నది. తొమ్మిది ఏళ్లు కాంగ్రెస్ పక్కన పెట్టినా ఇంకా బుద్ధిరాలేదా? 2024 పార్లమెంట్ ఎన్నికలకు ఏం సందేశం ఇస్తారు? తప్పుచేసి మళ్లీ గుణపాఠం నేర్చుకుంటారా? కోడలికి బుద్ధి చెప్పిన అత్తా తెడ్డు నాకినట్లు బిజెపియేతర ప్రభుత్వాలు ఇస్తున్న సంక్షేమ పథకాలను కించపర్చి, విమర్శిస్తూ వచ్చిన మోడీ ఇప్పుడు సంక్షేమ పథకాలు కాకుండా అదే ఉచితాలతో కన్నడ అధికారం పీఠం కైవసం చేసుకునేందుకు ప్రధానమంత్రి స్థాయిలో 25 కిలోమీటర్ల రోడ్‌షో చేసింది. దక్షిణాదిన అడుగుపెట్టాలనుకున్న మోడీ-షాల పతనం అంచున నిలబడ్డారు. అధికార దుర్వినియోగానికి పాల్పడి, అవినీతిపై పోరాటం మా నైజం అని చెప్పుకునే బిజెపి 40 శాతం కమిషన్ ప్రభుత్వం నిలబెట్టడం కోసం శాశ్వతంగా మైనార్టీలకు దూరమై, గెలవాలనే ఆరాటంతో పాల ప్యాకెట్లు, గ్లాసులు ఉచితం అంటూ అపఖ్యాతిని మూటగట్టుకుంది. ఇప్పటివరకు



ప్రధాని మోడీని ప్రశ్నించే అవకాశం విపక్షాలకు లభించలేదు. ఆయన కుళ్లతంత్రాలు, పసిగట్టి ప్రశ్నించడం మొదలెట్టింది కెసిఆర్ మాత్రమే. రాజకీయ చందరంగంలో ఎత్తుకుపైఎత్తులేసినట్టు కుస్తీ గోదలో పట్టుబట్టి పల్టీ కొట్టించినట్లు ట్వంటీ-20 మ్యాచ్‌లో సూపర్ ఓవర్ చివర్లో సిక్సర్ కొట్టినట్టు ఇలాగే ఉండాలి. రాజకీయం అంటే మునివేళ్ల మీద నిలబెట్టి తొడగొట్టి గెలవాలి. రాజకీయం అంటే దీటుగా, నాటుగా, చాటుమాటుగా కొంచెం మోటుగా పోటాపోటీగా వేటాడుతున్నట్లు కాటేస్తున్నట్లే ఉండాలి. రాజకీయం అంటే ఆటఒక్కడే ఆడుతుంటే ఆటబొమ్మలై బొమ్మలాట చూడడంలో ఆనందం ఏముంటుంది. కబడ్డీ ఆడుతుంటే ప్రత్యర్థి చెస్ ఆడుతుంటే ఏం మజా ఉంటుంది. వార్ వన్‌సైడ్ అయితే ఏముంటుంది మజా? కర్ణాటక రాజకీయాల్లో కాంగ్రెస్, బిజెపిల ప్రచారం పోరాటం నువ్వానేనా అన్నట్లుగా సాగిన కాలం చాలాచెడ్డది. మనం టైం బాగాలేకుంటే తట్టేపామై కరుస్తుంది. తొమ్మిదిఏళ్లుగా ఎదురులేని రాజకీయంలో ఎందరినో వేటాడి, ఆటాడుకున్న ఇద్దరు గుజరాతీలకు కర్ణాటకలో కొట్టిన దెబ్బకు గిలగిల కొట్టుకోకతప్పలేదు.కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఎగ్జిట్ పోల్స్ చెప్పినట్లుగానే కాంగ్రెస్‌కి 135 సీట్లు ఇచ్చి ప్రజలు పట్టం కట్టినారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తీరుణంలో అధికార పార్టీ బిజెపి, కాంగ్రెస్‌ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ప్రధానమంత్రి నరేంద్రమోడీ అన్ని తానై ప్రచారాన్ని నిర్వహించారు. అమిత్‌షా పరుష పదజాలంతో ప్రతిపక్షాలను నిందించడందాకపోయారు.యాడ్యూరప్పను పక్కనబెట్టి బలమైన సామాజిక వర్గాన్ని దూరం చేసుకున్నారనే విమర్శ ఉంది. దక్షిణాదిన విస్తరించాలంటే కర్ణాటక గెలుపు అవసరమని ప్రాధేయపడ్డారు. కాంగ్రెస్ తరపున రాహుల్ భుజస్కంధాలపై వేసుకొని సిద్ధరామయ్యను, డికె శివకుమార్ సమన్వయం చేసి రంగంలోకి దిగినారు. జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్థానికుడు కావడం కాంగ్రెస్, బిజెపి హోరాహోరీగా సాగించిన పోరాటంలో జనతాదళ్(ఎస్) చతికలపడ్డది. మత విద్వేషాలను రగిలిస్తే ఎల్లకాలం చెల్లనేరదని రుజువు చేసింది. బిజెపి మైనార్టీల రిజర్వేషన్లపై లబ్ధి పొందాలని భావించింది. అవకాశం కోసం మాట్లాడిన బిజెపికి సెల్యూలరిస్టులు కర్రకాల్చి వాత పెట్టినారు. 2018 ఎన్నికల్లో జనతాదళ్ (ఎస్‌కు 37 సీట్లు, వస్తే 2023లో బిజెపి బిటీంగా నమ్మినందునే 19సీట్లతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఉత్తరాదిన సన్నగిల్లిన మోడీ ప్రభావం దక్షిణాదిన ఊపిరిపోస్తుందని కలలుకన్నారు. 38 సంవత్సరాలలో అధికారంలో ఉన్న ఏ పార్టీకి పునరుద్ధరణ చేయలేదు.జనతాదళ్(ఎస్) అవసరం ఉండొద్దన్న భావంతో కాంగ్రెస్‌కు పట్టంకట్టినారు. కుక్కతోక వంకర అన్నట్లుగా 13న ఫలితాలు వస్తే సిఎం అభ్యర్థిని ఎంపిక చేయడానికే కాంగ్రెస్ అధిష్టానానికి ఐదు రోజులు పట్టిందంటే పార్టీలో పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవచ్చు.●

# ప్రజల హక్కులపై నియంత్రణ సమంజసమా?

చిమ్మె.జాన్ బర్నబాస్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జి.ఓ.నెం 1/2023 జనవరి నెల 2వ తేదీన అమలులోనికి తీసుకొచ్చింది. దీని ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎవరైనా ర్యాలీలు, సభలు, సమావేశాలు పెట్టుకోవాలంటే 'అనుమతి'ని తప్పనిసరి చేస్తూ,రహదారులపై సభలు,సమావేశాలు నిర్వహించడంవల్ల అనారోగ్యంతో ఉన్నవారు, గర్భిణీలు, వృద్ధులు, ప్రమాదాల్లో గాయపడినవారు, సకాలంలో వైద్యం అందక ఇబ్బందులు పడుతున్నారనే నెపంతో వాటన్నింటికీ కొన్ని కొత్తనియమ నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం తయారు చేసింది. నిబంధనలను ఉల్లంఘిస్తే ర్యాలీని నిలిపివేయించి,సమావేశమైన వారిని అక్కడ నుంచి పంపించివేసే అధికారం పోలీసులకు ఉంటుంది. పోలీసుల ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై పోలీసులు కేసులు నమోదు చేసే పరిస్థితి ఉంటుంది. 1861లో చేసిన పోలీసు చట్టంలోని నిబంధనలను ఇప్పుడు వర్తింపచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు, భారత రాజ్యాంగం ప్రసాదించిన 'భావ ప్రకటనా స్వేచ్ఛ' అధికరణం 19(1) (డి)కు పూర్తిగా విరుద్ధం అంటూ 12మే నెల 2023న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి తీర్పును వెలువరించారు. భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ రాష్ట్ర హైకోర్టులో రిట్ పిటిషన్ వేయగా, దానికి అనుబంధంగా మరికొంతమంది ప్రతిపక్షపార్టీలు కూడా ఇంప్లీడ్ అయ్యాయి.రహదారులపై ప్రజారవాణాకు ఇబ్బంది కలుగకుండా చూడాలన్నది ప్రభుత్వఉద్దేశ్యం అయినా దశాబ్దాలుగా ఈ దేశంలోని ఉన్నతన్యాయస్థానాలు రహదారులపై శాంతియుత వాతావరణంలో సభలు, సమావేశాలు, నిరసనలు తెలియచేయడాన్ని హక్కుగా గుర్తించాయి.రాజ్యాంగం అమలులోనికిరాకపూర్వం నుంచి రహదారులపై సభలు, సమావేశాలు, నిరసనలు తెలియచేయడం హక్కుగా ఉన్నవిషయాన్ని హిమ్మత్‌లాల్ కేసులో సుప్రీంకోర్టు గుర్తుచేసింది. శాంతియుత సమావేశాలు నిర్వహించుకోవడం పౌరుల ప్రాథమిక హక్కుగా రాజ్యాంగ రూపకర్తలు గుర్తించారని సుప్రీంకోర్టు తెలియచేసిందని రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి తీర్పులో స్పష్టపరిచారు. రహదారులపై ప్రయాణానికి అవరోధం కలిగిస్తే ఆ ప్రభావం రాష్ట్రవ్యాప్తంగా ఉంటుంది. కాబట్టి సభలు, సమావేశాలకు అనుమతులివ్వకపోవడం సబబని జి.ఓలో ప్రస్తావించారు. కేవలం అరుదైన, ప్రత్యేక సందర్భాల్లోనే అనుమతి ఇచ్చే విషయాన్ని పరిశీలించాలని అందులో పేర్కొన్నారు. ఆ అరుదైన ప్రత్యేకసందర్భాలేమిటో వివరించడంలో ప్రభుత్వం విఫలమైంది. అనుమతులు నిరాకరించే విషయాలలో అధికారులకు ఏకపక్ష అధికారాలు కల్పించారు. ఈ ఉత్తర్వులు రహదారులు, వీధుల్లో అనుమతులు ఇవ్వకుండా ప్రత్యామ్నాయ ప్రదేశాలను సూచించాలని ఆదేశించినట్లున్నాయి. అధికారుల విచక్షణ మేరకు అనుమతి లివ్వాలని పోలీసు చట్టంలో తెలియచేశారు. జి.ఓ.నెం 1/2023 అందుకు పూర్తి విరుద్ధంగా ఉంది. జి.ఓ.నెం 1ద్వారా చట్ట నిబంధనలను ఉల్లంఘించి, అధికారాలను నియంత్రణలోనికి తీసుకోవడమే అవుతుంది. సమావేశాలు, ఊరేగింపుల వల్ల రహదారులపై ట్రాఫిక్‌కు అవరోధం కలుగుతుందని స్థానిక అధికారి భావించినప్పుడు పోలీసు చట్టంసెక్షన్ 30(2) ప్రకారం ముందస్తు అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవాలి. ప్రతికేసునూ స్థానిక అధికారి సొంత విశ్లేషణ చేసినిర్ణయం తీసుకోవాలని చట్టం చెబుతోంది.ప్రజాశాంతికి విఘాతం కలుగుతుందని నిర్ణయానికి వచ్చాకే అనుమతి తీసుకోవాలని కోరవచ్చు. అధికారులు విచక్షణాధికారాన్ని వినియోగించుకునే అవకాశం, పరిస్థితి లేకుండా జీ.ఓ.నెం.1 చేస్తోంది. కేవలం అధికారంలో ఉన్న రాజకీయ పార్టీ వారికే ఉపయోగపడేలా జి.ఓ.నెం 1ను ఉపయోగించుకుంటున్నారు. ఆ విధంగా అధికారులను ఆదేశిస్తున్నారు. ఒక చోట జరిగిన ప్రమాదాన్ని సాకుగా చూపి ప్రతి చోటా సమావేశాలు, ఊరేగింపులు నిర్వహించే హక్కును కాలరాయడం సమంజసం కాదు. జరిగిన ప్రమాదానికి కారణాలు ఏమిటో విశ్లేషించి అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యతరాష్ట్ర ప్రభుత్వంపైన ఉంది. అంతేకానీ రహదారులపై సమావేశాలను అనుమతులపై స్థానిక అధికారుల విచక్షణను తీసేయడం సరికాదు. ప్రమాదాల నివారణ పేరుమీద పౌరులకు రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులపై ఆంక్షలు విధించేలా జి.ఓ.నెం1తీసుకొని రావడం విచారకరం.అది పౌర హక్కులను కాలరాయడమే అవుతుంది.వ్యక్తులు, రాజకీయ పార్టీలు నిర్వహించే సభలు, సమావేశాల విషయంలో జి.ఓ.నెం.1లో పేర్కొన్న ఆంక్షలు సహేతుకంగాలేవు. ఇందులో షరతులు చాలా తీవ్రంగా ఉన్నాయి. మజ్దూర్ కిసాన్ శక్తి సంఘటన్ కేసులో భారత సుప్రీంకోర్టు, రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులను సమతౌల్యం చేస్తూ, సభలు, సమావేశాలు నిర్వహించుకోవాలనీ, అనుమతులనిచ్చే సమయంలో సహేతుకమైన మార్గదర్శకాలు రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేసింది. దేశ రాజధాని ఢిల్లీలో సైతం పార్లమెంటు, ప్రధానమంత్రి, రాష్ట్రపతి ఉన్నతాధికారులు వినియోగించే మార్గాలున్న ప్రాంతాలలో జరిగిన నిరసన ప్రదర్శనల విషయాలలోనూ సహేతుకమైన షరతుల మేరకు అనుమతులివ్వాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. చారిత్రకంగా సాంస్కృతికంగా, రాజకీయంగా రహదారులపై సభలు, సమావేశాలు, ఊరేగింపులు,నిర్వహించడాన్ని సుప్రీంకోర్టు అనేక తీర్పుల్లో ఉటంకించింది.సభలు, సమావేశాలు నిర్వహణకు సహేతుకమైన షరతులు విధించే అధికారమే ప్రభుత్వానికి ఉంటుంది. ఆ షరతులు సైతం మజ్దూర్ కిసాన్ శక్తి సంఘటన్ కేసులో భారత సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఆధారంగానే ఉండాలి అంటూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా తీర్పు చెప్పారు. రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులలో భావ వ్యక్తీకరణ స్వేచ్ఛహక్కు ముందువరుసలో ఉంటుంది.ఇంతటి విలువైన హక్కును ఏఒక్కరూ హరించడానికి వీలులేదు.జి.ఓ.నెం1 ద్వారా కల్పించిన అధికారాలు ఏకపక్షంగానూ, అపరిమితంగానూ ఉన్నాయి. పౌరుల ప్రాణాలను కాపాడేందుకు ఈ జి.ఓ తెచ్చామని ప్రభుత్వంఅంటూ ఉన్నప్పటికీనీ,ఆ జి.ఓ అంతిమ ఫలితంమాత్రం రాష్ట్రంలో రహదారులపై అన్నిరకాల సమావేశాలను నిషేధించేలా ఉందని రాష్ట్రహైకోర్టు ప్రధానన్యాయ మూర్తి అభిప్రాయపడ్డారు. జి.ఓ.నెం.1న్యాయపరీక్ష ముందు నిలువనందున దానిని కొట్టివేస్తున్నట్లు ప్రకటించారు.చట్ట నిబంధనలకు లోబడి ప్రభుత్వం భవిష్యతులో సరైన మార్గదర్శకాలు రూపొందించుకోవచ్చంటూ కూడా రాష్ట్రహైకోర్టు, రాష్ట్రప్రభుత్వాని కి సలహా ఇచ్చింది. అంతేకాకుండా రాజకీయ సమావేశాలు, రోడ్‌షోలకు రహదారులపై అనుమతి ఇవ్వకుండా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ ఒక వ్యక్తి వేసిన ప్రభుత్వానికి అనుకూలమైన వ్యాజ్యాన్ని కూడా ఆంధ్రప్రదేశ్ చీఫ్ జస్టిస్‌కోర్టు కొట్టివేసింది. ప్రజాస్వామిక హక్కులను, రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ తెచ్చిన ఈ జి.ఓ.నెం1/2023కి వ్యతిరేకంగా అన్నివర్గాల ప్రజలు, ప్రజాసంఘాలు,ప్రతిపక్షపార్టీలు ముక్తకంఠంతో వ్యతిరేకించినా వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదు. పైగా వైకాపాకు కూడా ఈ జి.ఓ.నెం1 వర్తిస్తుందని చెప్పిన ప్రభుత్వం తమ పార్టీ వారుఎన్ని ర్యాలీలు,ఊరేగింపులు నిర్వహించినా అడ్డు చెప్పలేదు ఏ పోలీసు అధికారి కూడాను.పైగా కొన్నివేల మందితో పెద్ద శబ్దాలతో బాణ సంచాకాలుస్తూ ఊరేగింపులు నిర్వహించారు. ప్రభుత్వ పథకాల అమలుకూ,పింఛన్లపంపిణీకి కూడా బహిరంగ సభలు నిర్వహించారు. అదే సమయంలో ఏ ప్రతిపక్షపార్టీకానీ, ప్రజాసంఘం కానీ ర్యాలీనిర్వహించాలంటే దానిని అనుమతించలేదు సరికదా దానికి అడ్డంకులు కల్పించారు. ప్రతిపక్ష పార్టీలను, ప్రజల వద్దకు వెళ్లనీ యకుండా అడ్డుకోవడమే లక్ష్యంగా జి.ఓ.నెం1 తీసుకొచ్చి దానిని మూర్ఖంగా అమలు చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి ఈ తీర్పు చెంపపెట్టు లాంటిది. 'బ్రిటిష్ ప్రభుత్వం ఇలాంటి జి.ఓ. తెచ్చి ఉంటే భారత స్వాతంత్ర్యోద్యమం జరిగేదా? 75 సంవత్సరాల్లో ఎవరూ రహదారులపై సభలుపెట్టలేదా? మనం ఏరోజుల్లో ఉన్నామో, ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నామో అర్థంకావడంలేదు. అంటూ విచారణ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ వ్యాఖ్యానించారు. ఇంతటి దౌర్భాగ్య పరిస్థితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నెలకొని ఉంది. చీఫ్ జస్టిస్ వ్యాఖ్యలు రాష్ట్ర ప్రభుత్వ పరిస్థితికి అద్దంపడుతున్నాయి. ●

(రచయిత: అడ్వకేట్ ఎపి హైకోర్టు అమరావతి)

# ప్రజావాక్కు



## కాంగ్రెస్‌లో అంతేగా..అంతేగా

కర్ణాటక ఎన్నికలు ముగిసికాంగ్రెస్ గెలిచిమూడు రోజులైంది. అధికార పగ్గాలు ఎవరి చేతికివ్వాలో అన్నది తేలడం లేదు. పగ్గాలుచేబూనడానికి సిద్ధరామయ్య సంసిద్ధంగా ఉన్నానంటుండగా, వీల్లేదు అది నేనేనంటు శివకుమార్ శివాలెత్తుతున్నారు. ఇద్దరూ ముందుండి గెలుపులో ముఖ్య భూమిక పోషించిన వారే కనుక పేచీ తేల్చడానికి అధిష్ఠానం పెద్ద కసరత్తే చేస్తు వస్తోంది. ఒకప్పటిలా నా మాటే శాసనం అని చెప్పే పరిస్థితి దానికి లేదు.అలాచెప్తే పార్టీ నాశనం కొనితెచ్చినట్టే.పదవి దక్కని రెండోవాళ్ల ఈజీగా పార్టీ భవిష్యతుని రోడ్డు మధ్యదీపం చేయగలరు.పదవీకాలం రెండుగా విభజించి వయసుదృష్ట్యా సిద్ధరామయ్యకి మొదటిదఫా అవకాశం ఇచ్చి, తరువాత భాగం శివకుమార్‌కి ఇస్తామని ఒప్పించగలిగితే అధిష్ఠానం బాగా పర్ఫార్మెన్స్ చేసినట్టే చూడాలి మరి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## కన్నడ తీర్పు.. కలిగేనా కనువిప్పు!

కర్ణాటక ప్రజానికం కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారు. ఊబిలో ఇంకిపోతున్న కాంగ్రెస్ పార్టీకి ఈ కర్ణాటక ఫలితంచేయూత లాంటిది అనిచెప్పవచ్చు. స్పష్టమైన ఆధిక్యం ఇచ్చినప్పటికీ ముఖ్యమంత్రిని ఎంచుకోవడంలో మాత్రం తడబడుతుంది.ఇదివారికితరతరాలుగా వస్తున్న సాంప్రదాయంగా అనిపిస్తుంది. మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలలో ఇదేకొనసాగింది. యువకెరటాలు జ్యోతిరాధిత్యసింధియా, సచిన్ ఫైలట్‌లను కాదని కమల్‌నాథ్, అశోక్ గెహ్లోట్‌లను మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలకు ముఖ్యమంత్రిగా నియమించారు.కానీ చివరకు మధ్యప్రదేశ్‌లో అధికారం కోల్పోవాల్సి వచ్చింది.కన్నడనాట సిద్ధరామయ్య,డి.కె శివకుమార్‌ల మధ్యనాటకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఎఐసిసి ఈసాంప్రదాయానికి ముగింపు పలకాలి.

-శ్రీకాంత్ చెర్వుగట్టు, హైదరాబాద్

## న్యాయస్థానాల తీర్పులు గౌరవించాలి

రాష్ట్రంలోఅమరావతి రాజధాని గ్రామాల్లో కోర్టుతీర్పులకు విరుద్ధంగా సి.ఆర్.డి.ఎ అధికారులు ఇళ్ల స్థలాల పనులను ప్రారంభించడం సబబుకాదు. ఈఅధికారులు న్యాయస్థానాల తీర్పులు గౌరవించకపోతే కోర్టుమెట్లు ఎక్కాల్సి ఉంటుందని గ్రహించాలి.ఈ విపత్కర పరిస్థితుల్లో రైతులను మరింత క్షోభకు గురిచేయడం పాలకుల రాక్షస సంస్కృతికి అద్దంపడుతున్నది. ఈ పోకడలుప్రజాస్వామ్యవ్యవస్థకుమంచిదికాదు. న్యాయ స్థానాల తీర్పులుఉల్లంఘిస్తే తగినమూల్యంచెల్లించుకోవాల్సి ఉంటుంది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## ఇడుపులపాయ భూములు పంచండి!

అమరావతి రాజధానిలో మాస్టర్‌ప్లాన్ అమలు చేయాలని రాష్ట్ర హైకోర్టుఇప్పటికే మాండమస్ తీర్పుఇవ్వడం జరిగింది. అమరావతి రాజధాని విషయంలో సుప్రీంకోర్టులో భూముల వినియోగంతోసహా పలుఅంశాలు విచారణ దశలో ఉండగా ముఖ్యమంత్రిఎటువంటి మౌలిక వసతులు కల్పించకుండా ఆర్భాటంగా భూముల పంపిణీ చేయడం న్యాయవ్యవస్థను ధిక్కరించడమే అవుతుంది.న్యాయస్థానాలు ఈ అంశాన్ని సుమోటోగా స్వీకరించిచట్టఉల్లంఘనలకు పాల్పడుతున్న ముఖ్యమంత్రిపై రాజ్యాంగ పరమైనచర్యలకు కేంద్రాన్ని ఆదేశించాలి. అలాగే ముఖ్యమంత్రి గారికి పేదలపై అంత ప్రేమ ఉంటే ముందు అక్రమంగా తమ ఆధీనంలో ఉన్న వెయ్యి ఎకరాల ఇడుపులపాయ భూములను పేదలకు పంచాలి. వెయ్యి ఎకరాలు ఆక్రమించి పెత్తందారుగా ఉంటూ పేదల పక్షాన పోరాడుతున్నాని చెప్పడం సిగ్గుచేటు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## వెకిలి వ్యాఖ్యలు తగదు!

చంద్రబాబుఅంటే గుర్తుకువచ్చేది వెన్నుపోటే అంటూ ముఖ్యమంత్రి అధికార వేదికలపై నుంచి వెకిలి వ్యాఖ్యలు చేయడం దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ఠ! ఆరోజు ఎన్టీఆర్‌కు వ్యతిరేకంగా మెజారిటీ శాసనసభ్యుల ఒత్తిడి మేరకు చంద్రబాబు తప్పనిసరిపరిస్థితుల్లో తిరుగుబాటు చేశారు. ఆ తిరుగుబాటును శాసనసభస్పీకర్ రాష్ట్రగవర్నర్ కూడా ధృవీకరించారు. న్యాయస్థానం కూడా చంద్రబాబు నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీనే అసలైన తెలుగుదేశం పార్టీగాతీర్పు ఇవ్వడం జరిగింది. ఇలా జరిగిన చరిత్రను వక్రీకరించి వ్యాఖ్యలు చేయడం రాజ్యాంగ వ్యవస్థలను అపహాస్యం చేయడమే అవుతుంది. ముఖ్యమంత్రి ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేక ఇలాంటి చౌకబారు విమర్శలకు దిగడం సిగ్గుచేటు.నిజానికి జగన్‌మోహన్ రెడ్డి వారం రోజుల్లోసిపిఎస్ రద్దుచేస్తామని ఉద్యోగులకు హామీ ఇచ్చి వెన్నుపోటు పొడిచారు. మద్య నిషేధమం అని మహిళలకు వెన్నుపోటు పొడిచారు.ప్రజలందరినీ వెన్నుపోటు పొడిచిన ముఖ్యమంత్రిగా జగన్ ఖ్యాతి గడించారు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరుజిల్లా

## ఇదేమి చోద్యం

ప్రజావ్యతిరేక నిర్ణయాల గురించి ప్రశ్నిస్తుంటే తిట్టడమనుకోకూడదు. కాని ప్రధాని మోడీ అలానే అనుకుంటున్నారు. తానేమీ చేసినా ఎవరూ అగడకూడదంటున్నారు. తననెవరూ ఏమీ అనకూడదంటున్నారు. అటుగుతుంటే తిడుతున్నారని వాపోతున్నారు.ఇదెక్కడిచోద్యం. మనం ఉన్నది ప్రజాస్వామ్య దేశంలోనేనా!

-రాశి, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రోడ్డుపై నిలిచిపోయిన ట్రక్కులు వాటిల్లో రూ.1,070 కోట్ల కరెన్సీ

**చెన్నై, మే 18:** తమిళనాడులో ఊహించని పరిణామం చోటు చేసుకుంది. ఆర్‌బిఐ నుంచి బ్యాంకులకు వెళుతున్న కరెన్సీ



ట్రక్కులు ఉన్నట్టుండి నిలిచిపోయాయి. దీంతో అధికారులు ఉలిక్కిపడ్డారు. ఆర్‌బిఐ చెన్నై శాఖ రెండు ట్రక్కుల్లో రూ.1,070 కోట్లను విల్లుపురానికి పంపించింది. రెండు ట్రక్కులు ఈ కరెన్సీ కట్టలతో విల్లుపురానికి బయల్దేరాయి. అక్కడి నుంచి జిల్లాలోని బ్యాంకులకు కరెన్సీ పంపిణీ జరగాల్సి ఉంది. ఓ ట్రక్కులో సాంకేతిక సమస్య ఏర్పడడంతో తాంబరం వద్ద రెండు ట్రక్కులు ఆగిపోయాయి. జాతీయ రహదారిపై వెళుతున్న వీటికి 17 మంది పోలీసులు కాపలాగా ఉన్నారు. రూ.535కోట్ల కరెన్సీని తరలిస్తున్న ఓ ట్రక్కు నిలిచిపోయినట్లు క్రోమ్ పేట్ పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు మరింత భద్రతను కల్పించారు. తాంబరంలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సిద్ధ ప్రాంగణానికి ట్రక్కులను తరలించారు. తాంబరం అసిస్టెంట్ పోలీసు కమిషనర్ శ్రీనివాసన్ అక్కడకు చేరుకుని భద్రతను పర్యవేక్షించారు. సమస్యలేని ట్రక్‌ను భద్రత మధ్య అక్కడి నుంచి పంపించారు. ఓ ట్రక్‌లో సమస్యను మెకానిక్‌లు సరిచేయలేకపోవడంతో దాన్ని తిరిగి చెన్నైలోని ఆర్‌బిఐకి పంపించే ఏర్పాట్లు చేశారు.

# మెక్సికోలో వాణిజ్య బస్సు నుంచి 50 మంది వలసదారుల అపహరణ

**మెక్సికో, మే 18:** ఓ వాణిజ్య బస్సునుంచి 50 మంది వలసదారులు అపహరణకు గురయ్యారని, వారి ఆచూకీ కోసం మెక్సిన్ భద్రతా బలగాలు గాలిసున్నాయని సంబంధిత అధికారులు తెలిపారు. సాన్‌లూయిస్ పోటోసిలో వలసదారులు కిడ్నాప్‌నకు గురయ్యారని అటార్నీ జనరల్ కార్యాలయం తెలిపింది. అయితే వలసదారుల కిడ్నాప్‌లో భాగంగా సదరు బస్సుకు చెందిన ఇద్దరు డ్రైవర్లు కూడా కనిపించడం లేదని, బస్సును మాత్రం మంగళవారం న్యూయివో లియాన్ ఉత్తర సరిహద్దులో కనుగొన్నా రని, వలసదారుల కిడ్నాప్ ఎప్పుడు జరిగిందో తెలియరాలేదని అటార్నీ జనరల్ కార్యాలయం పేర్కొన్నది. కిడ్నాప్‌నకు గురైన వలసదారులను కనుగొనేందుకు నేషనల్ గార్డ్ బలగాలను నియోగించినట్లు మెక్సికో ప్రెసిడెంట్ అండ్రెస్ మాన్యుయెల్ లోపెజ్ ఒబ్రాదార్ మీడియాకు తెపారు. ఇదిలా ఉండగా 9 మంది వలసదారులను హోండు రాస్, వెనుజ్యుయెలా నుంచి రక్షించినట్లు మంగళవారం న్యూయెవో లియాన్‌కు చెందిన సెక్యూరిటీ ఏజెన్సీ ట్వీట్ చేసింది.



# కేసులవల్లనే డికెకు చేజారిన సీఎం పదవి!

**బెంగళూరు,మే 18:** కర్ణాటక ముఖ్యమంత్రి పదవిపై ఇద్దరునేతలమధ్య సుదీర్ఘంగా కొనసాగిన పోటీ చివరకు సోనియా జోక్యంతో సద్దుమణిగిన సంగతి తెలిసిందే. సోనియా బుజ్జగింపుతో తగ్గడంతోపాటు మరీ అంత మొండిపట్టుతో ఉండటం వల్ల పార్టీకి 2024 పార్లమెంటు ఎన్నికల్లోసైతం నష్టం కలిగే అవకాశం ఉందని, వ్యక్తిగత ప్రయోజనాలకంటే పార్టీప్రయోజనాలే తనకు ముఖ్యమని చెప్పి డికెశివకుమార్ హైకమాండ్ ఆదేశాలను శిరసావహించారు. ఇందుకు ముఖ్యంగా మూడు కారణాలు కూడా లేకపోలేదు. పార్టీ విజయంకోసం ఆయన అవిరళ కృషిచేయడంతోపాటు విస్తారంగా వనరులు కూడా సమకూర్చారు. అందులో అధిష్టానం కూడా వ్యతిరేకించడం లేదు. అయితే శివకుమార్ ప్రస్తుతం ఆదాయపుపన్నుశాఖ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కేసులు ఎదుర్కొంటున్నారు. అధికారికంగా నియమనిబంధనల ప్రకారం ఉన్న ఆస్తులకంటే ఎక్కువ వనరులు సమీకరించారని ఐటిశాఖ, ఇడి రెండూ కేసులునమోదుచేసాయి. ఇపుడు కేంద్ర ప్రభుత్వం ఈ రెండుకేసులను విస్తృత స్థాయిలో పరిశీలనచేసే అవకాశం కూడా లేకపోలేదు. ఈకేసులవల్ల ఇపుడు సిఎం పోస్టుకు డికెను ఎంపికచేస్తే వచ్చే 2024 ఎన్నికల్లో సమస్యలు ఎదురవుతాయని హైకమాండ్ భావించింది. దీనికితోడు 40శాతం కమిషన్ సర్కార్ అంటూ చేసిన ప్రచారంతోనే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో భారీ విజయాలను పోగుచేసింది. కొంతలో కొంత సుప్రీంకోర్టు ఆదేశాలు ఊరటనిచ్చాయి. సిబిఐ ఆయనకు ఇచ్చినస్టే ఉత్తర్వులను సవాల్‌చేసినా సుప్రీం తిరస్కరించింది. భవిష్యత్తులో డికె శివకుమార్‌కు ఇది ఎంతోకొంతప్రతికూలం అవుతుంది. దీనికితోడు సిబిఐ తదుపరి డైరెక్టర్‌గా కర్ణాటక డిజిపియే రానున్నారు. ఈ నిర్ణయంసైతం డికెఎస్‌కు కొంతమేర వ్యతిరేకం అవుతుందని అంచనా ఉంది. ఇక సిద్దరామయ్యపరంగా మాస్ ఫాలోయింగ్ ఎక్కువ ఉన్న నాయకుడు. సీనియర్ నాయకులందరి మద్దతు ఉంది. అన్ని ప్రాంతాల నాయకులతో మంచి సంబందాలున్నాయి. ఆయన హుందాతనం అనుబవంతోనే పూర్తిస్థాయి ముఖ్యమంత్రిగా పనిచేసారు. మచ్చలేని నాయకుడుగాపేరున్నందువల్లనే ఆయన పేరు సీఎం రేసులో ముందు నిలిచింది. అనేక మంది మాజీ మంత్రులుసైతం ఆయనకే మద్దతు తెలిపారు. ఇక శివకుమార్‌పరంగాచూస్తే ఒబిసి వొక్కలిగ కులానికి చెందిన వ్యక్తి. ముఖ్యమంత్రిగా ఆయనపేరును ప్రకటించిన పక్షంలో ఇతర కులాలను నిర్లక్ష్యంచేసినట్లవుతుందని హైకమాండ్ భావించింది. అన్ని సామాజిక వర్గాల సమీకరణలతోనే పార్టీకి 42శాతం ఓట్లు లభించాయి. అందువల్ల ఇతరకులాల ఓట్లను చేజార్చుకునేందుకు పార్టీ సిద్ధంగా లేకపోవడం కూడా డికెకు కొంత ప్రతికూలత ఏర్పడింది. సిద్ధరామయ్యను సిఎంగాచేయడంవల్ల వొక్కలిగ కులస్తులను నిర్లక్ష్యం చేసారన్న భావనను కొట్టివేసేందుకు డిప్యూటిసిఎం, కెపిసిసిచీఫ్‌పదవితోపాటు కేబినెట్‌లో ఆయనతోపాటు ఆయనవర్గానికి ప్రాధాన్యత స్థానాలు ఇవ్వడం వంటివికూడా చేపట్టి ఆ అపప్రధను పోగొట్టుకుంటోంది. డికెశివకుమార్‌కు పార్టీచీఫ్, డిప్యూటి సిఎం, ప్రాధాన్యతకలిగిన మంత్రిపదవి కోరుకోవడం ద్వారా పార్టీహైకమాండ్ వన్‌మాన్ వన్‌పోస్టు అన్న సిద్ధాంతాన్ని కూడా పక్కనపెట్టింది.

సిద్ధరామయ్య హయాంలో డికెకు కేబినెట్ పదవి ఇవ్వడానికిసైతం నిరాకరించారు. ఆతర్వాత మళ్లీ ఆయన్ను కేబినెట్‌లోకి తీసుకున్నారు. అనేకమార్గాల్లో వెళ్లిన శివకుమార్‌కు కొందరు సీనియర్ నాయకులు పార్టీలో ఆయన్ను నియంత్రించాలన్న కసరత్తులు కూడా ఎదురయ్యాయి. సీనియర్లకు సిఎంరేసులో నెగ్గకు రాగలడని, అదేజరిగితే తమకు ఇబ్బంది అన్న భావనతో ఆయనపై చివరివరకూ సిఎంపోస్టురాకుండా అడ్డుకోగలిగారని పార్టీ కేడర్ చెపుతోంది. అయితే దీనివల్ల పార్టీ హైకమాండ్ మాత్రం శివకుమార్ పార్టీలోను, కేబినెట్‌లోను కీలక వ్యక్తి, శక్తిసామర్థ్యాలున్న నాయకుడని గుర్తించింది. అందువల్లనే నేరుగా సోనియా జోక్యంతో శివకుమార్ వెనక్కు తగ్గాల్సి వచ్చిందని పార్టీ ప్రతినిధులు చెపుతున్నారు. ఎంతైనా పార్టీముఖ్యం పార్టీకి ద్రోహం చేయనని చెపుతూ వచ్చిన శివకుమార్ కాంగ్రెస్‌కు విధేయుడైన సైనికుడని చెప్పకతప్పదు.

# అజ్మేర్‌సమావేశంలో పైలట్ గెహ్లోత్ వర్గాల ఘర్షణ

## పోలీసుల రంగప్రవేశంతో సద్దుమణిగిన ఉద్రిక్తతలు

**జైపూర్, మే 18:** రాజస్థాన్‌లో ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్; సచిన్‌పైలట్ వర్గాలమధ్య పోరు మరింత తీవ్రస్థాయికి చేరుతోంది. అజ్మేర్‌లో నిర్వహించిన పార్టీ సమావేశంలోనే పైలట్, గెహ్లోత్ వర్గాల నాయకులు వాగ్వాదాలకు దిగారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఇరువర్గాల సీనియర్ నాయకుల జోక్యంతో సదుమణిగింది. నగరంలోని వైశాలినగర్ ప్రాంతంలో ఈసమావేశం నిర్వహించారు. ఎఐసిసి రాజస్థాన్ సహ ఇన్‌ఛార్జి అమృతాధావన్ అధ్యక్షతన ఈ సమావేశం జరగాల్సి ఉంది. కాగా సమావేశంలో ఇరువర్గాల నేతలు వాదులాడుకోవడంతో తీవ్రస్థాయి ఘర్షణకు దారితీసిందని క్రిస్టియన్‌గంజ్ పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఒ కరణ్‌సింగ్ తెలిపారు. సీట్ల కేటాయింపుపరంగా వాగ్వాదం జరిగిందని తెలుస్తోంది. అజ్మేర్‌సరస్ డైయిరీ ఛైర్మన్ రామచంద్ర చౌదరి, ఆర్‌టిడిసి ఛైర్మన్ ధర్మేంద్ర రాథోర్‌లకు చెందిన ఇరువర్గాల కార్యకర్తలు అక్కడకు చేరుకున్నారు. ఒకరికి మద్దతుగా ఒకరు నినాదాలుచేసుకోవడం ప్రారంభించారు. ఇక అక్కడి నుంచి ఘర్షణ ప్రారంభం అయిందని కాంగ్రెస్ నగర అధ్యక్షుడు విజయ్‌జైన్ తెలిపారు. వెంటనే పోలీసులు రంగంలోకి దిగి ఇరువర్గాలను శాంతింపచేసినట్లు క్రిస్టియన్‌గంజ్ ఎస్‌హెచ్‌ఒ తెలిపారు. బిజెపి ప్రభుత్వంలోజరిగిన అవినీతిపై విచారణజరిపించాలని, రాజస్థాన్ పబ్లిక్‌సర్వీస్ కమిషన్‌ను రద్దుచేసి పునర్నిర్మాణంచేపట్టాలని, ప్రభుత్వ పరీక్షలునిర్వహించి నియాకాలపరంగా నష్టపోయినవారికి పరిహారం చెల్లించాలని, పేపర్‌లీక్‌ల ద్వారా నష్టపోయిన అభ్యర్థులను ఆదుకోవాలని పైలట్ కాంగ్రెస్ ప్రభుత్వంపైనే యుద్ధంప్రకటించారు. తన డిమాండ్లు నెరవేరనిపక్షంలో రాష్ట్రస్థాయిలో ఉద్యమానికిసైతం వెనుకాడనని పైలట్‌ప్రకటించారు.

# రైతు కుటుంబంలో పుట్టి స్వయం కృషితో రెండు సార్లు సిఎంగా ఎదిగిన నేత

**బెంగళూరు, మే 18:** కర్ణాటకలో అఖండ విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ సిఎం అభ్యర్థిని ఖరారు చేసింది. రాష్ట్రంలో పాపులర్ నేతగా ఉన్న సిద్ధరామయ్య వైపే అధిష్ఠానం మొగ్గుచూపింది. దీంతో మరోసారి సిద్ధరామయ్య కన్నడ సిఎం పీఠంపై కూర్చోనున్నారు. ఈ మేరకు సిద్ధూ తన కొత్త జట్టుతో కలిసి మే 20న ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అయితే సాధారణ రైతు కుటుంబంలో పుట్టిన సిద్ధరామయ్య స్వయం కృషితో ఎదిగారు. మైసూరు సమీపంలోని సిద్ధరామనహుండిలో 1948 ఆగస్టు 12న జన్మించారు. తల్లిదండ్రులు నిరక్షరాస్యులు. రాష్ట్రంలో మూడో అతిపెద్ద సామాజిక వర్గమైన ‘కురుబ’ (ఒబిసి)కి చెందిన నేత. ఉన్నత చదువులు అభ్యసించిన సిద్ధరామయ్య మైసూరులో న్యాయవాదిగా, న్యాయశాస్త్ర ఉపన్యాసకునిగా పనిచేశారు. మరోవైపు రైతు ఉద్యమాల్లో పాలుపంచుకుంటూ ప్రముఖ రైతు నాయకుడు నంజుండస్వామి ప్రియ శిష్యుడిగా పేరుగాంచారు. ఆయన స్ఫూర్తితోనే 1978లో తాలూకా బోర్డు సభ్యుడిగా ఎన్నికూ తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి రాజకీయ కృషీవలుడిగా అంచెలంచెలుగా ఎదిగారు.

**తొలి పోటీలోనే సంచలన విజయం**

1963లో చాముండేశ్వరి అసెంబ్లీ స్థానం నుంచి భారతీయ లోక్‌దళ్ అభ్యర్థిగా పోటీ చేసి సంచలన విజయం సాధించిన సిద్ధూ, ఆ తర్వాత జనతా పార్టీలో చేరారు. అప్పటి సిఎం రామకృష్ణ హెగ్డే మాతృభాష పరిరక్షణ కోసం స్థాపించిన ‘కన్నడ కావలు సమితి’ తొలి అధ్యక్షుడిగా సమర్థంగా పనిచేశారు. 1985 ఎన్నికల్లో గెలిచి హెగ్డే ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు. 1989 ఎన్నికల్లో ఓడిపోయారు. 1992లో జనతాదళ్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 1994 ఎన్నికల్లో గెలిచి దేవేగౌడ నాయకత్వంలోని జనతాదళ్ ప్రభుత్వంలో ఆర్థికమంత్రిగా పనిచేశారు. దేవేగౌడ ప్రధాని పదవిని చేపట్టడంతో 1996లో జెహెచ్ పటేల్ సిఎం అయ్యారు. అనంతరం సిద్ధరామయ్య ఉప ముఖ్యమంత్రి పదవి చేపట్టారు. జనతాదళ్ జెడిఎస్, జెడియూగా చీలిపోవడంతో సిద్ధరామయ్య దేవెగౌడ నాయత్వంలోని జెడిఎస్‌లో చేరి రాష్ట్ర అధ్యక్షుడయ్యారు. 1999 విధాన సభ ఎన్నికల్లో ఓడిపోయారు. 2004లో ఏర్పడిన కాంగ్రెస్, జెడిఎస్ సంకీర్ణ ప్రభుత్వంలో డిప్యూటీ సిఎంగా, ఆర్థిక మంత్రిగా సమర్థంగా పనిచేసి మంచి పేరు తెచ్చుకున్నారు. అయితే దేవెగౌడ తన తనయుడు కుమారస్వామిని ముందుకు తెచ్చేందుకు 2006లో పార్టీ నుంచి సిద్ధరామయ్యను సస్పెండ్ చేశారు. దీంతో ఆయన కాంగ్రెస్‌లో చేరారు. 2008 ఎన్నికల్లో గెలిచి సిఎల్పీ నేతగా ఎన్నికయ్యారు. 1983 నుంచి ఇప్పటి వరకు సిద్ధూ మొత్తం 9 సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.

**13 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన అనుభవం..**

సిద్ధరామయ్య రాష్ట్ర రాజకీయాల్లో అశేష అభిమానుల్ని సొంతం చేసుకున్నారు. దేవరాజ్ అరసు తర్వాత ఐదేళ్ల పాటు సిఎంగా పనిచేసింది ఈయనే కావడం విశేషం. అహింద సముదాయానికి ప్రతినిధిగా ఉండేందుకు ఇష్టపడే సిద్ధూ జనతా పరివార్ నుంచి 2006లో కాంగ్రెస్‌లోకి వచ్చినా పార్టీ భావజాలాన్ని సులువుగానే ఆకళింపు చేసుకున్నారు.



జనతాదళ్‌లోనూ డిప్యూటీ సిఎంగా, ఆర్థికమంత్రిగా పనిచేసి ఇప్పటివరకూ 13 సార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఘనత కూడా ఆయనదే. మాట కఠినంగా ఉన్నా అభిమానుల మనసులు గెలిచిన సిద్ధూపై అవినీతి ఆరోపణలు కూడా పెద్దగా ఏమీ లేవు. 2013లో కాంగ్రెస్ 122 సీట్లతో విజయాన్ని అందించడంలో ఆయన పాత్రను విస్మరించని అధిష్ఠానం సిఎంగా ఆయనకే అవకాశం ఇచ్చింది. అధిష్ఠానం విశ్వాసాన్ని వమ్ము చేయకుండా ఐదేళ్లపాటు రాష్ట్రంలో ఏ పార్టీ అమలు చేయనని సంక్షేమ పథకాలు ప్రజలకు అందించారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలపైనా ఆయనకు పట్టు ఉంది. అపారమైన రాజకీయ అనుభవం, పార్టీని, ప్రభుత్వాన్ని ఒంటిచేత్తో నడిపించే శక్తి ఆయనకు ఉంది. అధిష్ఠానం కూడా తన నిర్ణయాన్ని కాదనలేని వాతావరణాన్ని ఆయన సృష్టించుకున్నారు. ఈ ఎన్నికల్లోనూ డికె శివకుమార్‌తో సిఎం విషయంలో పోటీ ఉన్నా, ఐక్యంగా పనిచేసి పార్టీని గెలిపించడంలో రికార్డు విజయాన్ని సాధించడంలోనూ సిద్ధూ కీలక పాత్ర పోషించారు. దీంతో సిద్ధూనే సిఎం పీఠం వరించింది.

# టాటాగ్రూప్‌ఛైర్మన్‌కు ఫ్రాన్స్ ‘లెజియన్‌డి ఆనర్’ పురస్కారం

**న్యూఢిల్లీ, మే 18:** టాటాగ్రూప్ ఛైర్మన్ నటరాజన్‌చంద్రశేఖరన్‌కు ప్రతిష్టాత్మక ఫ్రాన్స్ పురస్కారం లభించింది. ఫ్రాన్స్ ప్రభుత్వం ఇచ్చే అత్యున్నత పురస్కారం లెజియన్ డి ఆనర్ పురస్కారం అందుకున్నారు. ఫ్రాన్స్‌లోని యూరోప్, విదేశీ వ్యవహారాల మంత్రి కేథరైన్ కోలోన్నా చేతులమీదుగా ఈ పురస్కారం అందుకున్నారు. 59 ఏళ్ల చంద్ర శేఖర్ భారత్‌ఫ్రాన్స్‌లమధ్య వాణిజ్యం బలోపేతం కావడానికి విశేష కృషిచేసారు. వాణిజ్య పరంగాను, ఇతర బిజినెస్‌గ్రూపులను సమిష్టిగ ఏకీకృతంచేయడంలో చంద్రశేఖరన్ విశేషకృషిచేసినట్లు ఫ్రాన్స్ మంత్రి అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖరన్ భార్య లలిత, కుమారుడుప్రణవ్‌లు కూడా పాల్గొన్నారు. ఫ్రాన్స్ భారత్ భాగస్వామ్యంలో టాటాగ్రూప్‌ఎంతో కీలకంగాపనిచేస్తోందని, చంద్రశేఖరన్ ఫ్రాన్స్‌కు నిజమైన స్నేహితుడని మంత్రి ఈ సందర్భంగా ప్రశంసించారు. మొత్తం 150 మంది సిఇఒలు, బిజినెస్ లీడర్లు ఈసదస్సులో పాల్గొన్నారు. వీరిలో ఇండోఫ్రెంచ్‌కంపెనీలు విభిన్న రంగాల్లో ఉన్న ప్రతినిధులు ఎక్కువ మంది హాజరయ్యారు. ఏరోస్పేస్; రక్షణరంగం, మొబిలిటీ, ఇంధనం, వినియోగరంగ ఉత్పత్తులు, అగ్రో పారిశ్రామికరంగం, లగ్జరీ విభాగాలకు చెందిన పలువురుప్రతినిధులు పాల్గొన్న సమావేశంలో చంద్రశేఖరన్‌కు ఈ పురస్కారం ప్రధానంచేసారు.



# కాంగ్రెస్‌కు భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవు!

## డిప్యూటిసిఎం ఇవ్వకపోవడంపై మాజీ డిప్యూటి పరమేశ్వర


**బెంగళూరు,మే 18:** కర్ణాటకలో ఒక దళితనేతకు డిప్యూటిసిఎం పదవి కేటాయించనిపక్షంలో భవిష్యత్తులో పార్టీకి ఇబ్బందులు ఎదురవుతాయని, ఆపరిణామాలను హైకమాండ్ ఎదుర్కొనాల్సి ఉంటుందని మాజీ డిప్యూటిసిఎం సీనియర్ నాయకుడు జిపరమేశ్వర పేర్కొన్నారు. 71 ఏళ్ల జి పరమేశ్వర కర్ణాటకలోజెడిఎస్, కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వంలో డిప్యూటి సిఎంగా పనిచేసారు. అంతేకాకుండా కర్ణాటక కాంగ్రెస్ కమిటీకి సుదీర్ఘకాలం పాటు అంటే ఎనిమిదేళ్ల పాటు అధ్యక్షుడిగాకూడా పనిచేసారు. కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య, డిప్యూటి సిఎంగా డికెశివకుమార్‌ఒక్కరినే ప్రకటించడం పట్ల ఆయన అలకవహించారు. అంతేకాకుండా కర్ణాటక డిప్యూటిసిఎంగా తాను ఒక్కడిని మాత్రమే ఉండాలన్న షరతును కూడాపెట్టడంతో ఒకే ఒక్క డిప్యూటిసిఎం పదవిని కేటాయించారు. దీనిపై మాజీ డిసిఎం పరమేశ్వర మాట్లాడుతూ శివకుమార్‌పరంగా ఆయన చెప్పింది సబబేనని హైకమాండ్ పరిధిలో చూస్తే దళితులకు సైతం సముచిత స్థానం కేటాయించాల్సి ఉంటుందని ఆయన అన్నారు. కర్ణాటకలో దళితులు తమ సామాజిక వర్గానికి హైకమాండ్ ప్రాధాన్యత ఇస్తుందన్న నమ్మకంతో ఉన్నారని చెపుతూ హైకమాండ్‌కు భవిష్యత్తులో చిక్కుసమస్యలనే తెస్తుందన్నారు. ఈపరిస్థితుల్లో హైకమాండ్ ఒక నిర్ణయానికి రాకపోతే సహజంగానే ప్రతిస్పందనలు ఉంటాయని, ఈ సమస్యను సర్దుబాటుచేయడం మంచిదవుతుందని ఆయన హెచ్చరిక ధోరణిలో పేర్కొన్నారు. లేనిపక్షంలో పార్టీకి చిక్కులు తెస్తుందని, హైకమాండ్ అర్థంచేసుకుని పరిష్కరించాలనిసూచించారు. కర్ణాటక సిఎం, డిప్యూటిసిఎం రెండింటికీ తానుసైతం రేసులో కొనసాగానని వాస్తవమేనని అన్నారు. అయితే ఇపుడు హై కమాండ్ నిర్ణయాన్ని ఆమోదించి పాటించాల్సిందేనన్నారు. రానున్న రోజుల్లో దళితులకు ఎంతమేర ప్రాధాన్యత ఇస్తారో చూడాలని ఆయనఅన్నారు. ఇప్పటికిప్పుడు ఇద్దరితోనే ప్రకటించారని, కేబినెట్ విస్తరణలో [illegible] న్యాయంచేస్తారనే భావిస్తున్నట్లు తెలిపారు. పరమేశ్వర కర్ణాటకలోని తుమకూరుజిల్లాలోని కొరటగెరె స్థానంనుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కెపిసిసి అధ్యక్షుడిగా ఉన్నపుడే 2013 ఎన్నికల్లో ఓటమి చవిచూసారు. అప్పుడు కూడా సిఎం పదవిరేసులోకి వచ్చారు. అయితే ఓటమి పాలవడంతో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. సిద్దరామయ్య ప్రభుత్వంలో మంత్రిగాపనిచేసారు. దళితకోటాలో తాము ప్రాధాన్యత ఇవ్వాలని కోరామనని అయితే హై కమాండ్ భవిష్యత్తు నిర్ణయాలు ఏమిటన్నది వేచి చూడాల్సిందేనన్నారు. ఒక్కరేపదవిలో ఉండాలని, మరెవ్వరూ ఉండకూడదన్న వాదన సరికాదని డికెశివకుమార్‌పై పరోక్షంగా విమర్శలు చేసారు. పార్టీకోసం అందరూ పనిచేసినవారేనని, అధికారంలోకి రావడానికి అందరికృషి ఉందన్నారు. దళితులు, లింగాయత్‌లు, మైనార్టీలు కాంగ్రెస్ పార్టీకి వెన్నంటి నిలిచారని, కాంగ్రెస్ పార్టీ 51 దళిత ఎమ్మెల్యేల్లో 35స్థానాలు గెలిచిందని గుర్తుచేసారు.



# ఒక్కరోజులో కరోనా కేసులు 899, మృతులు 13

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,84,058

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే18:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 899 కేసులు నమోదయ్యాయి. మృతి 13 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,84,058కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,42,065మంది కోలుకోగా 10,179మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,814చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,68,584కి చేరగా, 80,19,402మంది వరకు కోలుకున్నారు. 1,48,547మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,04,252కి చేరింది. అందులో 68,29,124మంది కోలుకున్నారు. 71,909 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,87,933కి చేరింది. అందులో 40,47,312మంది కోలుకున్నారు. 40,353మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,10,352కి చేరింది. అందులో 35,72,022మంది కోలుకున్నారు.



# అమెజాన్ అడవుల్లో కూలిన విమానం

## 17 రోజుల తర్వాత సురక్షితంగా నలుగురు పిల్లలు

**న్యూయార్క్, మే18:** భూమి మీద నూకలుంటే ఎంత పెద్ద ప్రమాదం నుంచైనా బతికి బట్టకట్టవచ్చు. ఇది మన పెద్దలు చెప్పే సామెత. అచ్చం అలాంటి సంఘటనే కొలంబియాలో జరిగింది. విమానంలో వెళుతుండగా అది అమెజాన్ అటవీ ప్రాంతంలో కూలడంతో ముగ్గురు దుర్మరణం పాలయ్యారు. ఈ ఘటనలో విమానంలో ప్రయాణిస్తున్న 11 నెలల చిన్నారి సహా మరో ముగ్గురు పిల్లలు ప్రాణాలతో బయటపడ్డారు. సహాయక చర్యలు చేపట్టిన కొలంబియా సైన్యం వారిని 17 రోజుల తర్వాత సురక్షితంగా బయటికి తీసుకువచ్చారు. విమానంలో మొత్తం ఏడుగురు ప్రయాణిస్తుండగా ప్రమాదంలో ముగ్గురు మరణించారు. ఇందులో మిగిలిన నలుగురు చిన్న పిల్లలే కావడం గమనార్హం. వీరిలో 13 ఏళ్లు, 9 ఏళ్లు, 4 ఏళ్ల పిల్లలతో పాటు 11 నెలల చిన్నారి ఉంది. విమాన ప్రమాదంలో ఈ చిన్నారులు ప్రాణాలతో బయట పడటం అందర్ని ఆశ్చర్యంలో ముంచెత్తింది. అయితే వీరు ప్రమాదం నుంచి బయటపడినట్లు విమాన పైలట్ సైన్యానికి చెప్పి తుది శ్వాస విడిచినట్లు విమాన యజమాని తెలిపారు. నలుగురు పిల్లలు సురక్షితంగా ఉన్నారని వారు పడవ ద్వారా నది ఆవలి ఒడ్డుకు వెళ్లినట్లు చెప్పాడని చెప్పారు. అయితే ఆ నలుగురు చిన్నారులను గుర్తించినట్లు సైన్యం అధికారిక ప్రకటన విడుదల చేయలేదని స్థానిక మీడియా వెల్లడించింది. విమానం కూలిన ఘటనపై కొలంబియన్ ప్రభుత్వం సహాయక చర్యలకు ఆదేశించింది. రంగంలోకి దిగిన మూడు సైనిక హెలికాప్టర్లు అమెజాన్ అడవుల్లో శోధన చేశాయి. దీంతో 100 మందికిపైగా సైనికులు, స్నిఫ్ఫర్ డాగ్స్ సహాయంతో అమెజాన్ అడవుల్లో ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. సైన్యం మూడు మృతదేహాలను కనుగొంది. ఇందులో ఒకరు విమాన పైలట్ కాగా మరో ఇద్దరు ప్రయాణికులు ఉన్నారు. మృతుల్లో ఉన్న ఒక మహిళ ప్రస్తుతం దొరికిన నలుగురు పిల్లలకు తల్లి అని గుర్తించారు. గాలింపు చర్యలకు సంబంధించి భద్రతా బలగాలు మే 17న కొన్ని ఫోటోలు విడుదల చేశాయి. ఇందులో చెట్లపైన ఉన్న కొమ్మల మధ్యలో తలకు కట్టుకునే వస్త్రం లభించింది. చిన్నపిల్ల పాలడబ్బా, ఫ్రూట్స్ లభ్యమయ్యాయని తెలిపారు. ఈ ఘటనపై కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో ట్విటర్ వేదికగా స్పందించారు. సైన్యం చేపట్టిన ముమ్మర గాలింపు తర్వాత నలుగురు చిన్నారులను సురక్షితంగా వెలికి తీశామని తెలిపారు.

# ప్రపంచదేశాల్లో 68.85 కోట్లకుపెరిగిన వైరస్‌కేసులు

## 68.76 లక్షలకు చేరుకున్న వైరస్ మరణాలు

**జెనీవా, మే 18:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు మళ్లీపెరుగుతున్నాయి. వైరస్‌కు తోడు ఇన్‌ఫ్లుయేంజాకేసులు కూడాపెరుగుతుండటంతో పలురకాలుగా ఉప వేరియంట్లు వెలుగులోకి రావడంతోప్రజల్లో కంగారు పెరిగింది. ప్రపంచ వ్యాప్తంగా గురువారం నాటికి 68.85 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.76 లక్షలమంది చనిపోయారు. మరో 38,578 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.09 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.07 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.91 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 20.57 లక్షలమందిచనిపోయారు. మరో 5905 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.51 కోట్లకుపైగా ఉంటే మరో 19.91 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.64 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 16.31 లక్షలమందిచనిపోయారు. మరో 6310 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 12.22 కోట్లకపైగా నమోదుకాగా మరో 25.49 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.72 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.45 లక్షలమందిచనిపోయారు. మరో 15,603 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.08 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.47 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.86 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.55 లక్షలమంది చనిపోయారు. మరో 10,123 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 8.57 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే వైరస్‌తో బాధపడుతున్నారు.

# ఇమ్రాన్‌ను 31 దాకా అరెస్టు చేయొద్దు:కోర్టు

**ఇస్లామాబాద్, మే 18:** పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌పై మే 9 తర్వాత దాఖలైన ఏ కేసులోనూ మే 31 వరకు అరెస్ట్ చేయొద్దని పాకిస్తాన్ అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. పాకిస్తాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ చీఫ్ ఇమ్రాన్‌ఖాన్ ప్రభుత్వం తనను మళ్లీ అరెస్టు చేయబోతుందనే అనుమానంతో కోర్టును ఆశ్రయించారు. ఇమ్రాన్ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. ఇమ్రాన్‌ఖాన్, ప్రభుత్వం తరపు న్యాయవాదులు వాదనలు విన్న జస్టిస్ మియాంగుల్ హాసన్ ఔరంగజేబ్ ఖాన్ ఇమ్రాన్ విజ్ఞప్తిని అంగీకరించారు. ఈ వాదనల సమయంలో ఇమ్రాన్ ఖాన్ కోర్టుకు హాజరు కాలేదు. ఆయన తరఫున గోహర్ ఖాన్ వాదనలు వినిపించారు. ఇమ్రాన్‌ఖాన్‌పై నమోదైన అన్ని కేసుల వివరాలను కోరుతూ పిటిఐ దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు విచారిస్తోంది. పిటిఐ చీఫ్‌పై దేశవ్యాప్తంగా 100కు పైగా కేసులు నమోదయ్యాయని ఖాన్ పార్టీ చెబుతోంది. అల్ ఖాదిర్ ట్రస్ట్ అవినీతి కేసులో ఇమ్రాన్ ఖాన్‌కు ఇస్లామాబాద్ హైకోర్టు గత శుక్రవారం రెండు వారాల పాటు ప్రొటెక్టివ్ బెయిల్ మంజూరు చేసింది. మే 17 వరకు దేశంలో ఎక్కడా నమోదైన కేసులోనూ ఆయన్ను అరెస్ట్ చేయకుండా ఆదేశాలు ఇచ్చింది. ఇస్లామాబాద్ హైకోర్టు కూడా అలాంటి కేసులకు సంబంధించిన అన్ని వివరాలను అందించాలని ఆదేశించింది. దీంతో ఇమ్రాన్ ఖాన్‌కు కొంత ఊరట లభించింది. మే 9న ఇస్లామాబాద్ హైకోర్టు ప్రాంగణంలో ఇమ్రాన్‌ఖాన్‌ను అరెస్టు చేశారు. అయితే ఆయన్ను అరెస్టు చేయడం చట్టవిరుద్ధం అని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. 10వ తేదీన కోర్టు తీర్పు వెల్లడించింది. అప్పుడు ఆయనకు బెయిల్ లభించినా మళ్లీ అరెస్ట్ చేస్తారన్న భయంతో గంటల తరబడి హైకోర్టు ఆవరణలోనే ఉన్నారు. శనివారం లాహోర్ ఇంటికి వెళ్లినట్లు అక్కడి మీడియా సంస్థలు ప్రసారం చేశాయి.



# జ్ఞానవాపి శివలింగం కార్బన్ డేటింగ్ మసీదు కమిటీ పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ

**న్యూఢిల్లీ, మే 18:** ఉత్తరప్రదేశ్‌లోని జ్ఞానవాపి మసీదు ప్రాంగణంలో కనిపించిన శివలింగం వయసును నిర్ధారించేందుకు కార్బన్‌డేటింగ్ నిర్వహించాలని అలహాబాద్ హైకోర్టు జారీ చేసిన ఆదేశాలను జ్ఞానవాపి మసీదు నిర్వహణ కమిటీ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. దీనిపై శుక్రవారం విచారణ జరిపేందుకు సర్వోన్నత న్యాయస్థానం అంగీకరించింది. గత ఏడాది నిర్వహించిన వీడియోగ్రాఫిక్ సర్వేలో ఈ శివలింగం బయటపడిన సంగతి తెలిసిందే. అయితే ఇది శివలింగంకాదని, ఫౌంటెన్ అని ముస్లిం పక్షం వాదిస్తోంది. ఈ పిటిషన్‌ను త్వరగా విచారించాలని జ్ఞానవాపి మసీదు నిర్వహణ కమిటీ తరఫున సీనియర్ అడ్వకేట్ హుజెఫా అహ్మది భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ ధర్మాసనాన్ని కోరారు. అపీలు పెండింగ్‌లో ఉండగా అలహాబాద్ హైకోర్టు ఆదేశాలు జారీ చేసిందని, తీర్పు రిజర్వు అయి, పెండింగ్‌లో ఉన్నప్పుడు కార్బన్ డేటింగ్ కోసం మరో దరఖాస్తు దాఖలు చేశారని చెప్పారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపేందుకు సిజెఐ మొగ్గు చూపారు. కానీ అదే రోజు సైంటిఫిక్ సర్వే ప్రారంభమవుతుందని హుజెఫా చెప్పడంతో, దీనిపై మే 19న విచారణ జరుపుతామని చెప్పారు. అంతకుముందు హిందూ పక్షం కూడా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అలహాబాద్ హైకోర్టు తీర్పుపై కెవియట్ దాఖలు చేసింది. హైకోర్టు మే 12న ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ దాఖలయ్యే పిటిషన్లపై వాదన వినకుండా ఆదేశాలను జారీ చేయరాదని కోరింది.



# 14 రంగాల్లో పెట్టుబడులకు అద్భుతమైన అవకాశాలు

- తెలంగాణలో నూతన ఆవిష్కరణలకు అనువైన వాతావరణం
- న్యూయార్క్‌లో ఇన్వెస్టర్ రౌండ్‌టేబుల్ సమావేశంలో మంత్రి కెటిఆర్

**హైదరాబాద్ మే 18, ప్రభాతవార్త:** ఇండియాలో పెట్టుబడులు పెట్టాలనుకునే వారికి తెలంగాణాలోనే ఏకైక గమ్యస్థానం అని ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి కె.తారకరామారావు అన్నారు. ప్రగతిశీల పారిశ్రామిక విధానాలతో పాటు నూతన ఆవిష్కరణలకు అనువైన వాతావరణం కలిగిన తెలంగాణలో 14 రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయన్నారు. కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా, అమెరికా-ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్ ఫోరం సంయుక్తంగా న్యూయార్క్‌లో నిర్వహించిన ఇన్వెస్టర్ రౌండ్ టేబుల్ సమావేశానికి మంత్రి కెటిఆర్ సమావేశం అయ్యారు. న్యూయర్ నగరంతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ గుర్తుచేసుకున్నారు. తాను ఇక్కడే చదవుకున్నానన్న కెటిఆర్ కొంత కాలం ఉద్యోగం చేశానన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో న్యూయార్క్‌లోని భారత కాన్సుల్ జనరల్ రణధీర్ జైస్వాల్, అంతర్జాతీయ దిగ్గజ సంస్థల వ్యాపార విస్తరణ ప్రణాళికల లిస్టులో తెలంగాణే టాప్‌గా ఉందన్నారు. డైనమిజంలో తెలంగాణ కోసం కెటిఆర్ పనిచేస్తున్నారంటూ ప్రశంసించారు. అద్భుతమైన హైదరాబాద్ సంస్కృతి, ఆహ్లాదకర వాతావరణం ఎవరినైనా ఆకర్షిస్తుందని రణధీర్ జైస్వాల్ అన్నారు.

**వింగ్ ష్యూర్‌తో సమావేశం**

మంత్రి కెటిఆర్‌తో వింగ్ ష్యూర్ కంపెనీ వ్యవస్థాపకులు అవిబసు న్యూయార్క్‌లో సమావేశం అయ్యారు. వ్యవసాయం, అనుబంధ రంగాల భీమా, ఆర్థిక రంగాల్ల ఉన్న వ్యాపార అవకాశాలపై చర్చించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సన్నకారు రైతులు, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల భీమా సంబంధిత సాంకేతిక సేవలను మరింత మెరుగుపరిచే అంశాల్లో వింగ్ ష్యూర్ పనిచేస్తుంది. అదేవిధంగా ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ కంపెనీ ఆరోన్ క్యాపిటల్ చైర్మన్ డేవిడ్ వోల్ఫ్ నేతృత్వంలోని ఉన్నతస్థాయి బృందం మంత్రి కెటిఆర్‌తో సమావేశం అయింది. తెలంగాణలోని పెట్టుబడుల అనుకూల వాతావవరణం, వినూత్న ఆవిష్కరణలకు ఊతమిచ్చే వ్యవస్త, అత్యాధునిక మౌలిక వసతులు, మంచి నైపుణ్యం కల మానవ వనరుల గురించి కెటిఆర్ వివరించారు. తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం ఏర్పరుచుకోవడానికి ఈ సమావేశం నాంది పలికిందన్నారు.

విలీనాలు, క్యాపిటల్ ఫార్మేషన్స్, ఫైనాన్సింగ్, అడ్వైజరరీ సర్వీసుల రంగాల్లోని ఆరోన్ క్యాపిటల్ అగ్రగామి సంస్థ మీడియా, హెల్త్ కేర్, లైఫ్ లైన్సెస్, కంజ్యూమర్ ఉత్పత్తులను, ఫుడ్ బేవరేజెస్, పారిశ్రామిక సాంకేతిక, రియల్ ఎస్టేట్ రంగాలకు చెందిన ఎన్నో కంపెనీలు ఈ సంస్థకు క్లైయింట్స్‌గా ఉన్నారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్, ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్, ఎన్ఆర్ఐ వ్యవహారాల ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, తెలంగాణ లైఫ్ సైన్సెస్ చీఫ్ ఎం.నాగప్పన్, తెలంగాణ డిజిటల్ మీడియా వింగ్ కొణతం దిలీప్ పాటు చీఫ్ రిలేషన్ అధికారి అమరనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.



# వరకట్నం తీసుకుంటే డిగ్రీ పట్టా రద్దు!

## అమలుచేసే దిశగా తెలంగాణ సర్కార్

### ఇప్పటికే దీనిపై అధికారుల అధ్యయనం

**హైదరాబాద్, మే 18, ప్రభాతవార్త:** ఆడపిల్లలల వివాహ విషయంలో త్వరలో తెలంగాణ సర్కార్ సంచలన నిర్ణయం తీసుకోబోతోంది. పెళ్లి చేసుకునేందుకు పెండ్లికుమార్తె తల్లిదండ్రుల వద్ద వరకట్నం తీసుకుంటే సంబంధిత వరుడి డిగ్రీ పట్టాను రద్దు చేసే ఆలోచన చేస్తున్నట్లు తెలియవచ్చింది. దీనికి సంబంధించిన ప్రతిపాదలు, మార్గదర్శకాలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. చట్ట ప్రకారం వరకట్నం తీసుకోవడం నేరం అయినా, ఆడపిల్ల తల్లిదండ్రులు వివాహ సమయంలో అల్లుడికి వరకట్నం ఇవ్వడం ఎప్పటి నుంచో ఆచారం కొనసాగుతోంది. తమ తాహతుకు లోబడి కొందరు అయితే, అంతకుమించి మరికొందరు పెళ్లికుమార్తె వద్ద వరకట్నం మాట్లాడుకున్న తర్వాతే వివాహం కుదుర్చుకుంటున్నారు. అయితే ఇటీవల హైకోర్టు విడాకుల విషయంలో సంచలన తీర్పునివ్వడం చర్చనీయాంశమైంది.

ఇక కేరళ ప్రభుత్వం వరకట్నం తీసుకునేవారి డిగ్రీ పట్టా రద్దు చేసే విధానాన్ని అమలు చేస్తోంది. రెండేళ్ల క్రితం కేరళలో వరకట్న వ్యతిరేక విధానం అమల్లోకి తీసుకొచ్చినప్పటి నుండి యువత, వారి తల్లిదండ్రుల వైఖరిలో వరకట్నం పట్ల మార్పు వచ్చింది. ఈ నేపధ్యంలో తెలంగాణలో కూడా ఈవిధానాన్ని అమల్లోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం పట్టుదలతో ఉన్నట్లు సమాచారం. ఈ విషయమై ఇప్పటికే తెలంగాణ అధికారులు కేరళ ప్రభుత్వం అమలు చేస్తున్న వరకట్న వ్యతిరేక విధానాన్ని అధ్యయనం కూడా చేశారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీల్లో ఇదే విధానాన్ని అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మహిళా కమిషన్‌కు ప్రతిపాదనలు కూడా అందాయి. ఈ విషయమై ఉన్నత విద్యా మండలితో పాటు, మహిళా శిశు సంక్షేమ శాఖతో సమావేశం నిర్వహించి వరకట్న వ్యతిరేక విధానాన్ని అధికారికంగా ప్రకటించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

ఇదే సమయంలో కట్నం తీసుకుంటే అటువంటి వారి డిగ్రీ పట్టాను రద్దు చేసేందుకు కూడా తెలంగాణ సర్కార్ సిద్దమవుతున్నట్లు అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది.

# తెలంగాణలో ఆక్యుజెన్ సంస్థ

## పరిశోధన, అభివృద్ధి కేంద్రం ఏర్పాటుకు సానుకూలం

### మంత్రి కెటిఆర్‌తో సంస్థ చైర్మన్ శంకర్ ముసునూరి సమావేశం

**హైదరాబాద్ మే 18, ప్రభాతవార్త:** అమెరికాలోని పెన్సిల్వేనియా కేంద్రంగా పనిచేస్తున్న బయోటెక్నాలజీ కంపెనీ ఆక్యుజెన్ హైదరాబాద్‌లో తన రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్‌ని ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకుంది. జీన్ థెరపి, రీజనరేటివ్ సెల్ థెరిపి వ్యాక్సిన్ల తయారీకి సహకారం అందించడం వంటి ముఖ్యమైన కార్యకలాపాలను ఈ కేంద్రం నుంచి నిర్వహించనుందని అమెరికా పర్యటనలో ఉన్న మంత్రి కె.తారకరామారావుతో కంపెనీ చైర్మన్ శంకర్ ముసునూరి, సిఈఓ అరుణ్ ఉపాధ్యాయ తదితరులు సమావేశం అయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేయబోయే పరిశోధన, అభివృద్ధి కేంద్రంతో తన కంపెనీ ఒక గ్లోబల్ సంస్తగా ఆవిర్భవిస్తుందని, భారతదేశంలో తమ కార్యకలాపాలను విస్తరించేందుకు ఇదో అద్భుత అవకాశం అని ఆక్సుజెన్ చైర్మన్ అండ్ సిఈఓ శంకర్ ముసునూరి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేయడం పట్ల హర్షం వ్యక్తం చేసిన ఆయన తెలంగాణ ప్రభుత్వానికి దన్యవాదాలు తెలిపారు.

ఆక్సుజెన్ కంపెనీని హైదరాబాద్ నగరానికి సాదరంగా ఆహ్వానిస్తున్నామని మంత్రి కెటిఆర్ పేర్కొన్నారు. హైదరాబాద్‌లో అద్భుతమైన బయోటెక్ పరిశ్రమలు, ఆ రంగానికి అవసరమైన నైపుణ్యాలు రాష్ట్రంలో ఉన్నందున దేశీయ, అంతర్జాతీయ సంస్థలు నగరంలో పెద్ద ఎత్తున రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి కెటిఆర్ తెలిపారు. సెల్, జీన్ థెరిపి కేంద్రంగా తమ కార్యకలాపాలను నిర్వహించనున్న ఆక్సుజెన్ సంస్థ ఆర్ అండ్ డి సెంటర్ ద్వారా హైదరాబాద్ నగరంలో లైఫ్ సైన్సెస్ రంగం పూర్తిగా బలపడుతుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేసిన మంత్రి 2030 నాటికి తెలంగాణ బయోటెక్ ఈకో సిస్టం 250 మిలియన్ డాలర్ల స్థాయికి చేరుతుందన్న విశాస్వాన్ని వ్యక్తం చేశారు. తమ పరిశోదన అభివృద్ధి కేంద్రాన్ని తెలంగాణలో ఏర్పాటు చేసేందుకు సంపూర్ణం సహకారం అందించిన తెలంగాణ ప్రభుత్వానికి దన్యవాదాలు తెలుపుతున్నామని కంపెనీ ఇండియా ప్రతినిధి అజయ్ పోట్లూరి తెలిపారు.



అవార్డును అందజేస్తున్న ప్రతినిధులు

# శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు 'గోల్డ్' పురస్కారం

**శంషాబాద్, మే 18, ప్రభాతవార్త:** శంషాబాద్ జిఎంఆర్ అంతర్జాతీయ విమానాశ్రయం, ఎయిర్‌పోర్ట్స్ కౌన్సిల్ ఇంటర్నేషనల్ గ్రీన్ ఎయిర్‌పోర్ట్స్ రికగ్నిషన్ -2023 కార్యక్రమంలో గోల్డ్ పురస్కారాన్ని గెలుచుకుంది. హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనకు ఆసియా-పసిఫిక్ ప్రాంతంలోని 15-35 మిలియన్ ప్రయాణికుల ఎంపిపి ఏ విభాగంలో ఈ అవార్డును గెలుచుకుంది. జిఎంఆర్, హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం 2018 నుండి ఈ అవార్డును గెలుచుకోవడం ఇది వరుసగా ఆరోసారి. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను దశలవారీగా నిర్మూలించడానికి కట్టుబడిన కేంద్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా, ఉద్యోగులు, భాగస్వాములు, సర్వీస్ ప్రొవైడర్లతో కలిసి సింగిల్-యూజ్ ప్లాస్టిక్ నిర్మూలన కోసం విస్తృతంగా పనిచేసింది. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల పర్యావరణ ప్రభావంపై అనేక అవగాహన సెషన్‌లను నిర్వహించి, సుస్థిరమైన విధానాలను అనుసరించేవిధంగా వారిని ప్రోత్సహించింది. రిటైలర్లు బయోడిగ్రేడబుల్ బాక్స్‌లు, కవర్‌లను ఉపయోగించడం ప్రారంభించారు. ఇది కాకుండా, హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ద్వారా జూట్ బ్యాగులు వంటి పర్యావరణ అనుకూల ఉత్పత్తుల వినియోగాన్ని కూడా ప్రోత్సహించింది. ఈ సందర్భంగా ఎయిర్‌పోర్ట్ సిఇఒ జిఆర్ కిషోర్ మాట్లాడుతూ.. పర్యవరణాన్ని పరిరక్షించడానికి మేం చేపట్టే ప్రతి కార్యక్రమం గణనీయమైన ప్రభావాన్ని చూపుతుందని, వాతావరణ మార్పులను తగ్గించడానికి సహాయపడుతుందని అన్నారు.

# కుటుంబకలహాలతో దంపతుల ఆత్మహాత్య

**పాపన్నపేట, మే 18, ప్రభాతవార్త:** కుటుంబకలహాలతో దంపతులు ఆత్మహత్య చేసుకున్న సంఘట మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలోని నార్సింగిలో గురువారం జరిగింది. ఎస్ఐ విజయనారాయణ్ కుమార్ కథనం ప్రకారం... నార్సింగి గ్రామానికి చెందిన దంపతులు దారబోయిన నగేష్ (36), స్వరూప (32) వ్యవసాయ కూలీలుగా పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కొన్ని నెలలుగా ఆర్థిక ఇబ్బందులు ఎదురుకావడంతో ఓ భూస్వామి వద్ద భార్యాభర్తలు నెలవారీజీతంపై పనికి కుదిరారు. అయితే రెండు రోజులుగా వారి మధ్య గొడవ జరిగినట్లు తెలుస్తోంది. బుధవారం సాయంత్రం పాడిఆవులను మేపుతూ మరో మారు గొడవపడి క్షణికావేశంలో అక్కడే ఉన్న వ్యవసాయ బావిలో స్వరూప దూకింది. దాంతో భార్యను కాపాడేందుకు భర్త కూడా దూకాడు. కానీ ప్రాణ భయంతో ఉన్న భార్య స్వరూప భర్తను గట్టిగా పట్టుకోవడంతో ఇరువురు నీటమునిగి మరణించారు. రాత్రికి భార్యాభర్తలు ఇంటికి రాకపోవడంతో గురువారం ఉదయం అటుగా వెళ్లి చూడగా బావిలో దంపతుల మృతదేహాలు నీటిపై తేలియాడుతున్నాయి. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు. ఆ దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు.

# దశాబ్ది ఉత్సవాలను ప్రజలు బహిష్కరించాలి

## ప్రజలను మరోసారి మోసం చేస్తోన్న సిఎం
## మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్

**హైదరాబాద్ మే 18, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలను దశాబ్ది ఉత్సవాల పేరుతో సిఎం కెసిఆర్ మోసం చేయడానికి బయలు దేరుతున్నారని మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ మండిపడ్డారు. గురువారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. దశాబ్ది ఉత్సవాలు కాదు, ఈ పది సంవత్సరాలలో తెలంగాణ ప్రజలకు ఏం చేశారో చెప్పాలన్నారు. తెలంగాణ కోసం 1200 మంది బలిదానాలు చేశారని అన్నారు. సిఎం కెసిఆర్ ఏం తీసుకుని వచ్చారని దశాబ్ది ఉత్సవాలు జరుపుతారంటూ ప్రశ్నించారు.

రైల్వే కోచ్ ఫ్యాక్టరీ తీసుకొచ్చారా? దళిత ముఖ్యమంత్రి ఇచ్చారా? నిరుద్యోగ భృతి ఇచ్చావా? రెండు లక్షల ఉద్యోగాలు ఇచ్చావా అంటూ ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి, ఎక్కడ చూసినా అవినీతి అన్నారు. కర్ణాటకలో 40శాతం కమిషన్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పారన్నారు.

తెలంగాణలో 500శాతం అవినీతేనని, ఇక్కడ ప్రజలు ప్రభుత్వానికి బుద్ధి చెప్తారన్నారు. గిరిజన యూనివర్సిటీ తీసుకు రాలేకపోయారని, పోడు భూములకు పట్టాలు ఇవ్వ లేదన్నారు. ప్రజలను డైవర్ట్ చేసేందుకు దశాబ్ది ఉత్సవాలు చేస్తున్నారన్నారు. గిరిజనులకి, మైనార్టీలకు రిజర్వేషన్లు పెంచినందుకు దశాబ్ది ఉత్సవాలు అంటూ ప్రశ్నించారు. కర్ణాటకలో మంత్రులు ఏవిధంగా ఓడిపోయారో ఇక్కడ కూడా అదేవిధంగా ఓడిపోయారు. దశాబ్ది ఉత్సవాను బహిష్కరించాలన్నారు.

# దోస్త్‌కు 14,259 దరఖాస్తులు

## జూన్ 10 వరకు కొనసాగనున్న రిజిస్ట్రేషన్స్

### 20 నుంచి వెబ్‌ఆప్షన్లు ప్రారంభం

**హైదరాబాద్, మే 18, ప్రభాతవార్త:** డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2023కు గురువారం సాయంత్రం 7 గంటల వరకు 14,259 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలంగాణ ఉన్నత విద్యామండలి ఛైర్మన్, దోస్త్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి తెలిపారు. మొదటి విడత రిజిస్ట్రేషన్‌లను జూన్ 10 వరకు అవకాశం కల్పించారు. రిజిస్ట్రేషన్లు చేసుకున్న వారు రేపటి(శనివారం) నుంచి జూన్ 11 వరకు వెబ్‌ఆప్షన్లకు అవకాశం కల్పించారు. ఈ యేడాది దోస్త్ ద్వారా మూడు విడతల్లో అడ్మిషన్ల ప్రక్రియను పూర్తి చేయనున్నారు. డిగ్రీ మొదటి సంవత్సరంలో బీఏ, బీకామ్, బీఎస్సీ, బీబీఏ, బీసీఏ, బీబీఎంలలో అడ్మిషన్లు ఇవ్వనున్నారు. రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ, పాలమూరు, మహాత్మాగాంధీ, శాతవాహన, మహిళా యూనివర్సిటీల్లో అడ్మిషన్లను దోస్త్ ద్వారా చేపట్టనున్నారు. రాష్ట్రంలోని 1,054 డిగ్రీ కాలేజీల్లో 3,86,544 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 136 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలున్నాయి. మొదటి విడత సీట్ల కేటాయింపు జూన్ 16న చేపట్టనున్నారు. జూన్ 16 నుంచి 25 వరకు ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్‌కు అవకాశమిచ్చారు. రెండో విడత రిజిస్ట్రేషన్(రూ.400తో) జూన్ 16 నుంచి 26 వరకు చేపట్టనున్నారు.

# వేసవి దృష్ట్యా పారిశుధ్య కార్మికుల పనివేళలు మార్పు

**హైదరాబాద్ మే 18, ప్రభాతవార్త:** వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని పారిశుధ్య కార్మికులకు పనివేళలు మార్చినట్లు జిహెచ్‌ఎంసి ఒక ప్రకటనలో తెలిపింది. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున జిహెచ్‌ఎంసి పారిశుధ్య కార్మికులు ప్రతి రోజు ఉదయం 4గంటల నుంచి 5గంటలలోపు బయోమెట్రిక్ హాజరై మధ్యాహ్నం 12గంటల వరకు విధులు నిర్వహించాలని జిహెచ్‌ఎంసి కమిషనర్ లోకేష్ కుమార్ తెలిపారు. ఈ పనివేళలు వేసవికాలం ముగిసే వరకు కొనసాగుతాయని తెలిపారు.

# డీజిల్ ట్యాంకర్ ఎత్తుకెళ్లిన నిందితుల అరెస్టు

- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన ఎస్పీ కోటిరెడ్డి

**వికారాబాద్, మే 18, ప్రభాతవార్త:** డీజిల్ ట్యాంకర్‌ను దారి కాసి డ్రైవర్‌పై దాడి చేసి అట్టి ట్యాంకర్‌ను దొంగిలించిన దుండగులను పట్టుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి తెలిపారు. గురువారం ఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ, సత్యనారాయణ, టాస్క్‌ఫోర్సు సీఐ వెంకటేశంలతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఈ నెల 14వ తేదీ రాత్రి కోహీర్ నుంచి పటాన్‌చెరువు వెళ్తున్న 1000 లీటర్ల గల డీజిల్ ట్యాంకర్‌ను మర్పల్లి మండలం మొగిలిగుండ్ల చౌరస్తా వద్ద నలుగురు వ్యక్తులు నల్లటి కారులో వచ్చి డీజిల్ ట్యాంకర్‌కు అడ్డుపెట్టి డ్రైవర్‌పై దాడీ చేసి ట్యాంకర్‌ను ఎత్తుకెళ్లారు. దీంతో తెల్లవారుజామున ఇస్నాపూర్ గ్రామానికి చెందిన సంగల క్రిష్ణాకుమార్‌రెడ్డి మర్పల్లి పోలీస్‌స్టేషన్‌లో ఈ విషయమై ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు డీఎస్పీ సత్యనారాయణ ఆధ్వర్యంలో 3 బృంధాలుగా ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో గురువారం నింధితులు పరిగి లో సంచరిస్తున్నట్లు మోమిన్‌పేట్ సీఐ వెంకటేశంకు విశ్వసనీయ సమాచారం అందింది. పరిగి సమీపంలోని కోడంగల్ చౌరస్తా వద్ద దాడి చేసిన వారిలో ఎ 1 నింధితుడు మహ్మద్ హాఫీజ్, ఎ 4 నింధితుడు నడిమిదొడ్డి రాజు లను పోలీసులు పట్టుకున్నారు. ఎ 2 నింధితుడు మహ్మద్ ఫయాజ్, ఎ 3 నింధితుడు విడగొట్టి బాబు లతో కలిసి నేరాన్ని చేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. దీంతో ఏ 1 నింధితుడి వద్ద నుంచి టీఎస్29ఎ 2606 నెంబరు గల డీజిల్ ట్యాంకర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీంతో పాటు నింధితులు వినియోగించిన టీఎస్15ఎఫ్‌సీ 4773 నెంబరు గల వర్న కారును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. ప్రస్తుత నేరస్తులైన ఏ2, ఎ 3 నింధితులు పరారీలో ఉన్నారని, వారిని పట్టుకునేందుకు ప్రత్యేక పోలీసు బృంధాలు దర్యాప్తు కొనసాగిస్తున్నాయని ఎస్పీ తెలిపారు.



మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

# పార్టీలోకి ఎవరైనా రావొచ్చు.. రాగానే పదవులు ఇవ్వొద్దు!

### కాంగ్రెస్ సీనియర్ నేత వి.హానుమంతరావు

**హైదరాబాద్ మే 18, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీలోకి ఎవరైనా రావోచ్చునని, కానీ పార్టీలోకి రాగానే పదవులు ఇవ్వవద్దని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. గురువారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాజీవ్‌గాంధీ నన్నున్న ముఖ్యమంత్రి చేయాలని అనుకున్నారని, కానీ నా బ్యాడ్‌లక్ వల్ల ముఖ్యమంత్రి కాలేకపోయానన్నారు. హావా ఎక్కడుంటే అక్కడికి పొలిటిషన్స్ రావాలనుకుంటారని, ఇప్పుడు కాంగ్రెస్ హవా నడుస్తుందన్నారు. కాంగ్రెస్‌లోకి రావాలని చాలామంది అనుకుంటున్నారన్నారు. ఒరిజినల్ కాంగ్రెస్ వాళ్లకు అవకాశాలు ఇవ్వాలని హైకమాండ్‌కి, రేవంత్‌రెడ్డి చెప్తానన్నారు.

# ఇంటర్మీడియట్ విద్యలో సాధారణ బదలీలు చేపట్టాలి

- మంత్రులకు ఇంటర్ విద్య పరిరక్షణ సమితి విజ్ఞప్తి



**హైదరాబాద్, మే 18, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ఇంటర్మీడియట్ విద్యలో పనిచేస్తున్న ఉద్యోగులు, సిబ్బందికి సాధారణ బదలీలను చేపట్టాలని ఇంటర్ విద్యా పరిరక్షణ సమితి మంత్రులకు విజ్ఞప్తి చేశారు. గత 5 ఏళ్లుగా ఇంటర్మీడియట్ విద్యలో ఉద్యోగులకు సాధారణ బదలీలు చేపట్టలేదని కాబట్టి వెంటనే సాధారణ బదలీలను చేపట్టాలని కోరుతూ విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హారీశ్‌రావు, ప్లానింగ్ బోర్డు వైస్‌ఛైర్మన్ బోయిన్‌పల్లి వినోద్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చినట్టు పరిరక్షణ సమితి రాష్ట్ర కన్వీనర్లు మాచర్ల రామకృష్ణ గౌడ్, డాక్టర్ కొప్పిశెట్టి సురేష్ తెలిపారు. మంత్రులను కలిసిన వారిలో సంఘం నాయకులు రమణారెడ్డి, మనోహర్, శైలజారెడ్డి, శోభన్ బాబు, శ్రీనివాస్, సంగీత, మంజు నాయక్, ఉదయశ్రీ తదితరులు ఉన్నారు. క్రమబద్దీకరణకు సహకరించినందుకు మంత్రులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. గత 5 ఏళ్లగా ఇంటర్మీడియట్ విద్యలో సాధారణ బదలీలు లేకపోవడంతో ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని నాయకులు తెలిపారు. కాంట్రాక్ట్ అధ్యాపకుల క్రమబద్దీకరణలో కొన్ని సమస్యలతో మిగిలిన ఓకేషనల్, పాస్ డివిజన్, డిగ్రీ కళాశాల అడిషనల్ క్వాలిఫికేసన్ కాంట్రాక్ట్ లెక్చరర్స్, 58 సంవత్సరాలు దాటిన కాంట్రాక్ట్ లెక్చరర్స్‌ను కొనసాగించడం వంటి సమస్యలను పరిష్కరించాలని కోరినట్టు నాయకులు తెలిపారు. సానుకూలంగా స్పందించిన మంత్రులు ఎవరూ కూడా అధైర్య పడవద్దని.. అందరికీ న్యాయం జరుగుతుందని త్వరలోనే ఉద్యోగుల సాధారణ బదలీలు చేపడతామని, కాంట్రాక్ట్ అధ్యాపకుల క్రమబద్దీకరణకు కృషి చేస్తామని హామీ ఇచ్చారని ఇంటర్ విద్యా పరిరక్షణ సమితి నాయకులు తెలిపారు.

# వానకాలంలో వరి 1001 సాగు చేయొద్దు

## రైతులకు కలెక్టర్ ఆదేశాలు

**హైదరాబాద్ మే 18, ప్రభాతవార్త:** రానున్న వానాకాలం సీజనులో వరి సాగుపై నఆంక్షలు ప్రారంభమయ్యాయి. ఏ రకాన్ని సాగు చేయాలో అనే స్వేచ్ఛ రైతులకు లేకుండా పోయింది. ఈ నిర్ణయం ముఖ్యంగా సన్న, చిన్న, మధ్యతరగతి, కౌలు రైతుల పట్ల శాపంగా పరిణమించింది. వానాకాలంలో వరి పంటకు సంబంధించి 1001 రకాన్ని సాగు చేయెద్దని మహబూబాబాద్ జిల్లా కలెక్టరు జిల్లా వ్యవసాయ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలియవచ్చింది. 1001 వరి రకం దొడ్డు ధాన్యం కావడం వల్ల రా రైస్ క్వింటాలుకు 70 శాతం కూడా రావడం లేదని జిల్లాలోని రైస్ మిల్లర్లు కలెక్టరు దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. ఇందువల్ల తాము తీవ్రంగా నష్టాలపాలవుతున్నామని, దీన్ని సాగు చేయకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీంతో జిల్లా కలెక్టరు 1001 వరి రకాన్ని సాగు చేయవద్దని ఉత్తర్వులు ఇచ్చారు. జిల్లాలో 1001 వరి రకాన్ని సాగు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులకు స్పష్టం చేశారు. విత్తనాల షాపుల్లో కూడా 1001 వరి రకం విత్తనాలు అమ్మకాలు చేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కాగా తెలంగాణలో 1001 వరి రకం పైనే రైతులు ఎక్కువ మక్కువ చూపడం సర్వసాధారణంగా జరుగుతోంది. ప్రధానంగా సన్న, చిన్న, మధ్య తరగతి వర్గాలకు చెందిన రైతులు సన్న రకం వరి రకాలను సాగు చేయడం అంటే తలకు మించిన భారంగా పరిణమిస్తోంది. దొడ్డు రకాలకన్నా సన్న రకాలకు ఎక్కువ పెట్టుబడి పెట్టాల్సి రావడవమే కాకుండా, తక్కువ దిగుబడి, పంట కాలం ఎక్కువ రోజులు కావడం తదితర కారణాలతో చిన్న రైతులు, కౌలు రైతులు 1001 రకం వరినే సాగు చేస్తున్నారు.

# బిసిల డిమాండ్లు, సమస్యలను పరిష్కరించండి

## సిఎం కెసిఆర్‌కు ఎంపి ఆర్.కృష్ణయ్య లేఖ

**హైదరాబాద్, మే 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నెలకొన్ని బిసిల డిమాండ్లు, సమస్యలను పరిశీలించి అవి నెరవేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి. ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం 12డిమాండ్లతో కూడిన లేఖను సిఎం కెసిఆర్‌కు రాశారు. ముఖ్యంగా గత 9ఏళ్లుగా బిసి కార్పొరేషన్ ద్వారా ఎలాంటి రుణాలు అందడం లేదన్నారు. 2017 ఎన్నికల ముందు రుణాలు ఇస్తామని 5లక్షల 77వేల దరఖాస్తులు తీసుకున్నారని ఇప్పటివరకు ఎలాంటి రుణాలు అందజేయలే దన్నారు. అలాగే ప్రభుత్వం 271 గురుకులాలు మంజూరు చేసినప్పటికీ ఒక్కదానికీ సొంతభవనం నిర్మించలేదని వాటన్నింటికి సొంతభవనాలు నిర్మించాలన్నారు. ఇంజనీరింగ్ మెడిసిన్, పిజి, కోర్సుల్లో చదివే విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ ఎస్సీ, ఎస్టీల్లాగానే బిసిలకు పూర్తిగా ఫీజులు చెల్లించాలన్నారు. అలాగే పక్క రాష్ట్రంలో 11మంది బిసి మంత్రులు ఉంటే తెలంగాణలో ముగ్గురు మాత్రమే బిసిలున్నారని వారి సంఖ్యను మరింత పెంచాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా బిసి కమిషన్, బిసి కార్పొరేషన్ ఎండి పోస్టులను భర్తీ చేయాలని అలాగే రాష్ట్రంలో బిసిబంధు పెట్టి ప్రతి కుటుంబానికి 10లక్షలు ఇవ్వాలని సిఎంకు రాసిన లేఖలో కృష్ణయ్య పేర్కొన్నారు.

# నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్‌లకు 2,716 మంది ఎంపిక

## 93 శాతం ఎంపికైన విద్యార్థులు
## ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ కృష్ణారావు

**హైదరాబాద్, మే 18, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం నుంచి నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు 2,716 మంది ఎంపికైనట్టు ప్రభుత్వ పరీక్షల సంచాలకులు ఏ కృష్ణారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్ఎంఎంఎస్‌కు ఎంపికైన వారి లిస్టును డీఎస్ఈ.తెలంగాణ.జీవోవి.ఇన్ వెబ్‌సైట్‌లో ఎంపికైన విద్యార్థుల వివరాలను అప్‌లోడ్ చేసినట్టు తెలిపారు. రాష్ట్రానికి కేటాయించిన 2921 మందికి గానూ 2716 మంది ఎంపికైనట్టు తెలిపారు. పరీక్షకు 31807 మంది హాజరయ్యారు. గత ఏడాది కంటే ఈ ఏడాది ఎంపికైన విద్యార్థుల సంఖ్య పెరిగిందని తెలిపారు. గత ఏడాది 2441 మంది ఎంపిక కాగా.. ఈ ఏడాది 2716 మంది ఎంపికయ్యారు. గత ఏడాది రాష్ట్ర కోటాలో 84 శాతం మంది ఎంపిక కాగా.. ఈ ఏడాది 93 శాతం మంది ఎంపికయ్యారని కృష్ణారావు తెలిపారు.

**ఎస్ఎస్‌సీ రీవెరిఫికేషన్, రీకౌంటింగ్‌కు**

**25 వరకు అవకాశం: కృష్ణారావు**

ఏప్రిల్ 4 నుంచి 13 వరకు జరిగిన ఎస్ఎస్‌సీ వార్షిక పరీక్షల్లో మార్కుల రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు దరఖాచేస్తు చేసుకోవాలనుకునే వారికి గడువును ఈ నెల 25 వరకు అవకాశం కల్పించినట్టు ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ కృష్ణారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రీవెరిఫికేషన్‌కు సబ్జెక్టుకు రూ. 1000 చెల్లించాలని.. రీకౌంటింగ్‌కు రూ. 500 చొప్పున ఒక్కో సబ్జెక్టుకు చెల్లించాలని సూచించారు.

## నిఖత్‌జరీన్‌కు రూ.2కోట్లు సాయం ప్రకటించిన సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 18:** బాక్సింగ్ చాంపియన్ నిఖత్ జరీన్‌కు ఒలింపిక్స్ శిక్షణ,సన్నాహాల కోసం రూ.2కోట్ల అర్థిక సాయాన్ని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రకటించారు. గురువారం నిఖత్ జరీన్ నూతన సచివాలయ భవనానికి వెళ్లి సిఎం కెసిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. రాబోయే ఒలింపిక్స్ క్రీడల్లో స్వర్ణాన్ని సాధించి తెలంగాణ సహా భారతదేశ ఘనకీర్తిని మరోసారి ప్రపంచానికి చాటి చెప్పాలని సిఎం ఆకాంక్షించారు. ఇప్పటికే పలు ప్రపంచ వేదికలపై విజయాలను సొంతం చేసుకుంటూ దేశ ప్రతిష్టను ఇనుమడింప చేసిన నిఖత్ జరీన్‌కు రాబోయే ఒలింపిక్ పోటీల్లో పాల్గొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. శిక్షణ,కోచింగ్,రవాణా తదితర ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఇందుకోసం రూ.2కోట్లు ప్రకటించిన సిఎం కెసిఆర్... తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ఆదేశించారు.

## పలు ప్రాంతాలకు వర్ష సూచన

### రెండు రోజులపాటు పెరగనున్న ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్, మే 18, ప్రభాతవార్త :** తెలంగాణలో భానుడి ప్రతాపంతో అల్లాడిపోతున్న ప్రజలకు వాతావరణ శాఖ ఊరట కలిగించే సమాచారాన్ని అందించింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు వర్ష సూచన ఉన్నట్లు తెలిపింది. రాష్ట్రంలో శుక్రవారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని వివరించింది. మరో రెండు రోజుల పాటు భారీ ఎండలు ఉంటాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. 2 నుండి 4 డిగ్రీల పాటు అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని స్పష్టం చేసింది. గురువారం కొత్తగూడెం జిల్లా జూలూరుపాడులో 46.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అయితే తదుపరి శనివారం నుండి రెండు రోజుల పాటు రాష్ట్రంలో అక్కడక్కడా తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే వీలున్నట్లు హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించింది. ముఖ్యంగా దక్షిణ తెలంగాణ జిల్లాల్లో కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. మరోపక్క గత కొన్ని రోజుల నుండి రాష్ట్రంలో దంచి కొడుతున్న ఎండలతో ప్రజలు అల్లాడిపోతున్నారు. వివిధ ప్రాంతాల్లో మాడు పగిలేలా భానుడు ప్రతాపం చూపించగా, కొన్ని చోట్ల 46 డిగ్రీల సెల్సియస్ గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు-15

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 18:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లిగా పెరుగుతున్నాయి. గురువారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 15 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,44,098పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 4441మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,88,80,462 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,39,879 మంది కోలుకోగా (99.50శాతం) గురువారం 22 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 108కు చేరింది. గురువారం జిహెచ్‌ఎంసి పరిధిలో మందికి పాజిటీవ్‌గా నమోదు అయింది.

## 111 జిఒ ఎత్తివేత హర్షణీయం

### చేవెళ్ల ఎంపి రంజిత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 18:** రాష్ట్ర కేబినెట్ సమావేశంలో 111 జిఒ ఎత్తి వెయ్యడంపై చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు డాక్టర్ జి. రంజిత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. 1996లో హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ పరిరక్షణ కోసం అప్పటి ప్రభుత్వం 111జిఓ తీసుకువచ్చిందన్నారు. ఈ జీవోతో ంరెండు జలాశయాలకు 10 కి.మీ. పరిధిలో 84 గ్రామాల్లో అంక్షలు అమలు అవుతుండగా,. ఈ జీఓను ఎత్తివేసేం దుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో 84 గ్రామాల ప్రజ లకు ఎంతో మేలు చేకూరనుందని పేర్కొన్నారు. గత పార్లమెంట్ ఎన్ని కల ప్రచారంలో భాగంగా సిఎం కెసిఆర్ తాను ప్రధానంగా 111 జీఓ ఎత్తి వేస్తామని హామీ ఇచ్చామన గుర్తు చేశారు. ఈ నిర్ణయం తీసుకోవడంతో ఎంపీ రంజిత్‌రెడ్డి సిఎం కెసిఆర్‌కు, మంత్రిమండలికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఇవేం ఉత్తర్వులు.. గంగిరెడ్డి బెయిల్ రద్దుపై సుప్రీంకోర్టు అసహనం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 18:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడు ఎర్ర గంగిరెడ్డి బెయిల్ రద్దు సందర్భంగా తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) జస్టిస్ డివై చంద్రచూడ్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. బెయిల్ రద్దు చేసి జూన్ 30 తర్వాత మళ్లీ బెయిల్ ఇవ్వాలని వెంటనే ఉత్తర్వులు ఇవ్వడంపై సీజేఐ ఆశ్చర్యం వెలిబుచ్చారు. ఇవేం ఉత్తర్వులు అంటూ అసహనం వ్యక్తం చేస్తూ ప్రతివాదులకు నోటీసులు జారీ చేశారు. వివేకా హత్య కేసులో నిందితుడు (ఏ1) ఎర్ర గంగిరెడ్డి బెయిల్ రద్దు ఉత్తర్వుల షరతును ఆయన కుమార్తె సునీత సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. హంతకులు బయట ఉంటే తప్పుడు సంకేతాలు వెళ్తాయని సునీత పిటీషన్‌లో పేర్కొన్నారు. దీనిపై విచారణ చేపట్టిన సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం... విచారణను వెకేషన్ బెంచ్‌కు బదిలీ చేసింది. సుప్రీంకోర్టు వెకేషన్ బెంచ్ వచ్చేవారం పిటీషన్‌పై విచారణ జరపనుంది. వివేకా హత్య కేసులో ఏ1గా ఉన్న ఎర్రగంగిరెడ్డి బెయిల్‌పై బయట ఉండటం వల్ల కేసు దర్యాప్తునకు ఆటంకం కలుగుతోందని... సహకరించేందుకు ప్రజలెవ్వరూ ముందుకు రావడం లేదని సిబిఐ గతంలో ఆరోపించింది. ఆ మేరకు తెలంగాణ హైకోర్టులో పిటీషన్ దాఖలు చేసింది.

ఎర్ర గంగిరెడ్డి బెయిల్ రద్దు చేయాలంటూ సిబిఐ దాఖలు చేసిన పిటీషన్‌పై విచారణ జరిపిన తెలంగాణ హైకోర్టు... ఏప్రిల్ 27న బెయిల్ రద్దు చేస్తూ తీర్పు వెలువరించింది. మే 5లోపు సిబిఐ ఎదుట లొంగిపోవాలని ఎర్ర గంగిరెడ్డిని కోర్టు ఆదేశించింది. లొంగనిపక్షంలో ఆయన్ను అదుపులోకి తీసుకోవాలని సిబిఐకి సూచించింది. వివేకా హత్య కేసు దర్యాప్తును జూన్ 30న ముగించాలని గతంలో సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జూన్ 30వ తేదీ వరకు దర్యాప్తునకు గడువు ఉన్నందున అప్పటి వరకు మాత్రమే ఎర్ర గంగిరెడ్డిని రిమాండ్‌కు తరలించాలని బెయిల్ రద్దు తీర్పు వెల్లడించిన సమయంలో హైకోర్టు షరతు విధించింది. జూన్ 30 తర్వాత ఎర్ర గంగిరెడ్డికి బెయిల్ ఇవ్వాలని సిబిఐ అధికారులను హైకోర్టు ఆదేశించింది.

తీర్పు అనంతరం తన న్యాయవాది సూచన మేరకు మే 5న ఎర్ర గంగిరెడ్డి సిబిఐ కోర్టులో లొంగిపోయారు. అనంతరం చంచల్‌గూడ జైలుకు తరలించారు. అయితే, హైకోర్టు షరతుపై సీజేఐ ధర్మాసనం అసహనం వ్యక్తం చేస్తూ ప్రతివాదులకు నోటీసులు జారీ చేస్తూ విచారణను వెకేషన్ బెంచ్‌కు బదిలీ చేసింది.

# అంతరాష్ట్ర డ్రగ్ పెడ్లర్ అరెస్టు

### రూ.7.92 లక్షల విలువైన మాదకద్రవ్యాలు స్వాధీనం

### గోవా మీదుగా హైదరాబాద్, యాదాద్రి జిల్లాల్లో సరఫరా



భువనగిరి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న డిసిపి రాజేష్‌చంద్ర

**భువనగిరి, ప్రభాతవార్త :** మాదకద్రవ్యాలను సరఫరా చేయడానికి హైద్రాబాద్ నగరానికి వచ్చిన అంతర్‌రాష్ట్ర డ్రగ్స్ ప్లేడర్‌ను చౌటుప్పల్ పోలీసులు అరెస్టు చేసినట్లు డీసీపీ రాజేష్‌చంద్ర తెలిపారు. భువనగిరి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. గోవాకు చెందిన నిందుతుడు డ్రగ్స్ ముఠా నాయకుడు ప్లేడర్ నయానా లహరి హైద్రాబాద్ యాదాద్రి జిల్లాలో ఇతర ప్రాంతాలలోని వినియోగదారులకు స్వయంగా డ్రగ్స్ సరఫరా చేయడానికి వచ్చినట్లుగా పోలీసులు విచారణలో తేలింది. చౌటుప్పల్ మండలం తూఫ్రాన్‌పేట శివారులోని అశోక్ ఇంజనీరింగ్ కాలేజీని అడ్డాగా చేసుకుని డ్రగ్స్ సరఫరా చేయడానికి వచ్చాడన్న పక్కా సమాచారంతో చౌటుప్పల్ పోలీసులు ఏసీపీఐ ఉదయ్‌రెడ్డి ఆధ్వర్యంలో లహరిని అరెస్టు చేశారు. మరో నిందితుడు ఎడ్మింట స్పెన్సర్ పరార్‌లో ఉన్నట్లు డీసీపీ తెలిపారు. అరెస్టు అయిన నయాన లహరి నుండి 400ల గ్రాముల బ్లూ పెన్సన్ 60 డ్రగ్ ప్యాకెట్లు, సింథటిక్ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకుంటూ తెలిపారు. ఈ ముఠాకు బెంగాల్ రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల డ్రగ్స్ ముఠాలతో సంబంధాలు ఉన్నట్లుగా డీసీపీ పేర్కొన్నారు. ఈ ముఠా మూడు సంవత్సరాల నుండి ఈ ప్రాంతంలో ఇంజనీరింగ్ విద్యార్థులను అమాయక ప్రజలను టార్గెట్‌ఆ చేసుకుని సరఫరా చేస్తున్నట్లు రాజేష్‌చంద్ర తెలిపారు. అసలైన డ్రగ్స్ ముఠా నాయకుడు ఎడ్విన్ అరెస్టు అనంతరం ఆయన ముఖ్య అనచరుడు స్పెన్సర్ స్పెయిన్ల హారిలు డ్రగ్స్ సరఫరా కార్యకలాపాలను కొనసాగిస్తూ గోవా నుండి ఇతర రాష్ట్రాలకు కూడా విస్తరింపచేశారని డీసీపీ రాజేష్‌చంద్ర వివరించారు. అశోక్ ఇంజనీరింగ్ కాలేజ్ దగ్గర లహరి నుండి డ్రగ్ తీసుకురావడానికి వచ్చిన వ్యక్తి కాలేజీ విద్యార్థులకు ఇతర వినియోగదారులకు సరఫరా చేస్తాడని తెలిపారు. అంతర్‌రాష్ట్ర డ్రగ్స్ ముఠా గుట్టు రట్టు చేసి నిందితుని అరెస్టు చేసిన ఏసీపీ ఉదయ్‌రెడ్డి టీం సభ్యులు మల్లికార్జున్ రాజులను రాచకొండ కమిషనర్ డీసీపీ అభినందించారు.

## 21న ఎపిలో బిఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 18:** ఆంధ్రప్రదేశ్‌లో భారత రాష్ట్ర సమితి రాష్ట్ర కార్యాలయం ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. గుంటూరు-1 మంగళగిరి రోడ్డు ఎఎస్ ఫంక్షన్ హాల్ పక్కన ఏపీ బిఆర్ఎస్ కార్యాలయాన్ని ఈనెల 21వ తేదీన (ఆదివారం)ఉదయం 11-35 గంటలకు ప్రారంభించనున్నారు. ఏపి బిఆర్ఎస్ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్ చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరగనుంది. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగీ తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఏపీ ప్రజలు బిఆర్ఎస్‌ను చాలా బాగా ఆదరిస్తున్నారని చెప్పారు. కాగా, వచ్చే ఏడాది ఏపిలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 175 స్థానాల్లో బిఆర్ఎస్ పోటీ చేయనుందని, 25 లోక్‌సభ స్థానాల బరిలో దిగనున్నట్లుగా ఆయన మీడియాతో చెప్పారు. తెలంగాణ మోడల్ దేశమంతా విస్తరించాలని ప్రజలు ఆశిస్తున్నారని పేర్కొన్నారు.

## సిఎం కెసిఆర్ ప్రకటనతో 20వేల మంది విఆర్ఎలకు ఊరట

### ప్రతి విఆర్ఎ కుటుంబం సిఎం కెసిఆర్‌కు రుణపడి ఉంటుంది: విఆర్ఎల అసోసియేషన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 18:** విఆర్ఏలను ఇతర ప్రభుత్వ శాఖల్లో సర్దుబాటు చేయడం ద్వారా వారికి రెగ్యులర్ స్కేల్ వచ్చేలా రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లోపు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ఆదేశించారు. మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసీకున్న అనంతరం విఆర్ఏ ఐకాస ప్రతినిధులతో సిఎం చర్చలు జరిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేసేది పేద ప్రజల కోసమన్న కెసిఆర్ చిరుద్యోగులైన విఆర్ఏల సమస్యలను మానవత్వంతో వెంటనే పరిష్కరించాలన్న ఉద్దేశంతో ఉన్నట్లు పేర్కొన్నారు. సుమారు 20వేల మంది విఆర్ఏల్లో ముందు మెడికల్ ఇన్వాలిడేషన్ ప్రకారం అర్హులైన దరఖాస్తు చేసుకున్నవారి వారసుల వివరాలు, విద్యార్హతలు సేకరించాలని అధికారులకు సూచించారు. మిగతా వారిని వారి అర్హతల ఆధారంగా మున్సిపల్, నీటిపారుదల,రెవెన్యూ,జిల్లా పరిషత్ ,విద్యాశాఖ,మెడికల్, మిషన్ భగీరథ తదితర అవసరమైన చోట వేతన స్కేలు ఇస్తూ సర్దుబాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. తదుపరి పదోన్నతులు కూడా వచ్చేలా చూడాలని చెప్పారు. రాష్ట్రంలోని విఆర్ఏలను క్రమబద్ధీకరించాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయించడం పట్ల విఆర్ఏల అసోసియేషనన హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా సచివాలయంలో ముఖ్యమంత్రి కెసిఆర్‌ను విఆర్ఏల ప్రతినిధులు కలిశారు. క్రమబద్ధీకరణ నిర్ణయంపై కెసిఆర్‌కు వీఆర్ఏలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# బిసిలకు ఇచ్చింది బర్రెలు; గొర్రెలే

### బిసి బంధు ఎందుకు ప్రకటించలేదు ?

### బిజెపి అగ్రనేత లక్ష్మణ్



సమావేశంలో మాట్లాడుతున్న బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), మే 18, ప్రభాతవార్త :** బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్న ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీలకు గొర్రెలు, బర్రెలు తప్ప బీసీలకు ఏం ఇచ్చారని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ ప్రశ్నించారు. తెలంగాణలో 50శాతం ఉన్న బీసీలకు మంత్రివర్గంలో కేవలం ముగ్గురికి మాత్రమే మంత్రి పదవులు ఇచ్చి రాజకీయంగా కేసీఆర్ అనగదొక్కాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నాగోల్‌లో గురువారం బిజెపి ఓబీసీ ఆత్మీయ సమ్మేళనం మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ తెలంగాణలో బిజెపి అధికారంలోకి వస్తే బీసీ దామాషా ప్రకారం బడ్జెట్ కేటాయిస్తామని తెలిపారు. తెలంగాణలో బీసీ కమిషన్కు రాజ్యాంగ హోదా కల్పిస్తామన్నారు. నామినేటెడ్ పదవుల్లో బీసీలకు అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. విదేశాల్లో చదివే బీసీ విద్యార్థులకు స్టాచ్‌రేషన్ పద్ధతిలో ఆర్థిక సహాయాన్ని అందిస్తామన్నారు. బీసీలకు గొర్రెలు, బర్రెలు ఇవ్వడం వెనక పెద్ద కుట్ర దాగి ఉందన్నారు. హైదరాబాదులో త్వరలో లక్షల మందితో బీసీ శంఖారావసభ నిర్వహిస్తామని తెలిపారు. దళితబంధును ప్రకటించిన ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీబందును ఎందుకు ప్రకటించడం లేదని ప్రశ్నించారు. బీసీబందు ప్రకటించడానికి కేసీఆర్ ఎందుకు ఇబ్బంది పడుతున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దళితబంధు పథకంలో 30% కమిషన్లను మంత్రులు, ఎమ్మెల్యేలు తీసుకుంటున్నారని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆరోపించారని వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## కాలం చెల్లిన మోడీ, కెసిఆర్ బ్రాండ్లు

### కెసిఆర్ వ్యతిరేకుల పునరేకీకరణ జరగాలి

### సిఎంకు ఇవే చివరి అవతరణ వేడుకలు: రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్ మే 18, ప్రభాతవార్త:** దేశంలో మోడి, రాష్ట్రంలో కెసిఆర్ బ్రాండ్లకు కాలం చెల్లిందని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. గురువారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మోడిని ఓడించవచ్చునని కర్ణాటక ఎన్నికల ఫలితాలతో తేలిపోయిందన్నారు. కర్ణాటక ప్రజల తీర్పును ప్రపంచమంతా స్వాగతించిందన్నారు. అన్ని రకాల ఒత్తిళ్లను ఎదుర్కొని నిలిచిన అక్కడి ప్రజలు ప్రజాస్వామ్యానికి అండగా నిలిచారని కొనియాడారు. కర్ణాటక ఫలితాలపై దేశ నలుమూలల చర్చ జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీతో సంబంధం లేని మేధావులు, బుద్ధి జీవులు, సిద్ధాంత కర్తలు కాంగ్రెస్ పార్టీ గెలుపును స్వాగతిస్తున్నారన్నారు. ఎడారిలో ఒయసిస్సు మాదిరిగా కాంగ్రెస్ గెలుపును అస్వాదిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ బద్ధ వ్యతిరేకులు కూడా కర్ణాటక ప్రజలు ఇచ్చిన తీర్పును అభినందించారన్నారు.పశ్చిమ బెంగాల్ సిఎం మమతా బెనర్జీ సైతం సానుకూలంగా స్పందించారని అన్నారు. నరేంద్రమోడిని ఎదుర్కోవాలంటే కాంగ్రెస్ పార్టీ జట్టుకట్టాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్‌తో పనిచేస్తామని మమతా బెనర్జీ చెప్పారన్నారు.

ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో ఆందోళనకరన పరిస్థితులు నెలకొన్న వాటిని పట్టించుకోకుండా ఏవిధంగా అయినా కర్ణాటకలో గెలవాలనే ఉద్దేశ్యంతో మోడి, అమిత్ షా 20 రోజులు ప్రచారం చేశారన్నారు. మోడితో సహా కేంద్ర మంత్రులంతా కర్ణాటకలో మోహరించారు. జై భజరంగబలి, హిజాబ్ వంటి అంశాలతో మత విద్వేషాలు, లింగాయత్‌ల మధ్య చిచ్చు పెట్టి కులాల మధ్య విద్వేషాలు రగిలింది కుట్రపూరితంగా గెలవలని ఒత్తిడి తెచ్చారు. మోడీ, షా కుట్రలను తిప్పికొట్టి కర్ణాటకలో కాంగ్రెస్‌ను ప్రజలు గెలిపించారన్నారు. ప్రజాస్వామ్యం బతకాలని మోడిని ఓడించేందుకు అందరూ కలిసి వచ్చారన్నారు. ఈ అద్భుతమైన తీర్పును ప్రపంచ అభినందిస్తుంటే కెసిఆర్ మాత్రం గెలుపు గురించి ఆలోచించాల్సిన పనిలేదని మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణ సిఎం కెసిఆర్ నుంచి తాము ఎలాంటి సానుకూల స్పందన ఆశించడం లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీని అభినందించాలని కూడా తాము కోరుకోవడం లేదన్నారు. కానీ కర్ణాటక ప్రజల ఇచ్చిన తీర్పును గౌరవించి, ప్రజలు ప్రజాస్వా మ్యాన్ని కాపాడటానికి ఒక గొప్ప నిర్ణయం తీసుకునే మాటను కెసిఆర్ అనుంటే ఎవరైనా ఆయను అభినందించ పోయినా కనీసం తిట్టుండే వాళ్ల కాదని తెలిపారు. మోడిని ఓడిస్తానని కెసిఆర్ పెద్ద పెద్ద మాటలు చెప్పారన్నారు. కర్ణాటకలో హంగ్ తీసుకురావాలని కెసిఆర్ చేసిన కుట్రలను మేం బయటపెట్టామని రేవంత్‌రెడ్డి తెలిపారు.

బిజెపికి ఇప్పుడు బిసిలు గుర్తుకు వచ్చారా అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో యూనివిర్సటీల్లో రిక్రూట్‌మెంట్ దగ్గర నుంచి ఎడ్యుకేషన్ వరకు రిజర్వేషన్‌లు కల్పించిందన్నారు. కానీ విపి సింగ్ హయాంలో మండల్ కమిషన్ ద్వారా బిసిలకు రిజర్వేషన్లు కల్పిస్తే దానికి వ్యతిరేకంగా కమాండల్ పేరుతో దేశ వ్యాప్తంగా కార్యక్రమాలు చేపట్టింది బిజెపి అన్నారు. బిసి జనగణన చేపట్టాలని కాంగ్రెస్ స్పష్టమైన విధానం తీసుకుందన్నారు. ఇతర పార్టీలు ఇదే డిమాండ్ చేస్తున్నాయన్నారు. మరి బిసి జనాభా లెక్కిండానికి ఎవరు అడ్డుకుంటున్నారో మోడి చెప్పాలన్నారు. మోడి ఒక్కరే ప్రధాని అయితే బిసి కడుపు నిండినట్లు కాదంటూ బిజెపి నేతలకు చురకలు అంటించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వమే ఉందిగా మరి బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయడం లేదన్నారు. త్వరలో బిసిలకు కాంగ్రెస్ పార్టీ ఏం చేయబోతుందో బిసి డిక్లరేషన్ రూపంలో వివరిస్తామన్నారు.

వివేక్, ఈటల, రాజగోపాల్‌రెడ్డి, విశ్వేశ్వర్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, బిజెపి సిద్ధాంతాలను నమ్మరన్నారు. వారిని బిజెపి నమ్మదన్నారు. వివేక్, ఈటల కొండా లాంటి క్షణికావేశంలో బిజెపిలో చేరారని, బిజెపి సిద్ధాంతంతో సంబంధంలేని వాళ్లు కొందరు బిజెపి నమ్మి ఆ పార్టీలోచేరారనన్నారు. సిఎం కెసిఆర్ వ్యతిరేక పునరేకీరణ చేయాలనుకునే వాళ్లు కాంగ్రెస్‌లోకి రావాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి తాను నాయుడిని కాదని, సోనియా, ఖర్గేలే నాయకులు అన్నారు. తన వల్ల ఇబ్బంది అనుకుంటే ఒక మెట్టు కాదు, పది మెట్లు దిగేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. కాంగ్రెస్ పార్టీ అమ్మలాంటిందని, కెసిఆర్‌ను ఓడించడం బిజెపితో కాదు, బిజెపి, కెసిఆర్ వేరు కాదన్నారు. తెలంగాణ అభ్యున్నతికి పనిచేయాలనుకునే వారు కాంగ్రెస్‌తో కలిసి రావలంటూ పిలుపునిచ్చారు. సిఎం కెసిఆర్ ఆధ్వర్యంలో ఇవి చివరి రాష్ట్ర అవతరణ వేడుకలని, తరువాత జరిగేది కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే అంటూ రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

# ఉప్పల్ మ్యాచ్‌లో ఎనిమిది వికెట్ల తేడాతో ఆర్సీబి విక్టరీ

### సొంతగడ్డపై చేతులెత్తేసిన సన్‌రైజర్స్

**హైదరాబాద్, మే 18 :** ఐపిఎల్ 2023 సీజన్‌లో 65వ మ్యాచ్‌లో ఆర్సీబీ రెచ్చిపోయింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టును వారి సొంతగడ్డపైనే ఓడించింది. కోహ్లీ, కెప్టెన్ ఫాఫ్‌డుప్లెసిస్ విధ్వంసానికి హైదరాబాద్ బౌలర్లు చేతులెత్తేసారు. 187 పరుగుల భారీ టార్గెట్‌ను 192. ఓవర్లలో రెండు వికెట్ల నష్టంతో ఛేదించింది ఆర్సీబీ. దీనితో ఎనిమిది వికెట్ల తేడాతో సూపర్ విక్టరీని నమోదుచేసింది. ఈ మ్యాచ్‌లో విరాట్‌కోహ్లీ 63 బంతుల్లో 100 పరుగులుచేసాడు. 12ఫోర్లు, నాలుగు సిక్సర్లతో రాణించాడు. సూపర్‌సెంచరీతో రెచ్చిపోయాడు. ఫాఫ్‌డుప్లెసిస్ 47 బంతుల్లో 71 పరుగులుచేసాడు. ఏడుఫోర్లు, రెండు సిక్స్‌లతో మరింతగా రాణించాడు. కోహ్లీ ఫాఫ్ డుప్లెసిస్ ఇద్దరూ మొదటి వికెట్‌కే 172 పరుగుల భాగస్వామ్యం జోడించారు. ఈ విక్టరీతో ఆర్సీబీ ప్లేఆఫ్ అవకాశాలు మరింతపదిలంచేసుకుంది.

పాయింట్లపట్టికలో నాలుగోస్థానంలో ఉన్నది. హైదరాబాద్ బౌలర్లలో భువీ, నటరాజన్‌లకు చెరొక వికెట్ దక్కింది. 187 పరుగుల భారీ టార్గెట్‌తో బరిలోకి దిగిన ఆర్సీబీ ఓపెనర్లు కిర్రాక్ బోణీచేసారు. ఇద్దరి ధాటికి ఆరెంజ్ ఆర్మీ బౌలర్లు చేతులెత్తేశారు. నువ్వానేనా అన్నట్లు ఈ ఇద్దరి బ్యాటింగ్ సాగింది. ఓ ఓవర్‌లో కోహ్లీ బాదితే మరో ఓవర్‌లో ఫాఫ్‌డుప్లెసిస్ రెచ్చిపోయాడు. ఇద్దరిధాటికి చూస్తుండగానే టార్గెట్ ఐస్‌లా కరిగిపోయింది.బౌలర్ ఎవరైనాసరే లెక్కచేయకుండా వరుసగా ఫోర్లతో సిక్సర్లతో రెచ్చిపోయారు. జట్టుస్కోరు 50 పరుగులుదాటింది. తర్వాతకూడా అదే రేంజ్‌లో వీరిద్దరి విధ్వంసం సాగింది. ఈ క్రమంలో ముందు ఫాఫ్‌డుప్లెసిస్ అర్థసెంచరీ పూర్తిచేయగా ఆ తర్వాత విరాట్‌కోహ్లీ అర్థసెంచరీపూర్తిచేసాడు. అర్థసెంచరీ తర్వాతకూడా వీరిద్దరూ తగ్గేదేలేదన్నట్లు దుమ్మురేపారు. ఇద్దరిధాటికి హైదరాబాద్ బౌలర్లు అల్లాడిపోయారు. 15 ఓవర్లలోనే 150 పరుగులుచేసారు. ఇక చివరిలో కోహ్లీ తన విశ్వరూపంచూపించాడు. సిక్సర్‌బాది సెంచరీ అందుకున్నాడు. కోహ్లీ 94 పరుగులవద్ద ఉన్నపుడు భువనేశ్వర్‌కుమార్ బౌలింగ్‌లో సిక్సర్‌బాదిసెంచరీ పూర్తిచేసుకున్నాడు. అయితే ఆ వెంటనే కోహ్లీ ఔట్ అయ్యాడు. కోహ్లీ తర్వాత ఫాఫ్ డుప్లెసిస్‌కూడా ఔట్ అయ్యాడు. అయితేచివరిలో మ్యాక్సీ, బ్రేస్‌వెల్‌ఓపిగ్గా ఆడి జట్టుకు విక్టరీ అందించారు. ఉప్పల్ స్టేడియంలో క్లాసెన్‌ఇన్నింగ్స్ అదరగొట్టాడు. ధనాధన్ బ్యాటింగ్‌తో ఆర్సీబీ బౌలర్లకు చుక్కలుచూపించాడు. క్లాసెన్ సూపర్‌సెంచరీతో సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి 186 పరుగులుభారీ స్కోరు సాధించింది. హెన్రిచ్‌క్లాసెన్ 51 బంతుల్లో 104 పరుగులుచేసాడు.



ఎనిమిదిఫోర్లు, ఆరుసిక్సర్లువీరబాదుడు బాదేశాడు. హైదరాబాద్ ఇన్నింగ్స్‌లో క్లాసెన్ ఇన్నింగ్స్ హైలైట్ అని చెప్పవచ్చు. మిగిలిన బ్యాటర్లలో హ్యారీబ్రూక్ 19 బంతుల్లో 27 పరుగులుచేసి నాటౌట్‌గానిలిచాడు. రెండుఫోర్లు ఒక సిక్సర్‌తోరాణించాడు. ఆర్సీబీ బౌలర్లలో మైకేల్ బ్రేస్‌వెల్ రెండు వికెట్లతో సత్తా చాటాడు. షాబాజ్ అహ్మద్, హర్షల్‌పటేల్; సిరాజ్‌లకు తలోవికెట్ దక్కింది.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం మహాధర్నా

### సంఘీభావం ప్రకటించిన తమ్మినేని వీరభద్రం, షర్మిల, ప్రొఫెసర్ కోదండరామ్




గురువారం జర్నలిస్టుల మహాధర్నాలో ప్రసంగిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మే 18, ప్రభాతవార్త:** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టిడబ్ల్యుజెఎఫ్) ఆధ్వర్యంలో గురువారం ఇందిపార్కు ధర్నాచౌక్‌లో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం నిర్వహించిన మహాధర్నాలో వివిధ రాజకీయ పార్టీల నేతలు పాల్గొని సంఘీభావం పలికారు. టిడబ్ల్యుజెఎఫ్ ఉపాధ్యక్షుడు పిల్లి రాంచందర్ అధ్యక్షతన జరిగిన ఈ మహాధర్నాలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య సమన్వయం చేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, తెలంగాణ వైఎస్ఆర్ కాంగ్రెస్ అధ్యక్షుడు షర్మిల, తెలంగాణ జనసమితి అధినేత ప్రొఫెసర్ కోదండరామ్, టిపిసిసి ఉపాధ్యక్షుడు, మీడియా ఇంచార్జ సిహెచ్.కిరణ్‌కుమార్‌రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివ్గసభ్యుడు ఎస్.బాలమల్లేష్, బిఎస్పీ గ్రేటర్ అధ్యక్షుడు సునీల్ తదితరులు పాల్గొని పోరాటానికి మద్దతు తెలిపారు.

వీరభద్రం మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల డిమాండ్‌కు సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని, ప్రపంచ చరిత్రలో అనేక రాజ్యాలు, రాజులు మారారని, ప్రతి సందర్భంలో పాలనను విమర్శించడలో సరిదిద్దడంలో సమాజంలో జర్నలిస్టుల కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు.

ప్రభుత్వాలను మార్చగలిగిన శక్తికలిగిన జర్నలిస్టులు, అవే ప్రభుత్వాలను ఇండ్ల స్థలాల కోసం అడిగే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్ఆర్‌సిపి తెలంగాణ అధ్యక్షురాలు షర్మిల మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల డిమాండ్‌ను ఎన్నికల మేనిఫెస్టోలో పెడతామని అన్నారు. సాధించుకున్న బంగారు తెలంగాణలో తమ కనీస అవసరాలు తీర్చమని జర్నలిస్టులు ధర్నా చేస్తున్నారంటే బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంత దౌర్భాగ్యమైందో అర్థమవుతుందని విమర్శించారు. దివంగత వైఎస్.రాజశేఖరరెడ్డి హయాంలలో జవహర్‌లాల్‌నెహ్రు హౌజింగ్ సొసైటీ పేరుతో 70 ఎకరాలు కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. జర్నలిస్టుల సమస్యలన్ని తనకు లోతుగా అర్థమైనట్లుగా నమ్మబలికిన కెసిఆర్ హామీ నెరవేర్చలేదని, జర్నలిస్టులు చేసే ప్రతి పోరాటంలో తమ పార్టీ మద్దతు ఉంటుందన్నారు.

తెలంగాణ జనసమితి అధినేత ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడుతూ సంఘటిత పోరాటంతోనే జర్నలిస్టులు ఇండ్ల స్థలాలను సాధించుకోగుతారని అన్నారు. రాష్ట్రంలో భూములు ఉన్నప్పటికీ, జర్నలిస్టులకు మాత్రం ఇవ్వడం లేదని, మీడియా యాజమాన్యాలను జేబులో పెట్టుకున్న బిఆర్ఎస్ సర్కార్ జర్నలిస్టులతో తమకు అవసరం లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

ఈ సందర్భంగా పలు తీర్మానాలను ఆమోదించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఫెడరేషన్ ఆఫీస్ బేరర్లు పి.ఆనందం, గుడిగ రఘు, జి.రఘు, టి.శ్రీనివాస్, హెచ్‌యుజె అధ్యక్ష, కార్యదర్శులు బి.జగదీశ్వర్, బి.అరుణ్‌కుమార్, నాయకులు రత్నాకర్, రేణయ్య, మాధవరెడ్డి, సర్వేశ్వరరావు, అశోక్, కె.లలిత జిల్లాల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరయ్యారు. అంతకుముందు ఇళ్ల స్థలాలు కేటాయించాలంటే ఫెడరేషన్ నిర్వహించిన ధర్నాకు జర్నలిస్టులు వందలాదిగా హాజరయ్యారు.

# ప్రేక్షకులకు థాంక్స్: 'వ్యవస్థ' సక్సెస్‌మీట్‌లో సందీప్ కిషన్

ప్రముఖ తెలుగు ఓటిటి జీ5 తాజాగా స్ట్రీమింగ్ లైబ్రరీలో చేరిన ఒరిజినల్ సిరీస్ 'వ్యవస్థ'.. ఈ థ్రిల్లింగ్ కోర్టు రూమ్ డ్రామా ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటూ దూసుకెళ్తోంది.. ఆనంద్ రంగ దర్శకత్వం వహించటంతోపాటు పట్టాభి చిలుకూరితో కలిసి రూపొందించారు. ఇప్పటికే 150 మిలియన్ మినిట్స్‌ను సాధించిదూసుకుపోతోంది... ఈసందర్భంగా వ్యవస్థ టీమ్ సక్సెస్‌మీట్ నిర్వహించింది.. హీరోసందీప్ కిషన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. ఈసందర్భంగా ఆయన




మాట్లాడారు.. వ్యవస్థలో వర్క్‌చేసిన వారందరూ చాలా కావాల్సినవారే అన్నారు. సంపత్‌గారితోకలిసి సినిమా చేయాలని ఎదురు చూస్తున్నానని అన్నారు. అలాగే కామ్నా జెత్మలానీతో నేను అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఉన్నప్పటి నుంచి పరిచయం ఉందనానరు.. హెబ్బాపటేల్‌కు కంగ్రాట్స్ అన్నారు.. కార్తీక్ రత్నం అంటే చాలా ఇష్టమని, తను వ్యవస్థలో పోషించిన తీరు అద్భుతం అన్నారు.. దర్శకుడు ఆనంద్ రంగగారితో డీకే బోస్ చిత్రం నుంచి పరిచయం ఉందన్నారు.. వ్యవస్థ సినిమాను ఎలా తెరకెక్కించారా అని వెయిట్ చేసి చూశానని అన్నారు. ఎంటైర్ టీమ్‌కు కంగ్రాట్స్ అన్నారు.. 150 మిలియన్ వ్యూయింగ్ మినిట్స్‌తో ఆదరిస్తున్న ప్రేక్షకులకు థాంక్స్ అన్నారు.. ఈ టీం రాబోయే రోజుల్లోమరిన్ని సక్సెస్‌లు అందుకోవాలని అన్నారు.

# 'డెడ్ ఫిక్సెల్' నాకెంతో ప్రత్యేకం: నిహారిక

నిహారిక కొణిదెల, వైవాహర్ష, అక్షయ్, సాయి రోనక్, భావన నటించిన వెబ్‌సిరీస్ డెడ్ ఫిక్సెల్.. అక్షయ్ పుల్ల అందించిన కథతో ఆదిత్య మండల ఈ ప్రాజెక్టును రూపొందించారు.. బిబిసి స్టూడియోస్ ఇండియన్ ప్రై.లి. తమడా మీడియా ప్రై.లి. బ్యానర్లపై సమీర్ గోగటి, సాయిదేవ్ రెడ్డి బొర్ర, రాహుల్ తమడా సంయుక్తంగా ఈ వెబ్‌సిరీస్‌ను నిర్మించారు.. డిస్నీ ప్లస్‌హాట్ స్టార్‌లోఈ వెబ్‌సిరీస్ మే 19 నుంచి స్ట్రీమింగ్ కాబోతోంది. ఈ క్రమంలోనే ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు.. దర్శకుడు ఆదిత్య మాట్లాడుతూ, ఇది యువతకు ఎక్కువగా కనెక్ట్ అయ్యే వెబ్‌సిరీస్ అన్నా



రు. జీవితంలోని ఒక్కో దశకు ఒక్కో పాత్ర ప్రతీకగా ఉంటుందన్నారు. ఈ షోను ఇంతలా తీసేందుకు సహకరించిన తమడా మీడియాకు థాంక్స్ అనానరు. ఈప్రాజెక్టు కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికీ థాంక్స్ అన్నారు. నిహారిక మాట్లాడుతూ, నాలుగేళ్ల తర్వాత మళ్లీ ఓ వెబ్‌సిరీస్ చేస్తున్నానని అన్నారు.ఇది నాకు ఎంతో ప్రత్యేకం అన్నారు. మా దర్శకుడు ఆదిత్య నన్నునమ్మి నాకు ఈ పాత్రను ఇచ్చారన్నారు..భావనతోకలిసి పనిచేయటం ఆనందంగా ఉందన్నారు.. ఈ వెబ్‌సిరీస్‌కు పనిచేయటం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో రోనక్, అక్షయ్, వైవా హర్ష,కెమెరామెన్ ఫహద్ తదితరులుమాట్లాడారు.







# 'పుష్ప-2' కీలక షెడ్యూల్

ప్రపంచ వ్యాప్తంగా సినీప్రేమికులు ఎదురచూస్తున్న పుష్ప సీక్వెల్ పుష్ప 2 ది రూల్ గురించి ఇపుడు హాట్‌టాపిక్‌గా మారింది..ఈచిత్రానికి సంబంధించి ఇటీవల అల్లు అర్జున్ పుట్టిన రోజు సందర్భంగా విడుదల చేసిన వేర్ ఈజ్ పుష్ప హంట్ ఫర్ పుష్ప కాన్సెప్ట్ వీడియోకు, ఐకాన్‌స్టార్



లుక్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగాపుష్ప 2 గురించి మరో లేటెస్ట్ అప్‌డేట్‌ను విడుదల చేసింది యూనిట్.. పుష్ప చిత్రంలో మలయాళ నటుడు ఫహద్‌ఫాజిల్ పోషించిన పోలీస్ ఆఫీసర్ భన్వర్‌సింగ్ షెకావత్ పాత్ర అందరినీ ఎంతగానో అలరించింది. పార్టీ లేదా పుష్ప అంటూ ఆయన చెప్పిన డైలాగ్ చాలా పాపుల్ అయ్యింది.. పుష్ప2లో కూడ ఫహద్ పాత్ర కీలకంగా ఉండబోతున్న సంగతి విదితతమే.. కొన్నిరోజులుగా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో ఫహద్ ఫాజిల్‌తో దర్శకుడు సుకుమార్ కన్పిస్తున్న ఈస్టిల్ ఇపుడు వైరల్‌గా మారింది.. ఆయనకు సంబంధించిన ఓస్టిల్‌ను విడుదల చేశారు.. ఫాజిల్‌కు తాలూకూ ముఖ్య సన్నివేశాల చిత్రీకరణ పూర్తయింది.. ఈ సారి ఆయన ప్రతీకారం తీర్చుకోవటానికి రాబోతున్నారు. అంటూ క్యాప్షన్‌ను జత చేశారు.. ఈచిత్రానికి దేవిశ్రీ ప్రసాద్‌సంగీతం అందిస్తున్నారు.. మైత్రీమూవీ మేకర్స్ ఆసోసి యేషన్ విత్ సుకుమార్ రైటింగ్స్ఐ కలయికలో ఈచిత్ర నిర్మాణం జరుగుతోంది.. పాన్‌వరల్డ్ స్థాయిలోఅత్యంత ప్రతిష్టాత్మకంగా ఈచిత్రం రూపొందుతోంది.

# అన్నపూర్ణ ఫొటో స్టూడియో.. థర్డ్‌సాంగ్

బిగ్‌బెన్ సినిమాస్ బ్యానర్‌లోవస్తున్న 6వ చిత్రం అన్నపూర్ణ ఫొటోస్టూడియో, చెందు ముద్దు దర్శకత్వంలో 30వెడ్స్ 21 ఫేమ్ చైతన్యరావు లావణ్య జంటగా నటించిన సినిమా.. గతంలో విడుదలైన ఈ మూవీ మోషన్ పోస్టర్‌తోపాటు రెండు పాటలకు అద్భుతమైనస్పందన వచ్చింది.. తాజాగా ఈచిత్రం నుంచి నటుడు సు




హాస్‌చే మరోపాటను విడుదలచేశారు.. ఈసందర్భంగా సుహాస్‌మాట్లాడారు.. తక్కువ బడ్జెట్ అయినా హైక్వాలిటీ విజువల్స్ ఉన్నాయన్నారు. హీరో చైతన్య, చెందు ముద్దుతో పాటు టీంకు ఆల్‌ది బెస్ట్ అన్నారు..దర్శకుడు చెందు ముద్దు, హీరో చైతన్యరావు,హీరోయిన్ లావణ్య , సంగీత దర్శకుడు ప్రిన్స్ హెన్రీ, లిరిసిస్ట్ శ్రీనివాస మౌళి, సినిమాటోగ్రాఫర్ పంకజ్ తదితరులు మాట్లాడారు.. ఈచిత్రం ఈవేసవిలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# మరింత హైప్‌ను పెంచేసిన ఫస్ట్‌లుక్

పవర్‌స్టార్ పవన్ కల్యాణ్, సాయి ధరమ్‌తేజ్ తొలిసారిగా కలిసి నటిస్తున్న చిత్రం షూటింగ్ ప్రస్తుతం చివరి దశకు చేరుకుంది.. కేతికాశర్మ, తనికెళ్ళ భరణి, రాజా చెంబోలు, బ్రహ్మానందం, ప్రియా ప్రకాష్ వారియర్, రోహిణి మొల్లేటి, సుబ్బరాజు





తదితరులు కీలకపాత్రల్లో నటిస్తున్నారు.. ఈ మూవీ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేయనున్నారు.. సముద్రఖని తెరకెక్కిస్తున్న ఈ మూవీ తమిళ, సూపర్‌హిట్ వినోదయ సిత్తంకి రీమేక్‌గా రూపొందు తోంది.. థమన్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, జీ స్టూడియోస్ సంయు క్తంగా నిర్మిస్తున్నాయి..కాగా అందరి అంచనాలను శుక్రవారం రిలీజ్ చేయనున్న ఫస్ట్‌లుక్ మోషన్ పోస్టర్ తప్పకుండా అందుకుంటుందంటూ థమన్ డ్రమ్స్ కొడుతున్న జిఫ్‌ను తాజాగా తమ సోషల్‌మీడియా అకౌంట్స్‌లో పోస్ట్‌చేశారు మేకర్స్. దీంతో ఒక్కసారిగా పికెఎస్‌డిటి ఫస్ట్‌లుక్‌పై పవన్‌ఫ్యాన్స్‌లో విపరీతంగా అంచనాలు పెరిగాయి.. అన్ని కార్యక్రమాలు ముగించుకుని ఈచిత్రం జూలై 28న గ్రాండ్‌గా విడుదల కానుంది.

# భగీరథ నాగలాదేవి ..ఆవిష్కరణ

విజయనగర సామ్రాజ్య పాలకుడు శ్రీకృష్ణదేవరాయల ప్రేమకథను జర్నలిస్టు, రచయిత భగీరథ ఎన్నో ఏళ్ల పరిశోధనచేసిన నాగలాదేవి పేరుతో పుస్తకంగా వెలవరించారని, అతని ప్రయత్నాన్ని తాను అభినందిస్తున్నానని తెదేపా అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అన్నారు. జర్నలిస్టు భగీరథ రాసిన నాగలాదేవి పుస్తకాన్ని చంద్రబాబు ఆయన నివాసంలో ఆవిష్కరించారు.. ఈసందర్భంగా



చంద్రబాబు మాట్లాడుతూ, 44 ఏళ్లుగా భగీరథ తనకుతెలుసునని, ఇప్పటికే 15 పుస్తకాలను రచించారని, ఇది 16వ పుస్తకం అని అన్నారు. కార్యక్రమంలో నటుడు, నిర్మాతమురళీమోహన్, నిర్మాత డివికె రాజు, తెదేపా నేతలు జనార్ధన్, రావుల చంద్రశేఖరరెడ్డి తదితరులు భగీరథను అభినందించారు.

# ఫన్ ఎంటర్‌టైన్‌మెంట్: మేం ఫేమస్...

లహరి ఫిలింస్, చాయ్ బిస్కెట్ ఫిల్మ్స్ సంస్థలపై అనురాగ్‌రెడ్డి, శరత్‌చంద్ర, చంద్రు కలిసి నిర్మించిన రెండో సినిమా మేం ఫేమస్..ఈసినిమాకు సుమత్ ప్రభాస్ దర్శకత్వం వహించారు. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కిన ఈసినిమాలో సుమంత్ ప్రభాస్, మణి ఏగుర్ల, మౌర్యచౌదరి, సార్య, సిరి రాశి, నరేంద్ర రవి, మురళీధర్‌గౌడ , కిరణ్ మచ్చ, అంజిమామ, శివనందన్ సహా మొత్తం 35 మంది నూతన నటీనటులు నటించారు.. ఈసినిమా ఇప్పటికే అలరించే ప్రమోషనల్ కంటెంట్ తో



ఆడియెన్స్‌లో మంచి బజ్ క్రియేట్ చేసింది.. ఈసినిమాకు శ్యామ్ దూపాటి సినిమాటోగ్రాఫర్ గా పనిచేస్తు న్నారు..తాజాగా ఈచిత్రం ట్రైలర్‌నుసంధ్య థియేటర్‌లోవిడుదల చేశారు. బుచ్చిబాబు సనా, శ్రీకాంత్ ఓదెల ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. గ్రామీణ నేపథ్యంలో ముగ్గురు స్నేహితుల చుట్టూ తిరిగేకథగా ఈ మూవీ సాగుతుందని ట్రైలర్‌ను చూస్తే తెలుస్తోంది. ముగ్గురు స్నేహితులు తమ ఊళ్లో ఏ పని లేకుండా తిరుగుతుండటంతో వారి తల్లిదండ్రులుచీవాట్లు పెడుతుంటారు. ఇక ఈ ముగ్గురికీ కూడ ఎవరి ప్రేమకథలు వారికి ఉంటాయి.కానీ వీరి ప్రవర్తన వలన పిల్లను ఇవ్వటానికి అమ్మాయిల పేరెంట్స్ ఇష్టపడరు.. అనంతరం తమని తాము నిరూపించుకుని ఫేమస అవటానికి ఈ కుర్రాల్లు ఏం చేశారనేది మిగతా కథ అని తెలుస్తోంది.. ట్రైలర్‌లో ఎంటర్‌టైన్‌మెంట్, ఫన్నీఅంశాలు ఆకట్టుకున్నాయి..ట్రైలర్ యూట్యూబ్‌లో అదరగొడుతోంది.. ఈనెల 26న ఈసినిమా థియేటర్లలోవిడులకానుంది.. అల్లు అరవింద్ గీతా ఆర్ట్స్ ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేయనుంది.

# 'రుద్రాక్షపురం' టీజర్

దీక్షిక సమర్పణలో మ్యాక్‌వుడ్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై మణి సాయితేజ, వైదూర్య, పవన్ వర్మ రేఖ తారాగణంగా ఆర్కే గాంధీ దర్శకత్వంలోకొండ్రాపి ఉపేందర్ నిర్మిస్తున్న చిత్రం రుద్రాక్షపురం.. 3కి.మీ. పక్కా యాక్షన్ థ్రిల్లర్ ఓరియెంటెడ్ చిత్రంగా రూపొందుతున్న ఈచిత్రం ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు ముగించుకుని విడుదలకుసిద్ధమైంది.. ప్రమోషన్లలో భాగంగా మేకర్స్ తాజాగా టీజర్‌ను విడుదల చేశారు.. ప్రముఖ నటుడు వెంకట్ ఈచిత్రం టీజర్‌ను ఆవిష్కరించారు.. టీజర్‌లో ఏదోసాధించాలని వెళ్తున్నారు.. అనుకోకుండా చావు ఎదురైంది.. భయంతో పరుగులు తీస్తే అది వెంట పడింది. యాక్షన్‌థ్రిల్లర్‌కు కావాల్సిన కంటెంట్ ఇందు లో పుష్కలంగా ఉందనేలా టీజర్‌న కట్ చేశారు.. టీజర్ విడుదలచేసిన అనంతరం హీరో వెంకట్ మాట్లాడారు.. చిత్రంలో హీరోలుగా నటించిన మణిసాయితేజకు, పవన్ వర్మకు దర్శకుడికి మీడియా సూపర్ హీరోస్ సురేష్ కొండేటి, వీరబాబు, అప్పాజీగార్లకు ఇంకా యూనిట్ మొత్తానికి నా శుభాకాంక్షలు టీజర్‌ను చూశాను. చాలా బాగుంది., మంచి యాక్షన్‌తో కూడిన థ్రిల్లర్ ఇదని అన్పించిందన్నారు.



# కిచెన్‌లో ఈ టిప్స్ పాటిస్తున్నారా?

ఇంటి వద్ద మనం ఎక్కువగా శ్రమించేది వంటగది లోనే. ఈ క్రమంలో తరచుగా కొన్ని రకాల ఇబ్బందులను ఎదుర్కొంటుంటాం. ఈ క్రమంలో వంట గదిలో ఉపయోగపడే కొన్ని చిట్కాల గురించి తెలుసుకుందామ.



**గుడ్డు పెంకు సులభంగా రావాలంటే..**

సాధారణంగా కోడి గుండ్లను నేరుగా చల్లటి నీళ్లలో వేసి ఉడకబెడుతుంటాం. కానీ, ఇలా చేయడం వల్ల ఆ తర్వాత పెంకు తీయడం కష్టమవుతుంది. దీనికి బదులు నీళ్లు కొద్దిగా వేడయ్యాక వాటిలో గుడ్లు వేసి ఉడకబెట్టడం వల్ల పెంకులు సులభంగా వస్తాయి. అయితే ఇందులో వెనిగర్ లేదా బేకింగ్ సోడా కలిపితే మంచి ఫలితం ఉంటుంది.

**ఆకుకూరలు తాజాగా ఉండాలంటే...**

ఆకుకూరలు తాజాగా ఉంటేనే రుచిగా ఉంటాయి.



వీటిని గది ఉష్ణోగ్రతలో ఉంచితే ఒక్కరోజులోనే వాడిపోతుంటాయి. ప్రత్యేకించి వేసవిలో కొన్ని ఆకుకూరలు ఫ్రిజ్‌లో పెట్టినా తాజాదనం కోల్పోతుంటాయి. ఈ క్రమంలో ఆకుకూరలను కట్ చేసి ఐస్‌క్యూబ్ ట్రేలో వేసి నీళ్లు పోసి ఫ్రిజ్‌లో పెట్టాలి. ఇలా చేయడం వల్ల అవి తాజాగా ఉండడంతోపాటు అందులోని పోషకాలు అలాగే ఉంటాయి.



**నట్స్..** నట్స్‌లో ప్రొటీన్లు అధికంగా ఉంటాయి. అందుకే వీటిని ఆహారంలో భాగం చేసుకుంటాం. అయితే కొన్ని రకాల నట్స్‌పై పెంకు లాంటి పదార్థం ఉంటుంది. అవి ఉన్నప్పుడు అందులోని పోషకాలు అలాగే ఉంటాయి. కానీ, మార్కెట్‌కి వచ్చేటప్పుడు చాలావరకు పైభాగాన్ని తొలగించి అమ్ముతుంటారు. నట్స్ గట్టిగా ఉండడంతో చాలామంది వాటిని గది ఉష్ణోగ్రత వద్దే ఉంచుతారు. దాంతో అందులోని పోషకాలు బయటకు పోతుంటాయి. దీనికి బదులుగా వాటిని ఫ్రిజ్‌లో స్టోర్ చేస్తే ఎక్కువ రోజులు ఉండడంతో పాటు అందులోని పోషకాలు కూడా భద్రంగా ఉంటాయి.

**ఉల్లిగడ్డను కోయండిలా...** ఉల్లిగడ్డలు కట్ చేయాలంటే కన్నీరు పెట్టాల్సిందే కళ్లల్లో నీళ్లు రాకుండా ఉండేందుకు కొంతమంది రకరకాల పద్ధతులు పాటిస్తుంటారు. అయితే దీనికి ఒక సులభమైన చిట్కా ఉంది. ఉల్లిగడ్డలు కోయడానికి అరగంట ముందు వాటిని ఫ్రిజ్‌లో పెట్టాలి. ఆ తర్వాత వాటిని కోస్తే కన్నీళ్లు రావు. ఎందుకంటే చల్లగా ఉండే ఉల్లిగడ్డల్లో కన్నీళ్లకు కారణమయ్యే ఎంజైమ్‌లు నెమ్మదిగా విడుదలవుతుంటాయి.

**వంటపాత్రలు తళతళలాడాలంటే....** కొన్ని పాత్రలు ఎంత శుభ్రం చేసినా అలానే ఉంటుంటాయి.



ఇలాంటప్పుడు ఒక టబ్‌లో నీళ్లు పోసి అందులో కొంచెం వెనిగర్ కలపాలి. వాటిలో వంట పాత్రలను రాత్రంతా నానబెట్టి ఉదయాన్నే శుభ్రం చేస్తే పాత్రలు తళతళ మెరుస్తుంటాయి.

**ఇవి కూడా..** 1. చెక్కతో చేసిన చాపింగ్ బోర్డ్ కొన్ని సందర్భాల్లో వాసన వస్తుంటుంది. ఇలాంటప్పుడు బోర్డ్‌పై రాక్ సాల్ట్ వేసి పదిహేను నిమిషాల పాటు ఉంచాలి. ఆ తర్వాత అర చెక్క నిమ్మకాయతో రుద్ది కడగాలి. వాసన పోతుంది.

2. చెక్కతో తయారు చేసిన స్పూన్లను చాలా సులభంగా శుభ్రం చేయొచ్చు. ఇందుకోసం వాటిని కొద్దిసేపు వేడి నీళ్లలో మరిగించి ఎండలో అరబెడితే చాలు. ❑

# భూగర్భ జలాల్ని పెంచడమే లక్ష్యంగా..

'దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోవాల'న్నారు పెద్దలు. కానీ 'చేతులు కాలాక ఆకులు పట్టుకునే వారే మనలో చాలా మంది! ఏ విషయమో ఎందుకు.. నీటి వినియోగాన్నే తీసుకుందాం.. నీటిని వృథా చేయడం,జలవనరుల్ని కలుషితం చేయడం.. ఇలా మనం రోజూ చేసే కొన్ని పనుల వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన నీరు దొరకడం.. కష్టమే! మనం నిర్లక్ష్యం చేస్తోన్న ఈ పరిస్థితినే మార్చాలని కంకణం కట్టుకున్నారు. హైదరాబాద్‌కు చెందిన కల్పనా రమేష్ వర్షపు నీటిని ఆదా చేయడం దగ్గర్నుంచి శిథిలావస్థలో ఉన్న బావుల్ని పునరుద్ధ రించడం, కలుషితమైన నీటి వనరుల్ని తిరిగి శుద్ధి చేయడం దాకా.. ఇలా భూగర్భ జలాల్ని పెంచడమే తన లక్ష్యంగా పెట్టుకున్నారామె. ఈ క్రమంలో ఓ సామాజిక సంస్థను స్థాపించి.. నీటి సంరక్షణ చర్యలు చేపట్టడంతో పాటు..చుట్టూ ఉన్న వారిలోనూ ఈ దిశగా అవగాహన పెంచుతున్నారు. తన సోషల్ ఎంటర్‌ప్రైజ్ ద్వారా ఆర్థిక స్వావలంబనకూ కృషి చేస్తున్నారు. చేయి చేయి కలిపితేనే ఈ 'జల' యజ్ఞం పరిపూర్ణమవుతుందంటోన్న కల్పన ప్రయాణాన్ని తెలుసుకుందాం...

మాది బెంగళూరు. విద్యాభ్యాసమంతా అక్కడే పూర్తి చేసుకున్నా. 'బిఎంఎస్ కాలేజ్ ఆఫ్ ఆర్కిటెక్చర్‌లో ఆర్కిటెక్చర్ చదివాను. ఆపై ఒక ఆర్కిటెక్ట్ వద్ద కొన్నాళ్ల పాటు పనిచేశా. పెళ్లయ్యాక మావారితో కలిసి యూఎస్ వెళ్లాను. అక్కడే ఆర్కిటెక్చర్ డిజైనింగ్, ఇంటీరియర్ డిజైనింగ్‌కు సంబంధించిన కోర్సులు చేశాను. ఆపై సింగపూర్‌లో కొన్నేళ్ల పాటు నివసించాం. యూఎస్, సింగపూర్‌లో ఉన్నప్పుడు అక్కడి 'కళా సంఘాల్లో భాగమయ్యా. ఇక 2000లో భారత్‌కు తిరొగొచ్చిన మేము హైదరాబాద్‌లో స్థిరపడ్డాం.

**'ట్యాంకర్ ఫ్రీ హోమ్' చేయాలని..** అప్పటిదాకా నీటి సమస్యల గురించి వినడమే కానీ.. ఇక్కడికొచ్చాకే వాటి గురించి అనుభవపూర్వకంగా తెలుసుకున్నా. మేమున్న కమ్యూనిటీలో నీటి కొరత కారణంగా రోజూ ట్యాంకర్ల ద్వారా నీరు తెప్పించుకోవాల్సి వచ్చేది. క్లోరిన్ ఎక్కువగా ఉండే ఆ నీళ్లు ఎంతవరకు స్వచ్ఛమైనవో, సురక్షితమైనవో అన్నది ప్రశ్నార్థకమే! పైగా వీటి ధర కూడా ఎక్కువ! అయితే 'ఎన్నాళ్లని ట్యాంకర్లపై ఆధారపడతాం.. వర్షపు నీటిని నిల్వ చేసుకుంటే ఈ సమస్య ఉండదు కదా! అనిపించింది. 2010లో మా సొంతింటి నిర్మాణం చేపట్టే క్రమంలోనే ఈ పద్ధతిని ఆచరణలో పెట్టా. ఈ క్రమంలోనే యూవీ ఫిల్టర్ సహాయంతో వర్షపు నీటిని శుద్ధి చేసే వ్యవస్థను ఏర్పాటు చేశాం. అలాగే మురుగు నీటిని వేరు చేసి ఇతర నిత్యా వసరాల కోసం వినియోగించుకున్న నీటిని ఆర్‌వో ఫిల్టర్‌తో రీసైక్లింగ్ చేసే మరో వ్యవస్థనూ నెలకొల్పాం. ఈ రెండు పద్ధతుల్లో లీటర్ల కొద్దీ నీటిని ఆదా చేయగలిగాం. ఒకానొక సమయంలో ఈ నీటిని కాలనీ వాసులకూ అందించేవాళ్లం. అప్పుడే ఇలా ప్రతి ఇంటినీ 'ట్యాంకర్ ఫ్రీ హోమ్' చేయాలన్న ఆలోచన వచ్చింది. అయితే అందు కోసం ఓ సామాజిక వేదిక కావాలి. ఇదే స్వచ్ఛంద సంస్థతో చేతులు కలిపేలా చేసింది. ఈ క్రమంలో నీటి నిల్వ విషయంలో పలు అవగాహన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు కమ్యూనిటీలో వర్షపు నీటిని ఆదాచేసే పలు ప్రాజెక్టులూ చేపట్టాం.

**రెండేళ్ల అభివృద్ధి ఇద !...** ఇలా ఈ స్వచ్ఛంద సంస్థతో కలిసి పనిచేస్తున్న క్రమంలోనే కలుషితమవుతోన్న నీటి వనరులు, అంతరించిపోతోన్న పురాతన మెట్ల బావులపై ఒక అవగాహన ఏర్పడింది. నిజానికి వీటిపై ఆధారపడి జీవనం సాగిస్తోన్న వారు ఎంతోమంది! పైగా ఈ బావులకు ఏళ్ల నాటి చరిత్ర ఉంది. బావిబావికో కథ ఉంది. వీటిని తిరిగి అభివృద్ధి చేస్తే.. భూగర్భ జలాలు పెరుగుతాయి. పర్యటక ప్రదేశంగా పునరుద్ధరిస్తే చుట్టుపక్కల నివసించే వారికి ఆర్థిక వనరుగా కూడా మారుతుందనిపించింది. ఈ ఆసక్తితోనే తెలంగాణలో ఉన్న మెట్ల బావుల్ని గుర్తించి వాటిని పునరుద్ధరించడమే లక్ష్యంగా పనిచేస్తోన్న 'హైదరాబాద్ డిజైన్ ఫోరమ్'లో చేరాను. ఈ క్రమంలోనే 2020లో 'దిరెయిన్ వాటర్ ప్రాజెక్ట్' పేరుతో ఓ సామాజిక సంస్థను నెలకొల్పాను. వర్షపు నీటిని ఆదా చేయడంతోపాటు.. జల వనరుల్ని పరిరక్షించి.. సమాజంలో మార్పు తీసుకురావడమే మా సంస్థ ముఖ్యోద్దేశం. ఈ క్రమంలో ఆయా జల వనరుల్ని ఎలా పునరుద్ధరించాలి? ప్రభుత్వాన్ని ఇందులో ఎలా సమ్మిళితం చేయాలి? ఇందుకోసం ఎలాంటి నిపుణులు కావాలి? ఎవరి నుంచి



అనుమతులు పొందాలి? నిధులెలా సమకూర్చుకోవాలి? వంటి ఎన్నో విషయాల్ని లోతుగా పరిశోధించి తెలుసుకున్నా దీన్ని బట్టే నిపుణుల బృందాన్ని సమకూర్చుకున్నా. అలా ఈ రెండేళ్లలో నగరంలోని సుమారు 9 మెట్ల బావుల్ని ఇతర జిల్లాల్లో ఆరు మెట్ల బావుల్ని పునరుద్ధరించాం. వాటిలో పేరుకుపోయిన చెత్తను తొలగించడంతోపాటు.. అందులోని నీటిని శుద్ధి చేసి.. ఆయా బావుల రూపురేఖలు మార్చి పర్యటక ప్రదేశంగా వాటిని అభివృద్ధి చేశాం.



**బిలియన్ లీటర్ల నీరు నా లక్ష్యం !** ప్రస్తుతం ట్రిపుల్ ఐటి హైదరాబాద్‌లోని సిఐఇలో ఇంక్యుబేట్ అయ్యాం. తెలంగాణ వ్యాప్తంగానే 600లకు పైగా మెట్ల బావులున్నాయి. ప్రతి జిల్లాలోనూ ఉన్న బావుల్ని పునరుద్ధరించాలని కంకణం కట్టుకున్నా. అలాగే త్వరలోనే ఒక బిలియన్ లీటర్ల నీటిని ఆదా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నా ఇప్పటికే స్థానికంగా నీటి సంరక్షణ పద్ధతులపై పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. అయితే భవిష్యత్తులో ఇతర రాష్ట్రాల్లోనూ నీటి అభివృద్ధి పట్ల ఆసక్తి ఉన్న వారిని ఈ దిశగా ప్రోత్స హించాలనుకుంటున్నా. తద్వారా ఏకకాలంలో ఎక్కువ బావుల్ని పునరుద్ధరించచ్చు. అధిక మొత్తంలో నీటిని పరిరక్షించుకో వచ్చు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి 'స్టేట్ వాటర్ కన్జర్వేషన్ అవార్డు-2022'. 'హెచ్ఎంఎ విమెన్ అంత్రప్రెన్యూర్ ఆఫ్ ది ఇయర్ 2021' వంటి పురస్కారాలు నా ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేస్తున్నాయి. ఆ సంతృప్తి చాలు ?.. ప్రస్తుతం 'ది రెయిన్ వాటర్ ప్రాజెక్ట్‌తో పాటు నా డిజైనింగ్ హౌస్ వ్యాపారాన్నీ కొనసాగిస్తున్నా. అయితే పాతికేళ్లుగా డిజైన్ స్టూడియో నడుపుతున్నప్పటికీ నీటి సంరక్షణ దిశగా చేస్తోన్న ప్రాజెక్టులతోనే నాకు అధిక సంతృప్తి దక్కుతోంది. మనం ఏది ఎంచుకున్నా సమాజంలో ఎంతో కొంత మార్పు తీసుకురావా లనేది నా ఆకాంక్ష ఇతరుల మాటలు, విమర్శలకు తలొగ్గ కుండా తపన, స్వీయ నమ్మకం కష్టపడేతత్వం సొంతమైతే అసాధ్యమనేదే ఉండదు.

# వెన్నెముక పటుత్వం కోసం..


కాలంతో పాటు ఆహార పుటలవాట్లూ మారుతున్నాయి. పూర్వం 70 ఏళ్లు వచ్చినా సొంతంగా వారి పనులు వారే చేసుకునేవారు. కానీ ఇప్పటి ఉరుకుల పరుగుల జీవితంలో తొందరగా అలసిపోతున్నారు. 35, 40 ఏళ్లకే నడుంనొప్పి కీళ్లజబ్బులు.. ఇలా పలు సమస్యలతో బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో వెన్నునొప్పి ఉపశమనానికి కొన్ని చిట్కాలున్నాయి తెలుసుకుందాం..



- పౌష్టికాహారంపై దృష్టి పెట్టాలి. ముఖ్యంగా కాల్షియం ఎక్కువగా ఉండే పాలు. పెరుగు, పనీర్ తీసుకోవాలి. అలా వీలవలేదంటే.. వైద్యుల సలహాతో పిల్స్ రూపంలో తీసుకోవచ్చు.
- క్రమం తప్పక వ్యాయామం చేస్తూ శరీరాన్ని సాగదీస్తుండాలి. ఇలా చేస్తే శరీరం మొత్తం కదిలి అవయువాలన్నీ చురుకుగా మారతాయి. యోగాతో మెడనొప్పి వెన్ను నొప్పి అన్నీ సర్దుకుంటాయి.
- ఉండాల్సిన దాని కంటే ఎక్కువ బరువున్నా వెన్ను నొప్పి బాధిస్తుంది. ముందుగా బరువు చెక్ చేసుకోవాలి. ఎక్కువుంటే తగ్గ ప్రణాళికతో తగ్గించుకోవాలి.
- నిలబడే నడిచే, కూర్చునే తీరు సరైన పద్ధతిలో ఉండాలి. లేదంటే నొప్పి ఇంకాస్త ఎక్కువవుతుంది. అసరమయ్యితే నడుం బెల్టు ధరించండి. నిటారుగా కూర్చోవడం, నడవటం అలవాటు చేసుకోండి.

పడుకున్నప్పుడు దిండు ఎత్తు ఎక్కువ, తక్కువ కాకుండా చూసుకోవాలి.
- ఘూ కానీ చెప్పులు కానీ మీకు అనువైనవే ధరించండి. ఎత్తు చెప్పులకు దూరంగా ఉంటే మంచిది. లేదంటే వెన్ను సమస్యలు ఎక్కువవుతాయి. ఎప్పుడూ పడుకునే ఉండటం మంచిది కాదు. శరీరాన్ని తగినంత కదిలించకపోతే ఎముకలు నిద్రాణ స్థితికి చేరుకుంటాయి. నొప్పి మరీ తీవ్రమయితే వైద్యులను సంప్రదించాలి. ❑

# చర్మం పైనుంచే మందులు..



కొన్నిచోట్ల నొప్పిగా ఉంటే బామ్ రాస్తాం. గాయమైతే అయింట్‌మెంట్ పూస్తాం. కొన్నిచోట్ల నొప్పిగా ఉంటే బామ్ రాస్తాం, గాయమైతే అయింట్‌మెంట్ పూస్తాం. ఇదే విధానంలో ఇతర సమస్యలకూ చర్మం నుంచే మందుల్ని ఎందుకు పంపకూడదన్న ఆలోచన వచ్చింది. మసాచ్చుసెట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పరిశోధకులకి.. దాంతో అందుకోసం ప్రత్యేక ప్యాచ్‌ని అభివృద్ధి చేశారు. మందుల్లోని అతి చిన్న పరమాణువుల్ని చర్మం బాహ్య పొరలోని సూక్ష్మరంధ్రాలు లోపలికి పోనివ్వకుండా అడ్డుపడడాన్ని గుర్తించారు. ఈ ప్యాచ్ ద్వారా అల్ట్రాసోనిక్ రంగాల్ని చర్మంలోకి పంపిస్తే అవి మందులు పోవడానికి దారుల్ని ఏర్పాటుచేస్తాయి. ముఖ్యంగా చర్మ సమస్యలూ, హార్మోన్ల పంపిణీ, కండరాల్ని విశ్రాంత పరిచే మందుల్లాంటివి పంపడంలో ఈ ప్యాచ్ ఉపయోగపడుతుంది. మందుల్ని నోటి ద్వారా వేసుకున్నప్పుడు అవి ఆహారవ్యవస్థలోకి వెళ్తాయి. లక్షిత అవయవానికి వెళ్లేసరికి వాటి సామర్థ్యం తగ్గుతుంది. దాంతో అధిక మోతాదులో మందులు ఇవ్వాల్సి వస్తోంది.ప్యాచ్‌తో ఆ ప్రాంతాన్ని నేరుగా చేరొచ్చు. కాబట్టి తక్కువ పరిమాణంలో సరిపోతాయి. మందుల తోపాటు ప్రత్యేక ద్రావణాన్ని ఈ ప్యాచ్‌పైన పెడతారు. అల్ట్రాసౌండ్ తరంగాలని అందించగానే అవి చర్మం బయటి పొర నుంచి లోపలికి పోయేందుకు మార్గం ఏర్పడుతుంది. ❑

## చెలి చిట్కా



నెయిల్ పాలిష్ రిమూవర్‌ను తరచూ వాడటం వల్ల గోళ్లు నునుపూ.. మరుపూ కోల్పోయి రంగుమారినట్లు కనిపిస్తున్నాయా. ఈ సారి గోళ్లకు రంగువేయకంఉడా నాలుగైదు రోజుల పాటు ఆలివ్ అయిల్‌తో గోళ్ల చుట్టూ మెల్లగా మర్దన చేసి చూడండి. ❑

# తోతాపురి మామిడి పచ్చడి



**కావాల్సినవి :**

తోతాపురి వచ్చి మామిడికాయ-ఒకటి, అల్లం చిన్నముక్క పిచ్చిమిర్చి నాలుగు, నువ్వులు రెండు , టేబుల్‌స్పూన్లు, ఉప్పు తగినం, తాలింపు కోసం జీలకర్ర, అవాలు- అర టీస్పూన్ చొప్పున, ఎండుమిర్చి- ఒకటి.

**తయారి:** మామిడి కాయ చెక్కు తీసి చిన్న ముక్కలుగా కోసుకుని పక్కన పెట్టుకోవాలి. అల్లం ముక్కను శుభ్రం కడిగి తురమాలి. కడాయిలో నూనె వేడిచేసి పచ్చిమిర్చి, అల్లం తురుము వేసి వేయించాలి. తర్వాత మామిడిముక్కలు, ఉప్పువేసి మరికాసేపు వేయించాలి. మామిడి ముక్కలు మెత్తగా అయ్యేంతవరకు ఉడికించి చల్లార్చాలి. నువ్వులను నూను లేకుండా వేయించి పక్కన పెట్టుకవాలి. ఇప్పుడు ఉడికించిన మామిడిముక్కలు అల్లం తురుములో నువ్వులు వేసి మిక్సీ జార్‌లో మెత్తగా పేస్టు చేయాలి. కడాయిలో నూనె వేడిచేసి ఆవాలు, జీలకర్ర ఎండుమిర్చి వేసి తాలింపు పెట్టాలి. ఇది అన్నంలోకే కాకుండా చపాతీల్లోకి బాగుంటుంది. ❑

# పవిత్ర గంగ



పరమ పవిత్రతకు చిహ్నంగా భూమిపై ఉద్భ వించిన వైనం, ఎంతో ఆసక్తిదాయకంగా గంగానది పుట్టుక ఉంటుంది. కపిలమహర్షి శాపవశాన అరవై మంది సగరపుత్రులు భస్మం కాగా, తిరిగి వారిని పునర్జీవితులు గావించేందుకు, కఠోర తపస్సు చేసి గంగను భూమికి తెచ్చిన ఘనత అంశామంతుని కుమారుడైన భగీరథుడికే సాధ్యం అయింది. అందుకే ఇలపై ఎవరు ఏ పని కోసం అహర్నిశలు శ్రమిస్తారో వారి ప్రయత్నాన్నే భగీరథ ప్రయత్నంగా అభివర్ణిస్తారు. పంచ భూతాలైన, భూమి, ఆకాశం, అగ్ని వాయువులలో నీరు, ప్రధానంగా ఉండి మానవాళికి ఎంతో ప్రయోజ నకారిగా, గంగాభవానిగా, పూజలందుకుంటుంది. భగీరథుని ప్రయాసతో, జలజలపారే గంగను, పరమ శివుడు తన జటాజూటంలో బంధించగా, ఆమె జాహ్నవిగా, మందాకినిగా, అలకానందగా, భోగవతిగా, వివిధంగా, ప్రవహించింది. ఉత్తరాఖండ్‌లో గంగా, యమునా, నదులు, అంతర్వాహినిగా సరస్వతీ నదులు, కలయికను త్రివేణీ సంగమంగా పేర్కొంటారు. ఈ జలాలతో పుణ్యస్నానం ఆచరించే భక్తులు పునీతులై, పరమశివుని అనుగ్రహానికి పాత్రులయ్యే ప్రదేశమే కాశీనగరం. ఏటేటా కాశీకి చేరి, అక్కడుండే ఘాట్‌లలో గంగాహారతులను, కమనీయంగా కళ్లకద్దుకుని, ఆ వైభవాన్ని తిలకించి, పులకించే భక్తుల సంఖ్య లెక్కకుమించినది. పూర్వం కాలినడకన కాశీకి పయనించి, అక్కడే అసువులు బాయాలని అభిలషించే, అపూర్వ భక్తులకు ఆలవాలంగా, కాశీ చరిత్ర ప్రపంచ విదితం, కాశీ విశాలాక్షి, అన్నపూర్ణలను, దర్శించి వారి అనుగ్రహ, ఆశీర్వాదాలను స్వీకరించి మోకరిల్లే భక్తుల ఆనందం మాటలకందనిది. అలనాటి మహా భారతంలో అష్టవసువులలో ఒకడైన భీష్ముని,తల్లి గంగ, గంగాజాలానికి మాలిన్యం అంటదు. ఎన్నాళ్లైనా నిర్మలంగా ఉండే గంగాజలాల్ని రాగి చెంబులలో భద్రపరచి, దైవ సన్నిధిలో ఉంచి, నిత్యపూజలు చేయడం భక్తులకు పరిపాటి. మణికర్ణికా ఘట్టాన్ని, కనులారాగాంచి, తరించేవారందరూ ముందుగా, గంగలో మునుకలువేసే వారే అయి ఉంటారు. అక్కడ పితృదేవతలకు తర్పణాలు వదలి, కన్న తల్లిదండ్రులకు రుణాలు తీర్చుకునేవారి, జన్మ ధన్యం అవుతుందని ప్రతీతి. పరిశుభ్రతకు పర్యాయపదం గంగా జలం, నీరుతోడు లేనిదే మానవ జీవితం నిర్వీర్యం. గంగా, యమునా, క్రిష్ణా, కావేరీ, తుంగభద్ర, బ్రహ్మ పుత్ర జీవనదులు ప్రవహించే, పుణ్యభూమి మన భారతం. ప్రపంచ దేశాలలో తలమానికం. ప్రళయం సంభవించినా, గంగకలిగిన కాశికి ముగింపు ఉండదు. ఆకల్పాంతం అలాగే నిలిచి ఉంటుంది.

ఆధ్యాత్మికం

- యం.వి. రమణకుమారి

# పనిలో విశ్రాంతి అవసరం

మహిళలు ఇంటా, బయటా కొన్ని సార్లు మల్టీటాస్కింగ్ చేయాల్సి ఉంటుంది. ఇలా.. విశ్రాంతి లేకుండా నిరంతరాయంగా పనిచేస్తే ఒత్తిడి బారిన పడే ప్రమాదం ఉందంటారు నిపుణులు..

**ఆసక్తి తగ్గిందా..** చేసే పని ఏదైనా ఇష్టంగా చేస్తే పెద్ద కష్టంగా అనిపించదు. అయితే, ఒకే తరహా పని పదే పదే చేయాల్సి వచ్చినప్పుడో, అందులో కొత్తదనం లోపించినప్పుడో మాత్రం విసుగ్గా ఉంటుంది. తరచూ ఇదే పరిస్థితి ఎదురవుతుంటే అందులో నాణ్యతా దెబ్బతింటుంది. ఎప్పుడైనా ఇలాంటి పరిస్థితి మీకు ఎదురైతే దాన్ని కొనసాగించకండి. కొంత విరామం తీసు కోండి లేదా మీ దృష్టిని వేరే వ్యాపకం మీదకు మళ్లించండి. ఒత్తిడి దరిచేరదు. పనిని పునఃప్రారంభించాల్సి వచ్చినప్పుడు మునుపటి ఉత్సాహంతో అడుగులేయగలరు.



**ప్రణాళికా ముఖ్యమే..** ఇంటా, బయటా పనుల ఒత్తిడి పెరిగిపోయిందా! ఏవీ సకాలంలో పూర్తికావడం లేదా? అయినా సరే హైరానా పడిపోవద్దు. కాస్త నిదానంగా ఆలోచించండి. ముందు చేయాల్సిన పనులన్నీ ప్రాధాన్యతా క్రమంలో విభజించుకోండి. దేనికి ఎంత సమయం పడుతుందో అవగాహన తెచ్చుకోండి. అప్పుడు కష్టంగా ఉన్నవాటిని ముందూ, సులువైన వాటిని తర్వాతా చేస్తే మీ శ్రమ వృథాకాదు. అలసటా ఎదురుకాదు. ప్రణాళికతో చేస్తే సులువుగా ఎలాంటి పనులైనా పూర్తయిపోతాయి.

**నేర్చుకోండి, నేర్పించండి:** అన్ని విషయాలూ అందరికీ తెలిసి ఉండాలనేం లేదు. నాకే అన్నీ తెలుసు. నేనైతేనే కరెక్ట్‌గా చేయగలను అని మీకు మీరు అనుకోవడం, ప్రతి పనినీ నెత్తిన వేసుకోవడం వల్ల అధికభారం, ఒత్తిడితప్ప పెద్దగా ప్రయోజనం ఏమీ ఉండదు. పైగా ఇలా చేసే పనుల్లో కొన్నిసార్లు కొత్తదనమై లోపించొచ్చు. అందుకే, ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవ్వండి. మీకంటే చిన్నవారు చెప్పినా తెలుసుకొని ప్రయోగాలూ చేయండి. అప్పుడు ఒత్తిడిని దాటి ఉత్సాహంగా ఉండగలరు. ఆనే, ఇతరులకూ బాధ్యతల్ని అప్పగించి వారికి పని నేర్పించగలిగితే సరి. స్ట్రెస్ ఉండదు. జీవితం సానుకూలంగా సాగిపోతుంది. ❑

# ఉత్కంఠను రేపుతున్న ఐపిఎల్ ప్లేఆఫ్స్




## లక్నో, ఆర్సీబీ జట్లు ఫైనల్‌కు చేరాలని ఫ్యాన్స్ తహతహ

**ముంబయి:** ఐపిఎల్ ప్లేఆఫ్‌బెర్తులు ఇపుడు రసవత్తరంగా మారుతున్నాయి. ఆర్సీబీ సన్‌రైజర్స్, 19న పంజాబ్ రాజస్థాన్ జట్లమధ్యజరిగే మ్యాచ్‌లతో ప్లే ఆఫ్స్‌పై ఒక క్లారిటీ వస్తుంది. పాయింట్లపట్టికలో అగ్రస్థానంలో ఉన్న గుజరాత్‌టైటాన్స్‌ను పక్కనపెడితే ప్లే ఆఫ్స్ రేసులో అనధికారికంగా ఐదు జట్లు సిఎస్కే, లక్నో ముంబయి, ఆర్సీబీ, రాజస్థాన్‌లున్నాయి. వీటిలో మూడు జట్లు ప్లేఆఫ్స్‌కు చేరుకుంటే రెండుజట్లు లీగ్‌నుంచి నిష్క్రమిస్తాయి. ఈ క్రమంలో కొందరుక్రేజీ ఫాన్స్ ఆర్సీబీ లక్నోజట్లు ఫైనల్‌లో తలపడితే మజా ఉంటుందని బూవిస్తున్నారు. కోహ్లీ గంభీర్‌లమధ్య వివాదంనేపథ్యంలో ఇలాంటి ఫైనల్ జరిగితే ఆసక్తిగా ఉంటుందని చెపుతున్నారు. ఈ రెండుజట్లు ఫైనల్‌కు చేరితే సగటు అభిమానికి కావాల్సినంత మజా ఉంటుందని అంచనా. ఈ జట్లు ఫైనల్‌కు చేరాలంటే తదుపరి మ్యాచ్‌ల్లో ఏజట్లు గెలవాలో పరిశీలించాలి. సన్‌రైజర్స్‌పై మ్యాచ్‌లో ఆర్సీబీ గెలవాలి. రాజస్థాన్‌పై పంజాబ్, సిఎస్కేపై ఢిల్లీ, కెకెఆర్‌పై లక్నో, ముంబయిపై సన్‌రైజర్స్, గుజరాత్‌పై ఆర్సీబీ జట్లు గెలవాల్సి ఉంటుంది. అప్పుడు టేబుల్ టాపర్‌గా గుజరాత్ 18, రెండోస్థానంలో 17 పాయింట్లతో లక్నో మూడో ప్లేస్‌లో 16 పాయింట్లతో ఆర్సీబీ, నాలుగోస్థానంలో 15 పాయింట్లతో సిఎస్కేజట్లు ఉంటాయి. అదేజరిగితే క్వాలిఫయర్ వన్‌లో గుజరాత్‌పై లక్నో గెలవాలి. ఎలిమినేటర్‌లో ఆర్సీబీ సిఎస్కే జట్టుపై ఆర్సీబీ గెలవాలి. క్వాలిఫయర్2లో ఆర్సీబీ గుజరాత్ ఆర్సీబీ గెలవాల్సి ఉంటుంది ఈ విధంగా అన్నీ జరిగితే ఐపిఎల్ ఫైనల్‌లో లక్నో ఆర్సీబీ జట్లు తలపడేందుకు ఛాన్స్ ఉంటుందని నెటిజన్లు జోరుగా విశ్లేషిస్తున్నారు.



# ప్లేఆఫ్స్‌కు చేరాలంటూ పూజలు

## పీక్స్‌కు చేరిన ఆర్సీబీ ఫ్యాన్స్ వీరాభిమానం

**బెంగళూరు:** ఐపిఎల్ టైటిల్‌సాధించేందుకు అన్నిఅర్హతలు మాజట్టుకే ఉన్నాంటూ ఆ జట్టు ఫ్యాన్స్ విచిత్రకరచేష్టలకు పాల్పడుతున్నారు. పిచ్చిపీక్స్‌కు చేరడమంటే ఇదే అన్నట్లుగా ఆర్సీబీ ప్లేఆఫ్స్‌కు చేరి టైటిల్‌ను కొట్టాలని కోరుతూ జట్టు ఫ్యాన్స్ పూజలు చేయిస్తున్నారు. తమ జట్టు ఎలాగైనా ప్లేఆఫ్స్‌కు చేరాలంటూ పూజలుచేయిస్తున్న ఫోటోలు ఇపుడు నెట్‌లో వైరల్ అయ్యాయి. ఆర్సీబీ గెట్ ఇంటూ ప్లేఆఫ్స్, ఎసాలా కప్ నమదే అంటూ దేవుడికి హోమాలు, పూజలుచేసారు. ఇందుకు సంబంధించిన విడియోను కూడా నెట్టింట పోస్టుచేయడంతో అదికాస్తా వైరల్ అయింది. ప్రస్తుతం ఆర్సీబీ 12 మ్యాచ్‌ల్లో ఆరువిజయాలు ఆరు ఓటములతో 12 పాయింట్లతో ఐదోస్థానంలో ఉంది. మిగిలిన రెండు మ్యాచ్‌ల్లో గెలిస్తే ఆర్సీబీ ఎలాంటి అడ్డంకులు లేకుండా 16 పాయింట్లతో ప్లేఆఫ్స్‌కు చేరుతుంది. ఒకవేళ ఓడితేమాత్రం ఇతర జట్ల పలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది. ఈరోజు సన్‌రైజర్స్‌తో జరిగే మ్యాచ్ గెలిస్తే తమ జట్టు ప్లేఆఫ్‌కు చేరువ అవుతుందన్న ఆశలతో ఫ్యాన్స్ పిచ్చిముదిరి పూజలు చేయిస్తుండటం ఆసక్తికరంగా మారింది.



# నంబర్18తో విడదీయరానిబంధం

## ఆర్సీబీ మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ

**ముంబయి:** క్రికెట్‌లో నంబర్ 18 అనగానే అందరికి ఠక్కున గుర్తొచ్చేది విరాట్‌కోహ్లీ. ఆతనికి ఆనెంబరుకు విడదీయరానిబంధం ఉంది. ఇదే అంశం కోహ్లీకూడా చెప్పాడు. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆతడు ఈ నంబరు తనకు ఎలా వచ్చిందో ఆ తర్వాత తనకు విడదీయరాని బంధం ఎల ఏర్పడిందో కూడా వివరించాడు. నిజానికి తన కెరీర్ ఆరంభంలో 18 ఒక నంబరుమాత్రమే. అండర్19 జెర్సీ ఓపెన్‌చేసినపుడు నాకు ఇచ్చిననంబరు అదేనన్నాడు. నాపేరుమీద ఒక నంబర్ ఇచ్చింది అప్పుడేనని ఆసమయంలో నాకు ఇచ్చిన నంబరు 18 దానికోసం ఎప్పుడూ అడగలేదు. కానీ నాకు అదేనంబరు ఇచ్చారు. కానీ ఆ తర్వాత నాజీవితంలో అది చాలా ముఖ్యమైన నంబర్‌గా మారిందని కోహ్లీచెప్పాడు. టీమిండియా తరపున మొదటి మ్యాచ్‌కూడా ఆగస్టు 18నే ఆడానని, మానాన్న కన్నుమూసినతేదీ కూడా 18వ తేదీ అని అన్నాడు. ఈఘటనలు జరగడానికిముందే నాకు ఈనంబర్ జెర్సీ ఇచ్చారని అందుకే ఈ నంబరుకు నాకూ ఏదో విడదీయరానిబంధం ఏర్పడిందని విశ్వసిస్తానని కోహ్లీచెప్పాడు. మ్యాచ్‌కువెళ్ళేటపుడు చాలామంది నా జెర్సీనంబరు వేసుకుని దాంతోపాటు నాపేరుకూడా ఉన్న జెర్సీలతోకనిపిస్తారని, ఇలాంటి పొజిషన్‌లో ఉంటానని ఎప్పుడూ ఊహించలేదని కోహ్లీ అన్నాడు.

## 20యేళ్ల యువకుడి చేతిలో జకోవిచ్ ఓటమి

**రోమ్:** టెన్నిస్ స్టార్ నొవాక్ జకోవిచ్‌కు ఓటమి ఎదురయింది. అదికూడా ఒక 20 ఏళ్ల కుర్రాడిచేతిలో ఓడిపోయాడు. రోమ్‌మాస్టర్స్ సిరీస్ 1000 టోర్నీ క్వార్టర్‌ఫైనల్ మ్యాచ్‌లో జకోవిచ్‌పై 6:2, 4:6, 6:2 స్కోరుతేడాతో డెన్మార్క్‌కు చెందిన హోల్గర్ రునే విజయం సాధించాడు. వర్షం ఆటంకం కలిగించినా కీలకపోరులో జకోవిచ్ ఓడిపోయాడు.



అంతకుముందు మాస్టర్స్ 1000 టోర్నీలోను జకోను రునే ఓడించి చరిత్ర సృష్టించాడు. మరోసారి ఇపుడు ఇటాలియన్ ఓపెన్‌లోను ఓడించి పైచేయి సాధించాడు. దీనితో తొలిసారి జకోవిచ్, నాదల్‌వంటి టాప్ ఆటగాళ్లు లేకుండా ఫైనల్‌లో కొత్త ఆటగాళ్లే తలపడే అవకాశం వచ్చింది. గడచిన కొన్ని వారాలుగా మోచేతి నొప్పితో బాదపడుతున్న జకోవిచ్ ఈటోర్నీలోను అలాగే బరిలోకి దిగాడు. పెయిన్ కిల్లర్స్ వాడుతూ మ్యాచ్‌లను ఆడాడు. జకోవిచ్ వరుసగా 17వ సారి ఇటాలియన్ ఓపెన్ క్వార్టర్‌ఫైనల్‌కు చేరుకున్నాడు. అయితే హోల్గర్ రునే మాత్రం అద్భుతమైన ఆటతీరుతో జకోవిచ్‌ను ఓడించాడు.

# శ్రీలంకలోనే ఆసియాకప్

## త్వరలోనే అధికారిక ప్రకటన

**న్యూఢిల్లీ:** భారత జట్టును పాకిస్థాన్ గడ్డపైకి పంపించేందుకు బిసిసిఐ గడచిన కొన్నేళ్లుగా నిరాకరిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాదిసెప్టెంబరులో పాకిస్థాన్ వేదికగా ఆసియా కప్ జరగాల్సి ఉంది. కానీ ఈ టోర్నీకోసం భారత్‌జట్టుని అక్కడికి పంపించబోమని బిసిసిఐ తేల్చేసింది. అలాగే తటస్థ వేదికగా టోర్నీని శ్రీలంకలోనిర్వహించాలనిభారత్ డిమాండ్‌చేస్తోంది. అందుకు అంగీకరించని పాకిస్థాన్ కావాలంటే భారత్ ఆడే మ్యాచ్‌లను యుఎఇ వేదికగా నిర్వహిస్తామని ప్రతిపాదించింది. అయినా కూడా బిసిసిఐ అంగీకరించలేదు. ఆఫ్ఘనిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్ జట్లుకూడా సెప్టెంబులో యుఎఇ వేదికగా మ్యాచ్‌లు ఆడేందుకు



ఇష్టపడటంలేదు. అక్కడ ఎండల తీవ్రత ఆనెలలో ఎక్కువ ఉండటమే ప్రధానకారణం. దాంతో ఆసియా కప్ 2023 శ్రీలకంలో జరగడం దాదాపు లాంఛనంగా కనిపిస్తోంది. ఎసిసి ఈమేరకు త్వరలోనే ప్రకటన చేస్తుందని అందరూ అంచనావేస్తున్నారు. పాక్‌లో భారత క్రికెటర్ల భద్రతకు సమస్య ఒకటేతే దేశంలో నెలకొన్న రాజకీయ సంక్షభం మరోకారణమని బిసిసిఐ అధికారి ఒకరు చెప్పారు. భారత్‌లోకూడా రాజకీయ పరంగా విమర్శలు ఇబ్బందులను ఎదుర్కొనాల్సి వస్తుందని కేంద్రం భావిస్తోంది. అందువల్లనే భారత్‌జట్టుని అక్కడకు పంపించకూడదని నిర్ణయించింది. 2008లో ఆసియాకప్‌కోసం పాకిస్థాన్ గడ్డపైకి భారత్‌జట్టు వెళ్లింది. ఆ తర్వాత ముంబయి ఉగ్రదాడి జరగడంతో ఇరు దేశాలమధ్య నెలకొన్న ఉద్రిక్తపరిస్థితుల కారణంగా మళ్లీభారత్ జట్టు అక్కడికి వెళ్లింది లేదు. కానీ పాకిస్థాన్ మాత్రం 2016 టి20 ప్రపంచకప్‌కోసం భారత్ గడ్డపైకి వచ్చింది.



# డిప్రెషన్‌లోకి వెళ్లిన మాజీ చీఫ్‌సెలక్టర్ చేతన్‌శర్మ

**న్యూఢిల్లీ:** జీవితం చాలా కష్టంగా ఉందని బిసిసిఐ మాజీ చీఫ్ సెలక్టర్ చేతన్‌శర్మ చేసిన ట్వీట్ ఇపుడు చర్చనీయాంశం అయింది. తనకు ఎవరూ సహకారం అందించడంలేదని, ఆదేవుడే అండగా నిలవాలని కోరుకుంటున్నట్లు వెల్లడించాడు. ఒక ఛానెల్‌స్టింగ్ ఆపరేషన్‌లో బోర్డు అంతర్గత వ్యవహారాలు మాట్లాడిన చేతన్‌శర్మ చీఫ్‌సెలక్టర్‌పదవిని కోల్పోయిన సంగతి తెలిసిందే. మాజీ కెప్టెన్ కోహ్లీ, బిసిసిఐ మాజీ చీఫ్ సౌరవ్‌గంగూలీమధ్య ఉన్న విభేదాలు ప్రస్తావించాడు. క్రికెటర్ల ఫిట్‌నెస్ వ్యవహారాలతోపాటు బోర్డు అంతర్గత వ్యవహారాలను బయటపెట్టాడు. దీనితో విమర్శలపాలయి చీఫ్‌సెలక్టర్‌పదవికి రాజీనామాచేసాడు. అయితే తనను తప్పించే కుట్రతోనే బిసిసిఐ పెద్దలు ఈస్టింగ్ ఆపరేషన్‌కు తెరలేపినట్లు అప్పట్లో ఆయన సన్నిహితులు కూడా ఆరోపించారు. మౌనం వీడిన చేతన్‌శర్మ ఇప్పటిదాకా గడచిని జీవితం చాలా కష్టంగా తోచింది. స్నేహితులు, శ్రయోభిలాషులనుంచి ఎలాంటి సహకారం లేదు. ఆమాతారాణి ఆశీర్వాదాలైనా నాపై ఉంటాయని ఆశిస్తున్నా అని ట్వీట్‌చేసాడు. ఈ ట్వీట్‌తోచేతన్‌శర్మ డిప్రెషన్‌లో ఉన్నట్లు నెటిజన్లు భావించి ఆతడికి ధైర్యంచెపుతూ పోస్టులుపెట్టారు. కమిటీసభ్యులను మార్చిన బిసిసిఐ చీఫ్‌పోస్టులో మాత్రం చేతన్‌శర్మనే కొనసాగించింది. జైషా అండదండలతోనే చేతన్‌శర్మకు ఆపదవి దక్కిందని ప్రచారంజరిగింది. కానీ చేతన్‌శర్మ స్టింగ్ ఆపరేషన్‌తో అడ్డంగా బుక్ అయి పదవి వదులుకున్నాడు.

# ఇన్ఫోసిస్ వేతనాల్లో భారీ కోత

**న్యూఢిల్లీ, మే 18:** దేశంలో అన్ని కంపెనీలు నాలుగో త్రైమాసికానికి సంబంధించిన ఆదాయాలు వెల్లడిస్తున్నాయి. ఈ క్రమంలోనే టెక్ కంపెనీలు తమ ఉద్యోగులకు చెల్లించే వేరియబుల్ వేతనాల విషయంలో సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నాయి. వ్యాపార వాతావరణం అంతర్జాతీయ పరిస్థితుల కారణంగా దిగజారుతున్న తరుణంలో భారతీయ ఐటి సేవల సంస్థ ఇన్ఫోసిస్ 2022-23 ఆర్థిక సంవత్సరం ముగిసిన నాలుగో త్రైమాసికానికి తన ఉద్యోగులకు సగటున 60శాతం వేరియబుల్ వేతనాన్ని అందచేయనున్నట్లు వెల్లడైంది. దీంతో చాలా ఆశలు పెట్టుకున్న టెక్కీలకు అనుకోని షాక్ తగిలిందనే చెప్పుకోవాలి. కంపెనీ ఉద్యోగులకు పంపించిన మెయిల్ ప్రకారం, ప్రతి ఉద్యోగికి కచ్చితమైన చెల్లింపు వారి సంబంధిత శాఖ మార్గదర్శకాలకు లోబడి ఉంటుంటాయని వెల్లడించింది. అలాగే ఉద్యోగి పే గ్రేడ్, విభాగాల ఆధారంగా చెల్లింపుల్లో హెచ్చుతగ్గులు ఉంటాయని తెలిపింది. కంపెనీ 2023లో కంపెనీ మొత్తం బలమైన పనితీరును కనబరిచిందని అంతర్గత ఇ-మెయిల్ ద్వారా ఉద్యోగులకు వెల్లడించింది. ఇదే సమయంలో మార్కెట్ అస్థిరతలు, ఊహించని సంఘటనలను కూడా ప్రస్తావించినట్లు తెలుస్తోంది. ప్రధానంగా అమెరికా, యూరోపియన్ మార్కెట్లలో యేడాది ప్రారంభంలో జరిగిన బ్యాంకింగ్ సంక్షోభం నేపథ్యంలో ఐటి పరిశ్రమలపై పెరుగుతున్న ఒత్తిడిని తాజా పరిణామాలు సూచిస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. మార్చి నెలతో ముగిసిన త్రైమాసికంలో ఇన్ఫోసిస్ రూ.6,128కోట్ల ఏకీకృత నికర లాభాన్ని నమోదు చేసింది. ఇది డిసెంబర్ త్రైమాసికం కంటే దాదాపు 16శాతం వరకు తక్కువని తెలుస్తోంది.



# ఎస్‌బిఐ నికర లాభం రూ.16,694.51కోట్లు

**ముంబై, మే 18:** దేశంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. ఈ క్రమంలో బ్యాంకు నికర లాభం ఏకంగా 83శాతం మేర పెరిగి రికార్డుల మోత మోగించింది. జనవరి నుంచి మార్చి మధ్యకాలంలో బ్యాంకు నికర లాభం రూ.16,694.51 కోట్లుగా నమోదైంది. ఇదే కాలంలో నికర



వడ్డీ ఆదాయం రూ.40,392.50 కోట్లుగా ఉంది. ఇది గత యేడాది కాలంలో రూ.31,197 కోట్లతో పోలిస్తే దాదాపు 29.5 శాతం అధికం కావడం విశేషం. ఆర్థిక ఫలితాలు ఉహించినదాని కంటే మెరుగ్గా నమోదు కావడంతో బ్యాంకు బోర్డు ఒక్కో షేరుపై ఇన్వెస్టర్లకు రూ.11.30 డివిడెండ్ చెల్లించాలని సిఫార్సు చేసింది. రెగ్యులేటరీ ఫైలింగ్ ప్రకారం ఇది జూన్ 14, 2023న చెల్లించబడనుంది. మొత్తం ఆర్థిక సంవత్సరం ఫలితాలను గమనిస్తే బ్యాంకు నికర లాభం 59శాతం పెరిగి రూ.50,232.45 కోట్లకు చేరుకుంది. ఇదే క్రమంలో మార్చి త్రైమాసికంలో బ్యాంకు ఆస్తుల నాణ్యత కూడా మెరుగుపడింది. స్థూల నిరర్థక ఆస్తులు అక్టోబరు-డిసెంబర్ 2022 అంతకుముందు త్రైమాసికంలో రూ.98.347 కోట్ల నుంచి 7.5శాతం క్షీణించి 90,927.8 కోట్ల రూపాయలకు పడిపోయింది. జనవరి-మార్చి 2023లో బ్యాంకు స్థూల ఎన్‌పిఎ నిష్పత్తి 2.78 శాతానికి పడిపోయింది. 2021-22 జనవరి-మార్చి కాలంలో 7,237.45కోట్ల రూపాయల నుంచి మొండి బకాయిలు, ఆకస్మిక కేటాయింపులు ఈ త్రైమాసికంలో దాదాపు సగానికి తగ్గి రూ.3,315.71 కోట్లకు చేరుకున్నాయి. నాలుగవ త్రైమాసికం 2023 కోసం దేశీయ నికర వడ్డీ మార్జిన్ 44 బేసిస్ పాయింట్లు యేడాది ప్రాతిపదికన పెరిగి 3.84 శాతానికి చేరుకుంది.


# నష్టాల్లో ముగిసిన స్టాక్ సూచీలు

**ముంబై, మే 18:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో రోజూ నష్టాల్లోనే ముగిసాయి. ఉదయం సానుకూలంగా ప్రారంభమైన సూచీలకు అమ్మకాల ఒత్తిడితో క్షీణించాయి. చివరికి సెన్సెక్స్ 128.90 పాయింట్లు క్షీణించి 61,431.74 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ కూడా 46.60 పాయింట్లు నష్టపోయి 18,135.15 పాయింట్ల వద్ద నిలిచింది. బజాజ్ ఫైనాన్స్, భారతీ ఎయిర్‌టెల్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి టెక్నాలజీస్, ఏసియన్ పెయింట్స్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, ఇన్ఫోసిస్, బజాజ్ ఫిన్ సర్వ్, విప్రో, ఇండస్ ఇండ్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, హీరోమోటో కార్ప్, హిండాల్కో వంటి కంపెనీలు లాభాల్లో ముగిసాయి. అదేవిధంగా దివీస్ ల్యాబ్, అదానీ పోర్ట్స్, ఐటిసి, ఎస్‌బిఐ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఐషర్ మోటార్స్, టైటాన్, ఎల్‌అండ్‌టి, బ్రిటానియా, హిందుస్థాన్ యూనిలీవర్, టాటా మోటార్స్, బిపిసిఎల్, అల్ట్రాటెక్ సిమెంట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, డాక్టర్ రెడ్డీస్, గ్రాసిమ్ ఇండియా, ఎస్‌బిఐ లైఫ్, అపోలో హాస్పిటల్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, సిప్లా కంపెనీల వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఐటిసి షేరు 2.05శాతం క్షీణించి రూ.418.85 వద్ద నిలిచింది.




# వెబ్ సర్వీసెస్‌లో అమెజాన్ రూ.లక్ష కోట్ల పెట్టుబడులు

**ముంబై, మే 18:** భారత్‌లో 2030నాటికి క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో రూ.1.05 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టే ప్రణాళికలను 'అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఎడబ్ల్యుఎస్) ప్రకటించింది. దేశంలో క్లౌడ్ సేవలకు పెరుగుతున్న గిరాకీకి అనుగుణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు గురువారం ఓ ప్రకటనలో పేర్కొంది. డేటా సెంటర్ల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్లలో పెట్టనున్న ఈ పెట్టుబడుల వల్ల 1.31 లక్షల మందికి ఉపాధి లభిస్తుందని ఎడబ్ల్యుఎస్ అంచనా వేసింది. నిర్మాణాలు, వాటి నిర్వహణ, టెలీకమ్యూనికేషన్స్ సహా మరికొన్ని రంగాల్లో ఉద్యోగాలు లభిస్తాయని తెలిపింది. 2016-2022 మధ్య ఎడబ్ల్యుఎస్ దేశంలో రూ.30,900 కోట్ల పెట్టుబడులు పెట్టింది. తాజాగా ప్రకటించిన రూ.లక్ష కోట్లతో కలిపి 2030 నాటికి భారత్‌లో కంపెనీ పెట్టుబడులు రూ.1.36లక్షల కోట్లకు చేరుతాయి. దీనివల్ల భారత స్థూల దేశీయోత్పత్తికి రూ.1.94 లక్షల కోట్లు సమకూరుతాయని కంపెనీ తెలిపింది. కంపెనీకి భారత్‌లో రెండు డేటా సెంటర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రీజియన్‌లు ఉన్నాయి. ఎడబ్ల్యుఎస్ ఏషియా పసిఫిక్ ముంబై రీజియన్‌ను 2016లో ప్రారంభించారు. ఎడబ్ల్యుఎస్ ఏసియా పసిఫిక్ హైదరాబాద్ రీజియన్‌ను 2022లో తెరిచారు. మరింత పటిష్టమైన వర్క్‌లోడ్‌లను రన్ చేసేలా భారత కస్టమర్లకు ఈరెండు రీజియన్‌లుఎలాంటి జాప్యంలేకుండా సేవలు అందిస్తున్నాయని కూడా ఎడబ్ల్యుఎస్ తెలిపింది.



# పేమెంట్స్ బిజినెస్‌లోకి జొమాటో..

**న్యూఢిల్లీ, మే 18:** ప్రముఖ ఆన్ లైన్ ఫుడ్ డెలివరీ సంస్థ జొమాటో పేమెంట్స్ సర్వీసెస్ వ్యాపారంలోకి వచ్చింది. సొంతంగా యుపిఐ సర్వీస్ అందించనుంది. ఐసిఐసిఐ బ్యాంకుతో కలిసి జొమాటో యుపిఐ పేమెంట్స్ సర్వీసులను స్టార్ట్ చేసింది. తమ యూజర్లు నేరుగా వ్యక్తులు, వర్తకులకు జొమాటో యుపిఐ ద్వారా పేమెంట్స్ చేసుకునే సౌకర్యం తీసుకొచ్చింది. ఇందుకోసం యూజర్లు జొమాటో యాప్‌లోకి వెళ్లి తమ యుపిఐ ఐడిని జనరేట్ చేసుకో వచ్చు. దీన్ని సులభంగానే క్రియేట్ చేసుకోవచ్చు. వినియోగదారులు జొమాటో యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకున్న తర్వాత ప్రొఫైల్ సెక్షన్‌లోకి వెళ్లి అకౌంట్‌ను తెరవాలి. అందులో యాక్టివ్ జొమాటో యుపిఐ ఆప్షన్‌ను ఎంచుకొని నచ్చిన జొమాటో యుపిఐ ఐడిని సెలక్ట్ చేసుకోవాలి. అనంతరం మొబైల్ నంబర్‌ను ఇచ్చి బ్యాంకు అకౌంట్‌ను జత చేసిన తర్వాత జొమాటో యుపిఐ జనరేట్ అవుతుంది. దాని ద్వారా జొమాటో యాప్ తోనే పేమెంట్స్ చేసుకోవచ్చని ఫుడ్ డెలివరీ సంస్థ తెలిపింది. దాంతో ఇకపై తమ యాప్‌లో ఏదైనా ఫుడ్ ఆర్డర్ చేయాలనుకుంటే గూగుల్‌పే, పేటిఎం, ఫోన్‌పే వంటి యాప్‌లకు రీడైరెక్ట్ అవ్వాల్సిన అవసరం ఉండదని, నేరుగా యుపిఐ చెల్లింపులు జరపవచ్చని తెలిపింది.




# అంతర్జాతీయ క్రెడిట్ కార్డులపై ఆర్‌బిఐ ఫోకస్

**న్యూఢిల్లీ, మే 18:** అంతర్జాతీయంగా ప్రయాణ సమయాల్లో వ్యయాలకు సంబంధించి అంతర్జాతీయ క్రెడిట్ కార్డుల (ఐసిసి) వినియోగాన్ని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా రెమిటెన్స్ పథకం (ఎల్ఆర్ఎస్) పరిధిలోకి తీసుకుని వస్తున్నట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ ఒకటి తెలిపింది. దీని ప్రకారం అంతర్జాతీయ క్రెడిట్ కార్డుల ద్వారా విదేశీ మారకంలో చేసే వ్యయాలు ఇకపై ఎల్ఆర్ఎస్ పరిధిలోకి వస్తాయి. ఒక రెసిడెంట్ రిజర్వ్ బ్యాంకు అనుమతి లేకుండా సంవత్సరానికి గరిష్ఠంగా 2.5 లక్షల డాలర్ల వరకూ వ్యయం చేసే అవకాశం ఏర్పడింది. 2.5 లక్షల డాలర్లు, లేదా మరేదైన విదేశీ కరెన్సీలో దానికి సమానమైన మొత్తానికి మించిన చెల్లింపులకు ఆర్‌బిఐ నుంచి అనుమతి అవసరం అవుతుంది. అంతర్జాతీయ క్రెడిట్ కార్డు చెల్లింపులను ఎల్ఆర్ఎస్‌లో చేర్చడానికి సంబంధించి విదేశీ మారక నిర్వహణ సవరణ



రూల్స్, 2023ని మంత్రిత్వ శాఖ మే 16న నోటిఫై చేసినట్లు ఒక అధికారిక ప్రకటన తెలిపింది. ఆర్‌బిఐతో సంప్రదింపులతో తాజా నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది.

# వాణిజ్యం

## 10 సంస్థలపై సెబి రూ.50 లక్షల జరిమానా

**ముంబై, మే 18:** బిఎస్‌ఇలో అక్రమ స్టాక్ ఆప్షన్‌ల విభాగంలో ట్రేడింగ్‌లో పాల్పడినందుకు పది సంస్థలపై సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా కొరడా ఝులిపించింది. ఆ సంస్థలకు మొత్తం 50 లక్షల రూపాయల జరిమానా విధించింది. సెబి 10 వేర్వేరు ఆర్డర్‌లలో పది సంస్థలపై ఐదు లక్షల రూపాయల చొప్పున జరిమానా విధించింది. ఈ పది సంస్థలు ఓరోప్లస్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్, బాబా ఐరన్ ఇండస్ట్రీస్, అట్లాంటిక్ ఇన్వెస్ట్ అడ్వైజరీ, అవినాష్ వి మెహతా హెచ్‌యుఎఫ్, నవనీత్ అగర్వాల్ అండ్ సన్స్ హెచ్‌యుఎఫ్,



నీరజ్ గాంధీ హెచ్‌యుఎఫ్, అథ్వానీ శ్రీచంద్, అవిరల్ గుప్తా, ఆయుషీ అగర్వాల్, సలోని రుయా ఉన్నాయి. రెగ్యులేటర్ బిఎస్‌ఇలో లిక్విడ్ స్టాక్ ఆప్షన్స్ విభాగంలో భారీ రివర్సల్ ట్రేడ్‌ను గుర్తించిన సెబి ఈ నిర్ణయం తీసుకుంది. సెబి ఏప్రిల్ 2014 నుంచి సెప్టెంబర్ 2015 వరకు సెగ్మెంట్‌లో నిమగ్న మైన కొన్ని సంస్థల ట్రేడింగ్ కార్యకలాపాలను పరిశోధించింది. ఈ సంస్థలు పిఎఫ్‌యుటిపి నిబంధనలను ఉల్లంఘించాయని సెబి తన ఉత్తర్వుల్లో పేర్కొంది. పిఎఫ్‌యుటిపి నిబంధనలు అంటే మోసపూరిత, అన్యాయమైన వాణిజ్య పద్ధతుల నిషేధం. రివర్సల్ ట్రేడ్‌లు వాస్తవిక స్వభావం లేనివిగా పరిగణించబడుతున్నాయని రెగ్యులేటరీ తెలిపింది. రెగ్యులేటరీ నిబంధనలను ఉల్లంఘించినందుకు ఫైనాన్షియల్ సర్వీసెస్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌ను సెబి రద్దు చేసింది. అలైడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఎన్‌ఎస్‌ఇలో నమోదిత సభ్యుడు, ఎన్‌ఎస్‌డిఎల్ డిపాజిటరీ పార్టిసిపెంట్. గతంలో కూడా సెబి కొన్ని సంస్థలకు జరిమానా విధించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.